దేశంలో రోజురోజుకుపెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల సంఖ్యపట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తుల్లో సంబంధిత అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. భారత్‌లో అదృశ్యమవుతున్న వారిలో అధికసంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం ఆందోళన కలిగించే అంశం. మహిళలను పూజ్యభావంతో చూసి, గౌరవించే భారతావనిలో గత మూడేళ్లలో పదిలక్షల అరవైవేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని ఇటీవలరాజ్యసభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వివరించారు. ఒక గౌరవ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయా లు బయటపెట్టారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్లలో రెండు లక్షల ఇరవైఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణలో 2019-2021 వరకు ముప్ఫైనాలుగు వేల నాలుగు వందల మహిళలు, ఎనిమిది వేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ లో ఇరవైరెండువేల రెండువందల డెబ్భైఎనిమిది మంది మహిళలు, ఏడువేల తొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమయ్యారు. అదేకాదు అంతకుముందు పరిశీలించినా యేడాది యేడాదికి ఈ అదృశ్యాలు పెరిగిపోతున్నాయి. 2015-16 మధ్యకాలంలో బాలలు అదృశ్యమైన సంఘటనలు పదహారు శాతం పెరిగినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అయితే కేంద్ర మంత్రి రాజ్యసభలో వివరించిన వివరాలు విభేదిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైన వారిలో అధిక శాతం తిరిగి వస్తున్నారని, వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్ల రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. అంకెలు అంత వాస్తవం కాకపోయినా మిస్సింగ్ కేసులు పెరిగిపోతున్న మాట మాత్రం వాస్తవం. అందుకు రకరకాల కారణాలున్నాయి. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితులను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నా యి. అదృశ్యమైన వారికోసం ఆ కుటుంబ సభ్యులు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు. అనారోగ్యంతోనో, ప్రమాదాల్లోనూ ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర ఒత్తిడులతో క్రమేపీ ఆ బాధ మరిచిపోతారు. ఆ వ్యక్తి లేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ ఆ వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని కార్యక్రమాలు చేసుకుంటుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైపోతే నెలల తరబడి, ఏళ్ల తరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాల్లో ఉన్నారో, తిరిగి వస్తారో, రారో తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎందరో అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండా పోతున్నది. గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతి స్వామికి, బాబాకు మొక్కుతున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు ఎంత డబ్బు వెచ్చిస్తున్నారో చెప్పలేం. ఎన్నో కేసులు పోలీసుల దృష్టికి రాకుండాపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ ప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందోననే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్న సంఘటనలు కోకొల్లలు. యువతి అదృశ్యమై తిరిగి వచ్చినా వివాహ తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని నోరు విప్పలేకపోతున్నారు. అయితే నమోదు అయిన కేసుల్లో కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు. వారికి ఉన్న పనులు, ఒత్తిడి, ప్రాధాన్యత దృష్ట్యా వీటిపై దృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి ముఖ్యంగా నేరాలతోపాటు విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపలేకపోతున్నారు. విఐపి కుటుంబ సభ్యులు ఎవరైనా మిస్స్ అయినప్పుడు పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నా ఫలితం రావడం లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకట స్వామి మనువడు అదృశ్యమైన కేసులో రాష్ట్ర పోలీసు కానీ, సిబిఐ అధికారులు కూడా ప్రతిష్టాకరంగా తీసుకొని దర్యాప్తు చేసినా ఇప్పటికీ చిన్న క్లూ కూడా కనుగొనలేకపోయారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో పదవీ విరమణ చేసిన అడిషనల్ కమిషనర్ సైదులు అదృశ్యమైపోయారు. ఇప్పటికీ ఆచూకీ లేదు. అంతకు ముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరం అనుకుంటే చట్టంలో మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా వ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

వాస్తవికత లేని కల మూర్ఖుల స్వర్గం లాంటిది. నిద్రపోతూ ఉన్నంతవరకూ అక్కడ ఏదైనా సాధ్యమే.



లోవెల్

చదువుకు క్రమశిక్షణ కూడా తోడైతే బంగారానికి తావి అబ్బినట్లుగా ఉంటుంది.



సర్వేపల్లి రాధాకృష్ణన్

# తాయిలాలు కాదు గెలవడానికి నిజాయితీ ముఖ్యం

**కళ్లకు గంతలతోటే న్యాయదేవత పనిచేస్తున్నట్లు అనిపిస్తుంది కానీ, న్యాయం చేయడంలో లోపం ఎక్కడా చేయదు. ఓటర్ కూడా ఏమీ చూడనట్లే ఉంటాడు కానీ, ఓటు వేసేటప్పుడు నిస్సారిన కళ్లతో తాను కోరుకున్న పార్టీకో నాయకుడికో ఓటు వేసి నిజాయితీగా ఉండే రీతితో ఉండటం ఎన్నోసార్లు చూశాం. అందుకే గెలవబోతున్నట్లుగా ఉన్న వాతావరణాన్ని ఎన్‌డిఎ ఆర్భాటపు ప్రచారాలతో చెడగొట్టుకోకూడదు. అదేవిధంగా ఇండియా కూటమి వచ్చిన అవకాశాలను ప్రతిసారి జారవిడుచుకొని పరుగుపందెంలో వెనకబడకూడదు. గెలవటం ముఖ్యం కాదు. గౌరవ ప్రదంగా ప్రజల విశ్వాసాన్ని రెట్టించిన రీతిలో గెలిచినప్పుడే ఎవరు గెలిచినా, దేశం దేదీప్యమానంగా వెలిగిపోతూనే ఉంటుంది.**



రావులపాటి సీతారాంరావు

రాబోయే లోక్‌సభ ఎన్నికలు అనుకున్నట్లు సజావుగా ప్రధానిగా మోడీనే ఎన్నిక చేసేట్లు జరిగితే ఇండియా ప్రకాశవంతంగా వెలుగుతుంది అనుకోటానికి ఆస్కారం ఉంది. ఇప్పటి అంచనాలు సర్వేలూ అన్నీ మోడీకి, ఎన్.డి.యేకే అనుకూలంగా ఉన్నాయి. కనీసం 370 సీట్లయిన తప్పకుండా రావాలి అని ఎన్‌డియే ప్రభుత్వం పదేపదే చెప్పటంలోనే కొంచెం తేడా కొట్టున్నది. నిజానికి ఇండియా ప్రతిపక్ష కూటమి కకావికలంతో సతమతమవుతున్నది. ఆయారామ్, గయారామ్‌ల ప్రతినిధి బీహార్ నితీష్‌కుమార్ పోనూ పోయాడు, మళ్లీ ఎన్‌డియేలోకి రానూ వచ్చాడు. వెస్ట్‌బెంగాల్ మమతా బెనర్జీకి ప్రతిపక్షాలకు సపోర్టు అంటూనే తన పనేదో తను చేసుకొనిపోతూ సీట్ల విషయంలో అన్నీ నావే అంటున్నది. శివసేనకు ఒకప్పుడు కంచుకోట అయిన మహారాష్ట్ర బీటలు వారి నాయకులు తలా ఒకదారి పట్టారు. ఎవరు ఎక్కడ ఎప్పుడు జంప్ చేస్తారో ఊహించటం కష్టం. శరద్‌పవార్ గాలి మోడీ ఆధ్వర్యంలోని బిజెపి తీసేయటంతో విస్తుపో యిన అతను చిన్నాభిన్నమయిన పార్టీతో బిజెపి కూటమికి సవాలుగా మారే పరిస్థితి లేనేలేదు. ఢిల్లీలోని ఆప్ పార్టీ ఇ.డి, సిబిఐలను ఎదుర్కోలేక సతమతమవుతున్నది. బిజెపి ప్రతిపక్షంగా ఉన్న ఇలాంటి పార్టీల ప్రస్తుత పరిస్థితి ఎన్‌డియె కూటమికి అనుకూలంగానే ఉన్నట్లు కనపడుతున్నది. అయినా సరే ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి, టిడిపి, జనసేనలతో కలిసి కూటమిగా ఏర్పడటం, ఒరిస్సాలో అదే రకమైన ఆలోచనలతో ఉండటం, తెలంగాణా కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలలో మాదిరి ప్రతికూల గాలి వీస్తుందేమోనన్న శంకతో ఈ మధ్యకాలంలో మరింత తమకూటమిని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నది. మా టార్గెట్ 400, ప్రస్తుతం 370 సీట్లు పక్కా అంటున్న ఎన్‌డిఏ విశ్వాసం దెబ్బతీసే సూచనలు పసిగట్టి ఆ విధంగా వారి నాయకులు అంటున్నారా అన్న అనుమానం నిత్య సందేహపరులకు కలుగుతున్నది. కొందరు విదేశీ జర్నలిస్టులు పనిగట్టుకొని మోడి విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నంలో ఉన్నట్లు ఈ కింది రాతలు చూస్తే అర్థం అవుతుంది. డేనియల్ మార్కే ఫారిన్ ఎఫైర్స్ జర్నల్‌లో (2023 జులై, ఆగస్టు సంచికలో) రోల్ మోడల్‌గా లార్జెస్ట్ డెమా క్రసీ, థర్డ్ వరల్డ్ కంట్రీస్‌కు వున్న ఇండియా గత పది సంవత్సరాల నుంచి ఎలక్టోరల్ ఆటోక్రసీగా మారుతున్నది. మోడీ భారతీయ జనతాపార్టీ ఇండియాతో ముడిపడి ఉన్న 'లిబరిలజమ్' పోనుపోను సందేహాస్పదంగా (డూబియస్)గా



మారుస్తున్నది అని విశ్లేషించడం నిస్సందేహంగా మోడీ ఇమేజీని దెబ్బతీసే ప్రయత్నంలో ఒక భాగంగా చెప్పక తప్పదు. కావాలని పనిగట్టుకొని పార్లమెంటును రబ్బర్ స్టాంప్‌గా మార్చారని, బ్యూరోక్రాట్లను పొలిటిసైజ్ చేస్తున్నారని దుష్ప్రచారం కావిస్తుండటం గమనార్హం. అయోధ్యలో శ్రీరామ దేవాలయ నిర్మాణంతోపాటు పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమలులోకి తేవటాన్ని కూడా ప్రభుత్వంలో ఉన్నపార్టీకి ఇబ్బంది కలిగించే రీతిలో ప్రచారం చేయబూనుకోవడం చూస్తుంటే ఫారిన్ జర్నలిస్టులకు ఊపందించే కార్యక్రమంలో మతపరమైన శక్తులు పార్టీలు ఉన్నాయా అన్న అనుమానం ఎవరికైనా కలుగక మానదు. బహుశా ఇలాంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకొని మరింత బలపడే ప్రయత్నం చేయడం ఎన్.డి.ఎ చేస్తుండొచ్చు. ప్రతిపక్షాలు ఇలాంటి సందర్భాలలోనే ఎన్నికల పోరాటం వేరు కానీ జాతిగా మేమంతా ఒకటే అన్న ప్రగాఢమైన సంకేతాలు ఇచ్చినప్పుడే దేశభద్రతకు ముప్పు ఉండదు. ఎన్నికలు వస్తాయి, పోతాయి గెలుపు ఓటములు ప్రతీసారి ఒకే పక్షాన ఉండవు అన్న దూరదృష్టితో ఎన్నికలలో తమశక్తియుక్తులను అటు విపక్షాలూ, ఇటు ప్రభుత్వంలోని పక్షాలూ ప్రయోగించినప్పు డే జాతికి గౌరవం ఉంటుంది. భారతదేశం శక్తివంతంగా మారుతుంది. కొత్తగా గ్యారంటీల పథకాల ప్రకటనలతో ఏ పార్టీ ముందుకొచ్చినా ప్రజలు తేలిగ్గా నమ్మరు. ప్రభుత్వంలో ఉన్న పార్టీ ఏవిధంగా అంతకుమునుపు ఇచ్చిన హామీలు పూర్తి కావించింది అని ఇటు రాష్ట్రాలలోనైనా, అటు కేంద్రపరంగా అయినా నిశితంగా గమనించి, నిర్ధారించిన తర్వాతనే ఓటు హక్కును వినియోగించుకుంటారన్న సంగతి విస్మరించకూడదు. నమ్మబలకడం వేరు, నమ్మకంగా చేయడం వేరు. ఆ తేడాను గమనించకుండా పార్టీలు ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తే ఇవ్వాలగాకపోయినా రేపైనా ప్రజలు ఉట్టుట్టి ప్రచారాలు డొల్లతనాన్ని సమయం, సందర్భం చూసి తిప్పి కొట్టారు. తాయిలాలు ఎన్నితీసుకున్నా సగటు ఓటర్ ఇంగి తజ్ఞానాన్ని ఓటు వేసేటప్పుడు కోల్పోడు. నిన్నగాక మొన్న జరిగిన కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను, 2004లో 'ఇండియా షైనింగ్' నినాదంతో ఎన్నికలలోకి వెళ్లినఎన్.డిఏ ఎదురు దెబ్బలు తినటం చూసాం. అదేవిధంగా 2014లో యు.పి.ఏ కూటమి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో కోలుకో లేని దెబ్బతినడం కూడా చూశాం. కళ్లకు గంతలతోటే న్యాయదేవత పనిచేస్తున్నట్లు అనిపిస్తుంది కానీ, న్యాయం చేయడంలో లోపం ఎక్కడా చేయదు. ఓటర్ కూడా ఏమీ చూడనట్లే ఉంటాడు కానీ, ఓటు వేసేటప్పుడు నిస్సారిన కళ్లతో తాను కోరుకున్న పార్టీకో నాయకుడికో ఓటు వేసి నిజాయితీగా ఉండే రీతితో ఉండటం ఎన్నోసార్లు చూశాం. అందుకే గెలవబోతున్నట్లుగా ఉన్న వాతావరణాన్ని ఎన్‌డిఎఆర్భాటపు ప్రచారాలతో చెడగొట్టుకోకూడదు. అదేవిధంగా ఇండియా కూటమి వచ్చిన అవకాశాలను ప్రతిసారి జార విడుచుకొని పరుగుపందెంలో వెనకబడకూడదు. గెలవటం ముఖ్యం కాదు. గౌరవ ప్రదంగా ప్రజల విశ్వాసాన్ని రెట్టిం చిన రీతిలో గెలిచినప్పుడే ఎవరు గెలిచినా, దేశం దేదీప్యమానంగా వెలిగిపోతూనే ఉంటుంది. ●

# ఉపశమనం లేని ఉద్దానం కిడ్నీ విషాదాలు

బద్రి కూర్మారావు

గత 25 ఏళ్లుగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత కిడ్నీ వ్యాధి మరణాలతో సతమతమౌతుంది. ఒకప్పుడు వామపక్ష ఉద్యమాల త్యాగాలతో తడిచిన నేల, నిత్యం పేదరికంతో పొట్టకూటి కోసం దేశవిదేశాలకు వలసపోతున్న ఈ ప్రాంత వాసులు నేడు కిడ్నీ వ్యాధుల బారినపడి వేల సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇచ్చట నుండి అండమాన్ దీవులు, గుజరాత్, భిలాయిలకు వలసపోయిన వారిని కూడా ఈ వ్యాధి విడిచిపెట్టడం లేదు. ఇది ఉద్దానం అంతా నిశ్శబ్ద మరణ శాసనంగా మారింది. ఉద్దానంలో పిల్లలు, పిల్లను కోల్పోయిన తల్లి దండ్రులు ఇలా 7 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల పైబడినవారు స్త్రీ, పురుష బేధం లేకుండా నిత్యం చావు డప్పు మోగుతూనే ఉంది. ఈ వ్యాధిని 'క్రోనిక్ కిడ్నీ డీసీజు'గా'ను 'ఉద్దానం నెఫ్రొపతి'గాను పిలుస్తున్నారు. ప్రజాసంఘాలు, రచయితలు, స్వచ్ఛంధ సంస్థల అవగాహన సదస్సులు, పత్రికలు, మీడియా, ప్రజానాయకులు వంటివారి రాకతో ప్రభుత్వంలో కదలికవచ్చి జాతీయ, అంతర్జాతీయ వైద్యుల పరీక్షలు చేసిన కారణాలేమి ఇదమిద్దంగా ఇప్పటికీ తెలియడం లేదు. త్రాగేనీరా? బి.పి., షుగర్ వ్యాధులా? పంటలకు కొట్టే పురుగుమందులా? ఆహారమా? ఏదీ నిజ నిర్ధారణ కాలేదు. అటు ఇచ్ఛాపురం నుండి ఇటు టెక్కలి మండలం వరకు గల ఉద్దానం గ్రామాలలో ఈ సమస్య తీవ్ర తరంగా ఉంది. గత 25సంవత్సరాలుగా 35 వేల మరణాలు సంభవించాయని సర్వేలు చెబుతున్నాయి. సాక్షాత్తు టెక్కాలి నియోజకవర్గ శాసనసభ్యులు రేవతీపతి, పాలాసనియోజకవర్గ యువ శాసనసభ్యులు జుత్తు జగన్నాయకులు మరికొంత మంది సర్పంచ్‌స్థాయి నుండి మిగతా స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కళాకారులు కూడా బాధితుల్లో ఉన్నారు. భర్త కోసం భార్యలు కిడ్నీదానం చేసినా దక్కని భర్తలు, కొడుకు కోసం కిడ్నీ దానం చేసినా ప్రాణాలు దక్కించుకోని తల్లిదండ్రులు ఉన్నారు. ఇటీవల ప్రభుత్వాలు స్పందించి ఉద్దానం సుజలధార (మంచినీటి పథకం)తో పాటు పలాసలో కిడ్నీ వ్యాధుల పరిశోధన కేంద్రం నెలకొల్పారు. కవిటి,



సోంపేట, హరిపురం, పలాస, టెక్కాలి, పాలకొండ, పార్వతీపురంలో డయాలసిస్ కేంద్రాలు నెలకొల్పినా అచ్చట పూర్తిస్థాయి వైద్యులు లేరు. వ్యాధి ముదిరి మంచాన పడిన డయాలిసిస్ రోగులకు ఉచిత మందులు నెలకు రూ. 10,000/-లు ఇస్తున్నా ఇది వారి మరణాన్ని నివారించలేకపోతున్నది. ఇటీవల ఈ వ్యాధి రాష్ట్రంలో పార్వతీపురం, మన్యం జిల్లా (సీతానగరం, నిడగల్లు) అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కొండపాలెం, ఎన్.టి.ఆర్. జిల్లా ఎ. కొండూరు, తిరువూరు, గంపల గూడెం, మైలవరం వంటి ప్రాంతాలలోని దళిత వాడలు, గిరిజన తండాలలోను, ప్రకాశం జిల్లా కనిగిరి వంటి ప్రాంతాలలో వ్యాపించి నిత్యం మరణ మృదంగం మోగిస్తుంది. ఈ వ్యాధి బారిన పడి నిత్యం సగటున రోజుకొకరు, వారానికికొకరు కొన్ని గ్రామాలలో నెలకు ఒకరు చొప్పున మరణిస్తూనే ఉన్నారు. కవిటి మండలం, సహలాలు పుట్టుగ, కపాసకుద్ది, బి.గొణగపుట్టుగ, డి. గొణగ పుట్టుగ, రాజపురం, మందసా మండలం లోహరి బంద, లింబిగాం. బహడపల్లి, నారాయణపురం, భేతాళ పురం, పలాసమండలం, గురుదాసుపురం, రంగోయి, బొడ్డుపాడు, గొల్ల మాక్నపల్లి, వజ్రపు కొత్తూరు మండలం అక్కుపల్లి, గునుపల్లి, బైపల్లి, సైనూరు. మురహరిపురం గ్రామాలలో నిత్యం మరణాలతో మండుతున్న ఈ ప్రాంతంలో ప్రభుత్వంశాశ్వత చర్యలు ఇప్పటివరకు చేపట్టలేదు. రాబోయే తరాలను ఈ వ్యాధి నుండి కాపాడడానికి తీసుకొనే చర్యలేమిటో తెలియడం లేదు. ఎంతమంది ఈ వ్యాధితో బాధపడుతున్నారో సర్వేచేపట్టలేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్దానం ప్రాంతంలో ప్రతి గ్రామంలో వ్యాధిగ్రస్తులను గుర్తించాలి. పరీక్షలు జరిపించి ముందుగానే ఈ వ్యాధిబారిన పడకుండా చర్యలు చేపట్టాలి. సీరమ్ క్రియాటిన్ రేటు తక్కుగాఉన్నవారికి కూడా ఉచితంగా పౌష్టికాహారం, మందులు ఇస్తే వారి ఆయుర్ధాయం పెరుగుతుంది. అలాగే మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. పరిశోధనకేంద్రంలో వెంటనే పరిశోధనలు ప్రారంభించి వ్యాధికి కారణాలు తెలియజేయాలి. ఈ ప్రాంతంలో ఈ సమస్య పూర్తిగా తొలిగిపోయేంత వరకు ప్రజలలో నిత్యం అవగాహన సదస్సులు నిర్వహించి భావితరాలను కాపాడాలి. సమస్య వచ్చిన తరువాత ఇచ్చిన ఆర్థిక సహాయాలు కంటే సమస్య రాకుండా ముందుగానే మేల్కొవాలి. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని తీవ్రమైన విషయంగా పరిగణించాలి. ఈ ప్రాంతం మరో శ్రీలంకలా కాకుండా చూడాలి. ●

# ప్రజావాక్కు



## అరుణాచల్‌పై చైనా పాత పాట

ఇదేదో పని గట్టుకొని ఆడేనాటకంలా ఉంది. ఒకపక్క పాక్ ఏమో కాశ్మీర్ మాదే అంటుంది. ఇంకో పక్క చైనా ఏమో అరుణాచల్‌ప్రదేశ్ మాదేఅంటుంది. రెండు దేశాలు భారత్‌ను టార్గెట్ చేశాయా అనిపిస్తోంది. భారత్‌లోని ఇరవై తొమ్మిది రాష్ట్రాలు భారత్ భుభాగమే. ఈ విషయాన్ని రెండు దేశాలు గమనిస్తే చాలు. అసలు ఎందుకు వాటికి ఇటువంటి బుద్ధిపుడుతుందో చెప్పలేం. భారత్ స్థితిని చూసి ఓర్వలేక ఇటు ప్రచ్ఛన్న యుద్ధం చేస్తున్నాయా అనే విషయం తెలియ లేక ఉంది. కాశ్మీర్ కోసం పాక్, భారత్‌తో యుద్ధం చేసి తగిన మూల్యం చెల్లించుకుంది. ఇక చైనా తనపంచశీల ఒప్పందాన్నే నీరుగార్చింది. వాస్తవంగా ఈ రెండు దేశాలకు బుద్ధిలేదు. భారత్ అంటే గిట్టనట్లుగా కనిపిస్తున్నాయి. ఆసియా ఖండంలో ఉంటూనే సఖ్యత, సహకారం పెంపొందించుకోవాల్సిందిపోయి వివాదాలు సృష్టిస్తున్నాయి. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పినా తన తీరు మార్చుకోకపోవడం శోచనీయం.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

## బొగ్గు కార్మికుల పెన్షన్ పెంచాలి

దేశవ్యాప్తంగా దాదాపు ఆరు లక్షలమంది బొగ్గు పెన్షన్ దారులకు కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం కనీస పెన్షన్‌రూ.350 నిర్ణయించబడింది. ఇరవైనాలుగు సంవత్సరాల నుంచి జాతీయ కార్మిక సంఘాలు, బొగ్గు విశ్రాంత ఉద్యోగులసంక్షేమ సంఘాల ఆందోళనలఫలితంగా కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వారి ట్రస్ట్ బోర్డు ప్రతిపాదనమేరకు కనీసపెన్షన్ రూ.1,000లకు కేంద్ర ప్రభుత్వంఆమోదంతెలిపింది. నేటికాలంలో వెయ్యి రూపాయలతో పెన్షన్ దారుల కనీస అవసరాలు తీరేనా? ఇట్టి పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే వృద్ధాప్య పెన్షన్ రెండువేల రూపాయల కన్నా తక్కువ ఉండటం విస్మయం కలిగిస్తుంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## రైతు సమస్యలను పట్టించుకోండి

ప్రపంచవ్యాప్తంగా రైతులు ఎందుకు రోడ్డు ఎక్కుతున్నారు అని ఆలోచించుకోవాల్సిన సందర్భం ఇది. ఐరోపాలో ఒకప్పుడు కూరగాయల సంక్షోభంఒకవైపు, యుద్ధమేఘాలు మరోవైపు, భారతదేశవ్యాప్తంగా 30నెలలపాటు సాగిన మహారైతు ఆందోళన తెలియపరిచేది ఏమిటి? రైతుల డిమాండ్లను నెరవేర్చి వారి సమస్యలను వెంటనే తీర్చాలి.

-ఎన్.సూర్యప్రకాశ్, నల్గొండ జిల్లా

## ఒంటిపూట బడులు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒంటిపూట బడులపై స్పష్టత ఇంకా రాలేదు. తెలంగాణరాష్ట్రంలో మార్చి15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పటి నుంచి అనే చర్చ మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒంటిపూట బడులపై అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఒంటిపూట బడుల గురించిపూర్తిస్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఎండలు పెరుగుతుండడంతో విద్యార్థులు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంది. వెంటనే ఒంటిపూట బడులునిర్వహించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు అధికారులకు వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వం విద్యార్థుల క్షేమం గురించి ఆలోచించాలని, ఒంటిపూట బడులపై వెంటనే ప్రకటన చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## మంచినీళ్ల వ్యాపారం పేరిట అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరిట కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకువచ్చి ప్రజలఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్లవ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్లవైపు చూడడంలేదు. ఒక్కో వాటర్ క్యాన్‌కి రూ.20 నుండి రూ.30 వరకు వసూలు చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్లు తాగడం వల్ల కీళ్ల నొప్పులు, అనారోగ్యం బారిన పడుతున్నారు. వాటర్ క్యాన్‌లను శుభ్రం చేయకపోవడం వల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఈ నీళ్లు ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## రోడ్ల దుస్థితి

రాష్ట్రంలో రోడ్లు ఎంతో అధ్వాన్నంగా, దారుణంగా ఉన్నాయి. ప్రమాణాలు పాటించని నాణ్యతలేని రోడ్ల నిర్మాణాలు కారణంగా రోడ్లన్నీ కంకర తేలిపోయి గుంతలతో నిండిపోయాయి. ద్విచక్ర వాహనచోదకులు, ఆటో ప్రయాణికులు నరకాన్ని చూస్తున్నారు. మంచి ప్రమాణాలతో ఆధునిక సాంకేతికతను జోడించి రోడ్ల నిర్మాణం, విస్తరణ జరిగినప్పుడే ప్రజలకు ఊరట.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

# ఉద్యోగుల సమస్యలకు సరైన పరిష్కారమేది?

మేకిరి దామోదర్

ప్రభుత్వాల పాలనను ప్రజలచెంతకు చేర్చుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పాలనా విధానాల అమలులో కీలక భూమిక పోషిస్తూ, పారదర్శక పనితీరుకు ఈ సమాజమనే శారీరక వ్యవస్థకు గుండెకాయ లాంటి వారుగా వ్యవహరిస్తారు ఉద్యోగులు. వారి సమస్యలను గత ప్రభుత్వం హామీ ఇచ్చికూడా, ఏ ఒక్కటి పరిష్కరించకుండా అణచివేత, ఒత్తిడి పెంచింది. అంతేకాదు ప్రజల్లో ఉద్యోగులకు ఎక్కువ జీతాలు ఇస్తున్నామని దుర్మార్గంగా దుష్ప్రచారానికి తెర లేపింది. ఆ వేళ ప్రతిపక్షంగా ఉన్న నేటిపాలకులు ఉద్యోగుల అన్ని సమస్యలు మేము అధికారం చేప్టిన వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టగానే ప్రభుత్వ ఉద్యోగులందరికీ, పెన్షనర్లు అందరికీ నాలుగేళ్ల తర్వాత ఫిబ్రవరి నెల వేతనాలను ఒకటో తారీకు చెల్లించడం అభినందనీయం. అయినప్పటికీ ఇంకా ఉద్యోగుల చాలా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సతమతమవుతున్నారు. జనవరితో కలిపితే నాలుగు (4) కరవు భత్యం (డీఏ)లు పెండింగ్లో ఉన్నాయి. వాటికోసం ఏడాదికి పైగా ఎదురు చూస్తున్నారు. అదే విధంగా ట్రెజరిల్లో ఆమోదం పొంది రెండేళ్లుగా ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న జిపిఎఫ్, టిఎస్జీఎల్ఐ, పిఆర్సి బకాయిలు, మెడికల్ రీయింబర్స్మెంట్, పెన్షన్ తదితర బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాల్సి ఉంది. పెండింగ్లో ఉన్న మూడు డీఏలతో పాటు ఇకపై డీఏ సకాలంలో ప్రకటించి నేరుగా చెల్లిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మాట నిలుపుకోలేకపోతున్నారు. మరోవైపు ఉద్యోగుల సమస్యలు అసలు సమస్యలేకావనట్టుగా, ఇది ప్రభుత్వాలకు ప్రజలకు చెందిన సమస్య కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఉద్యోగుల సేవలను తక్కువ చేసి చూపించడం, సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల ఊసెత్తకుండా వాటి పరిష్కారం పట్ల నేటికీ ఉలుకు పలుకులేదు. నిత్యావసర ధరలు పెరిగిన దరిమిలా యధాలాపంగా రావలసిన డీఏలు నాలుగు ఇవ్వకుండా ప్రభుత్వం ఇంకా కాలాయాపనచేయడం సబబు కాదు. ప్రభుత్వానికి సంఘాలు విన్నవించినప్పుడు గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది. మాకు కొంత సమయం ఇవ్వండి అంటూ సాగదీస్తుంది. ఎన్నికల హామీ ఇచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మేరకు హామీలు ఇవ్వాలి కదా! ఉద్యోగుల సమస్యల పరిష్కారమనగానే బడ్జెట్ లోటు గుర్తుకొస్తుంది. ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించండి. వీరి సేవలే లేకపోతే దేశం, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం స్థానం ఎక్కడ? పాలకుల ప్రతిష్ట ఏమౌతోంది. ఫ్రెండ్లీ గవర్నమెంట్ అనే కల్లబొల్లి మాటలు కాదు, సమాజంలో ఉద్యోగుల పనితీరు వల్లనే పాలకుల విలువ మెరుగుపడుతుంది. కానీ గత కొన్నాళ్ళుగా పాలకుల నిర్లక్ష్యంతో ఉద్యోగ, ఉపాధ్యాయులంటేనే! జీతాలు సకాలంలో రావని సమాజంలో చులకన భావం ఏర్పడి రుణాలు పొందలేని దీన పరిస్థితి, వారి పిల్లలకు సంబంధాలు కుదరడంలేదు. సొంతంగా ఒక ఇల్లు కట్టుకోలేకపోతున్నారు. పరపతి పోయి, పరువు పోయి ఇటు



కుటుంబంలో అటు సమాజంలో ఉద్యోగులను తక్కువ చేసి చూడటానికి ముమ్మాటికి ఈ ప్రభుత్వాల దుష్ప్రచార విధానాలే కారణం. నిష్టూరం అయినా యదార్థాన్ని పరిశీలించండి. సేవ చేస్తామనే పేరుతో వచ్చిన ప్రజాప్రతినిధులకు అయ్యే ఖర్చు ఎంతో? వాటి జీతభత్యాలు, అలవెన్స్‌లు, పెన్షన్లు ఇష్టానుసారంగా పెంచుకుంటున్నారు ప్రజా ప్రతినిధులు. ఇది నిజం కాదా! ఎవరిది సేవ, ఎవరిది త్యాగం, ధనం ఎవరికి పోతుంది. ప్రజల్లో బదనాం చేసేది ఎవరిని? ఉద్యోగులకు హక్కుగా రావలసిన జీతాలు, డిఏలు, పెండింగ్ బిల్లుల విషయానికి వచ్చేసరికి బడ్జెట్ లేదనడం ఎంత వరకు సమంజసం. ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించడం మంచి పద్ధతి కాదు. వాస్తవాలు గుర్తించి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఉద్యోగ సంఘాలు పాలకుల భజనలు చేస్తూ పదవి కోసమో, పైరవీ కోసమో బానిసలయ్యారు. ఎన్నో యేళ్లుగా పోరాడి సాధించుకున్న హక్కుల పాలకుల వద్ద తాకట్టు పెట్టిన (భజన సంఘాల) తీరుతో ఒక్కొక్కటిగా హక్కులను కోల్పోతున్నారు. చివరకు ఉద్యోగులు జీవిత కాలం పొదుపు చేసుకున్న డబ్బులు నిత్యవసరాలకో, కష్టకాలంలోనో, ఆడపిల్ల పెళ్లికో అక్కర కొస్తాయన్న ఆశతో పెట్టుకున్న బిల్లులు కూడా మంజూరు చేయకుండా పెండింగ్ పెట్టింది గత ప్రభుత్వం. నేడు కూడా విడుదల కావడం లేదు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రభుత్వాలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించక పోవడంతో గుట్టలుగా పేరుకుపోతున్నాయి. అయినా ప్రభుత్వాలకు ఏం పరిష్కరించాలనే చిత్తశుద్ధి ఉంటేనే కదా? సమస్యలు తగ్గేది. మరోవైపు పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ నేడు ప్రభుత్వాలు తాత్సారం వీడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. ఈ సమస్యలు మళ్లీ అపరిష్కృతంగా మిగిలిపోతాయని ఆందోళన చెందుతున్నారు. ఈ లోపు రాష్ట్ర ప్రభుత్వం డిఏలు, పెండింగ్ బిల్లుల విడుదలపై నిర్ణయం తీసుకోవాలి? తీసుకోవాల్సిన అవసరం, బాధ్యత వారిపై ఉంది. ఎన్నికల కోడ్ వస్తే ఫలితాలు వచ్చే దాకా డీఏ, పెండింగ్ బిల్లుల కోసం ఎదురు చూడాల్సి ఉంటుంది. ఈ లోపు డీఏలు ప్రకటించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వాలు కాల యాపన చేస్తున్నాయి. అంతేకాకుండా సిపిఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నారు. అంతేకాకుండా సిపిఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యవస్థకు గుదిబండగా మారిన నేపథ్యంలో ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దాన్ని కూడా పరిష్కరించాల్సి ఉంది. ఆరునెలల్లో పిఆర్సీ సిఫారసులు అమలు చేస్తామన్న హామీలు కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. ఇలా ఎన్నికల షెడ్యూలు ముంచుకొస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. కావున ప్రభుత్వం వెంటనే డిఏల విడుదల కోసం ప్రకటన జారీ చేయాలి. పెండింగ్ బిల్లుల విడుదల చేయాలి. సిపిఎస్ రద్దు చేస్తామన్న మాట నిలబెట్టుకోవాలి. ప్రభుత్వాల, ప్రజల సమస్యల పరిష్కారానికి గుండెకాయలాంటి ఉద్యోగుల పాలన వ్యవస్థకు సమస్యలు వస్తే ఆ సమాజం కూడా సమస్యల్లో ఉండిపోతుందనే సామాజిక స్పృహతో ప్రభుత్వ విధానాల అమలులో, పాలనలో వేగం, పారదర్శకత అందించి ప్రభుత్వాలకు పేరు ప్రతిష్టలు తెచ్చే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# గత ఐదేళ్లలో 22,217 ఎన్నికల బాండ్ల జారీ




## సుప్రీంకు ఎస్‌బిఐ అఫిడవిట్

**న్యూఢిల్లీ, మార్చి 13:** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన ఎన్నికల బాండ్ల వివరాలను భారతీయ స్టేట్ బ్యాంకు బుధవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ డేటాను ఎస్‌బిఐ మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘానికి అందచేసిన విషయం విదితమే. తాజాగా దీనిపై బ్యాంకు సర్వోన్నత న్యాయస్థానానికి అఫిడవిట్ సమర్పించింది. ఏప్రిల్ 1, 2019 నుంచి ఈ యేడాది ఫిబ్రవరి 15 వరకు మొత్తంగా 22,217 ఎన్నికల బాండ్లను జారీచేసినట్లు వెల్లడించింది. 'కోర్టు ఆదేశాల మేరకు గత ఐదేళ్లలో మేం జారీ చేసిన ఎన్నికల బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను మార్చి 12న ఇసికి ఇచ్చాం. ఈ బాండ్లను ఎవరెవరు ఎంత కొనుగోలు చేశారు? ఏ పార్టీలు ఎంత ఎన్‌క్యాష్ చేసుకున్నాయి? వంటి వాటిని అందించాం' అని ఎస్‌బిఐ ఛైర్మన్ దినేశ్ కుమార్ అఫిడవిట్ సమర్పించారు. గత నెల ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయం విదితమే. 2019 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 15, 2024 వరకు మొత్తం 22,217 ఎన్నికల బాండ్లను దాతలు కొనుగోలుచేసినట్లు ఎస్‌బిఐ తమ అఫిడవిట్‌లో పేర్కొంది. ఇందులో 22,030 బాండ్లను పలు రాజకీయ పార్టీలు ఎన్‌క్యాష్ చేసుకుని నిధులు తీసుకున్నట్లు తెలిపింది. మిగతా 187 బాండ్లను నిబంధనల ప్రకారం రిడీమ్ చేసి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధిలో డబ్బు జమ చేసినట్లు వెల్లడించింది. అయితే వీటితో ఏ పార్టీకి ఎన్ని నిధులు దక్కాయన్నదానిపై ప్రస్తుతానికి పూర్తి స్పష్టత లేదు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం, ఈ నెల 15 సాయంత్రం 5 గంటల్లోగా ఇసి ఈ సమాచారాన్ని వెబ్‌సైట్‌లో బహిరంగపరచాల్సి ఉంది.

కేంద్ర ప్రభుత్వం 2019లో ఎన్నికల బాండ్ల పథకాన్ని తీసుకొచ్చినప్పటి నుంచి ఈ యేడాది ఫిబ్రవరి వరకు 30 విడతల్లో ఎస్‌బిఐ వీటిని విక్రయించింది. వ్యక్తులు/సంస్థలు వీటిని కొనుగోలు చేసి అర్హత కలిగిన రాజకీయ పార్టీలకు నిధుల కింద అందించాయి. నిబంధనల ప్రకారం, జారీ అయిన తేదీ నుంచి 15 రోజుల వరకే ఇవి చెల్లుబాటవుతాయి. ఆలోగా రాజకీయ పార్టీలు వాటిని ఎన్‌క్యాష్ చేసుకోవాలి. గడువు ముగిసిన తర్వాత మిగిలిపోయిన బాండ్లకు చెందిన నగదును పిఎం రిలీఫ్ ఫండ్‌కు జమ చేస్తారు.



## విశ్వాసపరీక్షలో నెగ్గిన హర్యానా కొత్త సిఎం సైనీ

**ఛండీఘర్, మార్చి 13:** హర్యానా కొత్తముఖ్య మంత్రి నాయబ్‌సింగ్ సైనీ అసెంబ్లీలో నిర్వహిం చిన విశ్వాస పరీక్షలో నెగ్గారు. బిజెపి, దుష్యంత్ చౌతాలా జెజెపి పార్టీల బ్రేకప్‌కారణంగా ఏర్ప డిన కొత్తప్రభుత్వంలో సిఎంకు 48 మంది ఎమ్మెల్యేల మద్దతు లభించింది. వాస్తవానికి మెజార్టీ మార్కు 46 అయినా 48 మంది మద్దతిచ్చారు. మనోహర్‌లాల్‌ఖట్టర్ ఆకస్మిక రాజీనామాతో కొత్త సిఎంఎంపిక, కొత్తప్రభుత్వం ఏర్పాటు అనివార్యం అయింది. బుధవారం జరి గిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో విశ్వాసపరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. విప్ జారీచేసిన ఎమ్మెల్యేలతోపాటు జెజెపికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు జోగిరామ్‌సిహాగ్, ఈశ్వర్‌సింగ్; రామ్‌కుమార్ గౌతమ్, దేవేంద్ర బబ్లిలు అసెంబ్లీకి వచ్చారు. ఆ తర్వాత నలుగురు జెజెపి ఎమ్మెల్యేలు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే బాల్‌రాజఖ్ కుందులు సభను వీడి వెళ్లిపోయారు. 90 మంది అసెంబ్లీలో బిజెపికి 41 మంది సభ్యులున్నారు. మొత్తం ఏడుగురు స్వతంత్ర ఎమ్మెల్యేల్లో ఆరుగురి మద్దతు లభించింది. హర్యానా లోక్‌హిత్ పార్టీ ఎమ్మెల్యే గోపాల్ కందా మద్దతును కూడా సాధించారు. జెజెపికి అసెంబ్లీలో పది మంది ఎమ్మెల్యేలున్నారు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీకి 30 మంది ఎమ్మెల్యేలున్నారు. ఐఎన్‌ఎల్డీకి ఒక ఎమ్మెల్యే ఉన్నారు. ఉదయం పదిగంటలకే అసెంబ్లీప్రత్యేక సమావేశం ప్రారం భించారు. ఖట్టర్ ఇతర బిజెపి ఎమ్మెల్యేలు ఈ కీలక సమావేశానికి హాజరయ్యారు. మాజీ హోం మంత్రి ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా నిలిచిన అంబాలా కంటోన్మెంట్ ఎమ్మెల్యే అనిల్‌విజ్‌కు కొత్త కేబినెట్‌లో బెర్త్ లభించలేదు. అంతే కాకుండా సిఎం సైనీ ప్రమాణస్వీకారానికి కూడా రాలేదు. 54 ఏళ్ల ఓబిసి నేత హర్యానా బిజెపి చీఫ్ సైనీచేత గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణం చేయించారు. రానున్నలోక్‌సభ ఎన్నికల్లో ఖట్టర్‌ను ఏదో ఒక నియోజకవర్గంనుంచి పోటీచేయిస్తారని తెలుస్తోంది. జెజెపి రాష్ట్రం లోని పది లోక్‌సభ స్థానాలు, 90 అసెంబ్లీ స్థానాలకు కూడా తమ పార్టీ పోటీచేస్తుందని ప్రకటించింది.

## ప్రముఖ నవలారచయిత అరుణ్‌గోస్వామి కన్నుమూత

**గువాహతి, మార్చి 13:** ప్రముఖ నవల, లఘుకథా రచయిత ఆరుణ్‌గోస్వామి(80) కన్నుమూసారు. సుదీర్ఘకాలంగా ఆయన అస్వస్థతతో బాధపడుతున్నారు. జోర్హట్‌లోని మిషన్ ఆసుపత్రిలో చేర్చిన గోస్వామి చికిత్స పొందుతూనే కన్నుమూసినట్లు గోస్వామి కుటుంబ సభ్యులు తెలిపారు. అస్సాంలోని డేర్గాంవ్‌లో జన్మించిన గోస్వామి తన పొట్టికథలకు, నవలలకు ఎంతో ప్రాచుర్యం లభించింది. పదివేల పేజీలతో రచించిన పుస్తకానికి ఆయనకు ప్రపంచ రికార్డుకూడా లభించింది. ఆయన రచనలన్నీ కూడా సామాజిక బాధ్యతతో కూడుకుని ఉంటాయి. అస్సాంలో నెలకొన్న కల్లోలిత సమస్యపైనే ఆయన ఎక్కువ రచనలుచేసారు. ఆయన రచనల్లో కలక్షణ, శలాంతా బిబోరిని వంటివి మంచి గుర్తింపు పొందాయి. తన సాహితీ రచనలతోపాటు గోస్వామి రాజకీయ విశ్లేషకునిగా కూడా పేరుపొందారు. ఆయన చేసిన విశ్లేషణలకు రాజకీయనాయకులుసైతం విస్మయం వ్యక్తంచేసేవారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆయన చేసిన విశ్లేషణలు విస్తృత ప్రాచుర్యం పొందాయి.

## ఇసిల నియామకాలపై 15న సుప్రీం అత్యవసర విచారణ



**ఢిల్లీ, మార్చి 13:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సిఇసి, ఇసిల నియామకాల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రధాన ఎన్నికల అధికారి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొత్తగా తీసుకొచ్చిన చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్ల అత్యవసర విచారణ చేపట్టాలని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఎడిఆర్) తాజాగా అభ్యర్థించింది. ఇందుకు అంగీకరించిన సర్వోన్నత న్యాయస్థానం, శుక్రవారం విచారణ జరుపుతామని వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను ఈ నెల 15వ తేదీలోగా భర్తీ చేసేందుకు కేంద్రం సిద్ధమవుతున్న వేళ, ఈ పరిణామం చోటు చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది.

ప్రధాని మోడీ, కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ ఛౌదరి, కేంద్రమంత్రి సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ మార్చి 15లోగా కొత్త కమిషనర్ల పేర్లను ఖరారు చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజా నియామకాలను సవాల్ చేస్తూ ఇటీవల కాంగ్రెస్‌కు చెందిన ఓ నేత సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీన్ని కూడా శుక్రవారం విచారించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకు ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికసిలి సిఇసి, ఇసి నియామకాలు చేపట్టాలని 2023 మార్చిలో అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకం, వారి సర్వీసు నిబంధనలకు సంబంధించి గతేడాది డిసెంబరులో కేంద్రం కొత్త చట్టం అమల్లోకి తెచ్చింది. దాని ప్రకారం, ఇసిల నియామక బాధ్యలను సెర్చ్, ఎంపిక కమిటీలు నిర్వహించనున్నాయి. ఎంపిక కమిటీలో సిజెఐ స్థానంలో ప్రధాని సూచించిన కేంద్రమంత్రిని చేర్చింది. దీన్ని సవాల్ చేస్తూనే సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

## సిఎఎతో భారత్‌లోకి వలసలు పెరుగుతాయి

### ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, మార్చి 13:** పౌరసత్వ సవరణ చట్టం అమలుపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఎన్నికలకు ముందు ఓటు బ్యాంకు రాజకీయాలే లక్ష్యంగా కేంద్రం సిఎఎను అమల్లోకి తెచ్చిందని విమర్శించారు. ఇదో మురికి ఓటు బ్యాంకు రాజకీయ. పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వలసదారులకు పౌరసత్వం ఇచ్చిన వారికి బిజెపి బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో ఆశ్రయం కల్పిస్తుంది. దీనివల్ల భవిష్యత్‌లో బిజెపికి ఓటు బ్యాంకు పెరుగుతుంది. వారిరాజకీయ ప్రయోజ నాల కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మండిపడ్డారు. ఇప్పటికే దేశంలో ఉన్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం సమస్యలను పరిష్కరించకుండా కేంద్రం సిఎఎగురించి మాట్లా డుతోంది. 2014కు ముందు భారత్‌కు వచ్చిన వారికి పౌరసత్వం ఇస్తామంటున్నారు. కాని ఒకసారి తలుపులు తెరిచిన తరువాత మిగిలిన వారు ఊరుకుంటారా, పెద్ద సంఖ్యలో వలసదా రులు భారత్‌లోకి రావడం ప్రారంభిస్తారు. మూడు దేశాల్లో 30 మిలియన్లకు పైగా మైనా రిటీలు నివసిస్తున్నారు. 15 మిలియన్ల మంది భారత్‌కు వచ్చినా వారు ఎక్కడ స్థిరపడతారు. వారికి ఉద్యోగాలు ఎవరు ఇస్తారు. ఇది దేశానికి ప్రమాదకరం. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు ప్రభావితం అయ్యే అవకాశముందన్నారు. ఇప్పటికే బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారులు రావడం వల్ల అస్సాం ప్రజల భాష, సంస్కృతి ఇబ్బందుల్లో పడ్డాయని, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వలసదారులకు పౌరసత్వం ఇవ్వడం వల్ల దేశంలోని యువతకు అందాల్సిన ఉద్యోగావకాశాలు వారికి దక్కుతాయి. వారికి ఉద్యోగాలు ఇస్తారు. ఇళ్లు కట్టిస్తారు. మరి మన దేశ పౌరుల పరిస్థితేంటి అని కేజ్రీవాల్ కేంద్రాన్ని ప్రశ్నించారు. పాకిస్థానీయులను మన దేశంలో స్థిరపరచడానికి బిజెపి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. మనదేశ అభివృద్ధికి ఉపయోగిం చాల్సిన ప్రభుత్వ డబ్బును కేంద్రం పాకిస్థానీ యుల స్థిరీకరణకు ఖర్చు చేయాల్సి వస్తుందని విమర్శించారు.

## విశ్వాసపరీక్షలో నెగ్గిన నేపాల్‌ప్రధాని పుష్పకమల్

**ఖాట్మండు, మార్చి 13:** నేపాల్‌ప్రధాన మంత్రి పుష్పకమల్‌ధహల్ పార్లమెంటులో నిర్వహించిన విశ్వాసపరీక్షలో విజయం సాధించారు. మూడోసారి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వారం రోజుల తర్వాత పార్లమెంటులో నిర్వహించిన విశ్వాసపరీక్షలు ఆయన నెగ్గారు. లిబరల్ కమ్యూనిస్టుల ఆధిపత్యంతో మరోసారి ధమాల్‌ప్రభుత్వం కొనసాగిస్తున్నారు. మాజీ మావోయిస్టు గెరిల్లా నాయకుడు అయిన దహల్ చైనా,భారత్‌లమధ్య ఉన్న హిమాలయ దేశంలో ప్రముఖంగా పేరుపొందారు. నేపాలి కాంగ్రెస్ పార్టీ మరికొన్ని చిన్న పార్టీలతోకలిసి ఆయన గత ఏడాది సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అయితే కూటమిలో తనకు స్వేచ్ఛ ఇవ్వడంలేదని ఆయన మిత్రపక్షాలను కూడా మార్చేసారు. కొత్తకేబినెట్‌లో లిబరల్ నేపాల్ కమ్యూనిస్టు పార్టీతోపాటు మరికొన్ని చిన్నగ్రూప్‌లు వచ్చాయి. 2022 ఎన్నికల తర్వాత యుఎంఎల్‌పార్టీతో కలిసి సంకీర్ణప్రభుత్వం కూడా దహల్ నడిపారు. 275మంది సభ్యులున్న పార్లమెంటులో 110 మంది దహల్‌కు వ్యతిరేకంగా ఓటువేసారు. 157 మంది దహల్‌కు మద్దతుపలికారు. మెజార్టీ 138 మార్కుకంటే దహల్‌కు ఎక్కువ ఓట్లు రావడంతో స్పీకర్ దేవ్‌రాజ్ ఘిమిరే పుష్పకమాల్ దహల్ నెగ్గినట్లు ప్రకటించారు. 2006లో జరిగిన శాంతి ఒప్పందానికి ముందు 1996 నుంచి కూడా దహల్ నేపాల్‌లో కల్లోలానికి కారకుడని మావోయిస్టు గెరిల్లా నేతగా పేరుపడ్డారు. ఈ కల్లోలంలోనే 17వేలమందికి పైగా మరణించారు. ఆ తర్వాత ఐక్యరాజ్య సమితి శాంతి ఒప్పందం చేసిన తర్వాత జనజీవన స్రవంతిలోకి దహల్ వచ్చారు. వరుసగా మూడోసారి ఆయన ప్రధానిగా వచ్చారు. అయితే ఎప్పుడూ కూడా ఆయన ఐదేళ్ల పూర్తికాలం కొనసాగలేదు. 2008లో నేపాల్ రాజరికవ్యవస్థ రద్దయిన తర్వాత ఇప్పటివరకూ 13 ప్రభుత్వాలు ఏర్పాడ్డాయి. 40 బిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న నేపాల్‌లో ఆర్థిక అస్థిరత కారణంగా అనేకమంది నేపాల్ యువత మధ్యప్రాచ్యం, దక్షిణకొరియా, మలేసియా దేశాలకు వలసపోతున్నారు.




## బెంగళూరు బాంబు పేలుడు కేసులో కీలక వ్యక్తి అరెస్టు

**బెంగళూరు, మార్చి 13:** రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో కీలక వ్యక్తిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) అరెస్టు చేసింది. బుధవారం కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో కస్టడీలోకి తీసుకున్నట్లు ఎన్‌ఐఎ అధికారి తెలిపారు. నిందితుణ్ని షబ్బీర్‌గా గుర్తించారు. ప్రస్తుతం రహస్య ప్రదేశంలో విచారిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ అరెస్టుపై ఎన్‌ఐఎ అధికారిక ప్రకటన చేయలేదు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తికి ఇతను సహరించినట్లు తెలిసింది. ఈ నెల ఒకటో తేదీన బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న రామేశ్వరం కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడ్డారు. ఈ కేసులో కర్ణాటక హోంశాఖ ఎన్‌ఐఎకు అప్పగించింది. సిసిటివి ఫుటేజీ ఆధారంగా నిందితుడి చిత్రాలను విడుదల చేశారు. అతడి ఆచూకీ చెప్పిన వారికి రూ.10లక్షల నగదు రివార్డును ఎన్‌ఐఎ ప్రకటించింది. ఈ కేసులో నిందితుడు ఆర్‌డిఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే తొలి అరెస్టుచేశారు.

## లోక్‌సభ ఎన్నికలలో పోటీకి ఖర్గే విముఖత

### వయసు మీదపడిందని వాఖ్య



**న్యూఢిల్లీ, మార్చి 13:** కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఒక్కొక్కరుగా ప్రత్యక్ష ఎన్నిలకు దూరమవు తున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. పార్టీ అధినేత మల్లికార్జునఖర్గే సహా సీనియర్లు దిగ్విజయ్‌సింగ్, అశోక్‌గెహ్లాట్, హరీశ్‌రావత్, కమల్‌నాథ్, రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ వంటి సీనియర్ నేతలు లోకసభ ఎన్నికల్లో పోటీచేయవద్దని నిర్ణయించుకున్నట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వెలువ డ్డాయి. అయితే ఈ వార్తలను కాంగ్రెస్ అధ్య క్షుడు మల్లికార్జునఖర్గే తాజాగా తోసిపుచ్చారు. మీతో సహా సీనియర్ నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటున్నారు కదా? అని ఖర్గేని మీడియా ప్రశ్నించింది. అందుకు ఖర్గే వయసు కారణంగా చెప్పారు. సీనియర్లు పోటీ నుంచి తప్పుకుంటున్నారన్న వార్తల్లో నిజం లేదని, తనవయసు ఇప్పుడు 83యేళ్లని, వయో భారం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అయితే కార్యకర్తలు కనుక పోటీచేయా ల్సిందేనని పట్టుబడితే మాత్రం చెయ్యక తప్పదని పేర్కొన్నారు. ఇప్పుడు నా వయసు 83 యేళ్లు. మీరు 65 యేళ్లకే రిటైర్ అవుతారు. అలాగే నేను 83 యేళ్ల వయసులో ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ఒకవేళ ఈసారి ఎన్నికల్లో దిగితే సొంత నియోజకవర్గం గుల్బర్గా నుంచి పోటీ చేస్తారా? అని మీడియా ప్రశ్నించగా అధిష్టానం ఆదేశిస్తే తప్పకుండా అని బదులిచ్చారు. పార్టీ కార్యకర్తలు ఒత్తిడి చేస్తే మాత్రం బరిలోకి దిగక తప్పరు. కొన్నిసార్లు పార్టీని ముందుండి నడిపిస్తే, మరికొన్నిసార్లు వెనుక నుండి నడిపించాల్సి ఉంటుంది. తమకు అందిన జాబితాలో ఒకేస్థానం నుంచి పోటీకి పదేసిమంది రెడీగా ఉన్నారు. అని ఖర్గే అన్నారు. కాగా, ఖర్గే 2009, 2014 లోక్‌సభ ఎన్నికల్లో గుల్బార్గా నుంచి ఎంపిగా పోటీకి దిగు గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో మాత్రం ఓటమి పాలయ్యారు. తాజా ఎన్నికల్లోసోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నేతలను సంప్ర దించిన తర్వాతే ఎన్నికల్లో పోటీచేయాలా వద్దా అనే అంశంపై ఖర్గే తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## అరుణాచల్ 60 స్థానాలకు బిజెపి అభ్యర్థులు వెల్లడి

**ఇటానగర్, మార్చి 13:** లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీకి సైతం ఎన్నికలు జరగనున్న అరుణా చల్‌ప్రదేశ్‌లో బిజెపిహైకమాండ్ మొత్తం 60స్థానాలకు అభ్యర్థులనుప్రకటించింది. ముఖ్య మంత్రి పెమాఖండూ ముక్తోస్థానంనుంచి పోటీచేస్తున్నట్లుప్రకటించారు. అరుణాచల్ బిజెపి చీఫ్ బియూరమ్ వాఘే కూడా పక్కేకెస్సంగ్ ఎస్టీ స్థానంనుంచి పోటీచేస్తుంటే డిప్యూటి సిఎం చౌనా మైయిన్ చౌకన్‌ఎస్టీస్థానంనుంచి పోటీచేస్తు న్నారు. కొత్తగావచ్చిన రాటు టెచ్చి సగాలీ స్థానం నుంచి పోటీచేస్తారు. ప్రస్తుతం ఈస్థానంనుంచి మాజీ సిఎం నబామ్ టుకి ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. ఇటీవల నిర్వహించిన కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో రాష్ట్రంలోని మొత్తం 60 స్థానాల అభ్యర్థులను ఆమోదించింది. పట్టణాభివృద్ధిమంత్రి కమ్లున్ మోస్సాంగ్ ఎస్టీ మియవో స్థానంనుంచి గ్రామీణ పనులు, సైన్స్ టెక్నాలజీ మంత్రి హోంచున్ ఎంగందంను ఎస్టీస్థానం పోంగ్చావో వాక్కాస్థానం, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్; సాగునీటిసరఫరా మంత్రి వాంగకీ లతోవాంగ్‌ను ఎస్టీస్థానం నామ్‌సాంగ్ నుంచి పోటీకి ఎంపికచేసారు.

## ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్‌కు షాక్

### ఐటినోటీస్‌పై స్టేకు నిరాకరణ

**న్యూఢిల్లీ, మార్చి 13:** కాంగ్రెస్ పార్టీ పన్ను బకాయిలు 100 కోట్లు వసూలుచేసేందుకు ఆదాయపు పన్నుశాఖ జారీచేసిన నోటీస్‌పై స్టే ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. జస్టిస్ యశ్వంత్‌వర్మ, పురుషేంద్రకుమార్ కౌరవ్‌లతో కూడిన బెంచ్ ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉత్త ర్వుల్లో జోక్యంచేసుకునేందుకు ఎలాంటి కారణం కనిపించడంలేదని చెప్పింది. కాంగ్రెస్ పార్టీ ఐటాట్ ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయిం చిన సంగతి తెలిసిందే. గతనెల 13వ తేదీ ఐటిశాఖ ఇచ్చిన నోటీసుపై స్టే మంజూరుచేయా లనికోరింది. ఐటిఅసెస్‌మెంట్ అధికారి రూ.100కోట్ల ట్యాక్స్ డిమాండ్ నోటీస్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరఫున వాదించిన కౌన్సెల్ తనవాదనల్లో పార్టీకి ఈసమయంలో ఇలాంటి ఉత్తర్వులు కొంత నష్టంచేస్తాయని,అందువల్ల తాత్కాలిక స్టేమంజూరు చేయాలని కోరారు. ఐటిశాఖ కౌన్సెల్ తన వాదనల్లో వాస్తవ డిమాండ్ 102 కోట్లుగా ఉందని, వడ్డీతో కలిపితే 135.06 కోట్లు వరకూ ఉందని, ఇప్పటివరకూ 65.94 కోట్లు రికవరీ అయిందని తెలిపారు. ఈపరిస్థితుల్లో ఐటిశాఖ జారీచేసిన నోటీసులపై జోక్యం అవసరమని భావించడం లేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

## హిందూ మహా సముద్రంలో నౌక హైజాక్..

**ఢాకా, మార్చి 13:** హిందూ మహాసముద్రంలో సముద్రపు దొంగలు మళ్లీ రెచ్చిపోయారు. బంగ్లాదేశ్ జెండాతో ఉన్న ఓ కార్గో నౌకను హైజాక్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగినట్లు నౌక యాజమాన్యం బుధవారం వెల్లడించింది. బంగ్లాదేశ్‌లోని కబీర్ స్టీల్ అండ్ రీరోలింగ్ మిల్ గ్రూప్‌నకు చెందిన 'అబ్దుల్లా' అనే కార్గో నౌక మొజాంబిక్ దేశం నుంచి బొగ్గు తీసుకుని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు బయల్దేరింది. ఈ నౌక మంగళవారం హిందూ మహా సముద్రంలో ప్రయాణిస్తుండగా సముద్రపు దొంగలు అందులోకి చొరబడ్డారు. ఆయుధాలతో సిబ్బందిని బెదిరించి నౌకను తమ నియంత్రణలోకి తీసుకున్నారు.అందులో 23 మంది సిబ్బంది ఉన్నారని, వారిని సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. దుండగులు నౌకను తమ అధీనంలోకి తీసుకున్నారని, అయితే సిబ్బంది మాత్రం సురక్షితంగానే ఉన్నారని పేర్కొంది. ప్రస్తుతం దాన్ని సోమాలియా తీరం దిశగా తీసుకెళ్తున్నట్లు తమకు సమాచారం అందిందని వెల్లడించింది. బంగ్లాదేశ్ చరిత్రలో తమ ఓడలు హైజాక్‌కు గురవడం ఇది రెండోసారి. 2010లో ఇలాగే ఓ నౌకను అరేబియా సముద్రంలో సముద్రపు దొంగలు అడ్డగించి తమ అధీనంలోకి తీసుకున్నారు. అందులోకి 25 మంది సిబ్బందిని బందీలుగా చేసుకుని దాదాపు 100 రోజుల తర్వాత విడిచిపెట్టారు. తాజా ఘటన ఎవరు చేశారన్నది ఇంకా తెలియరాలేదు.

## కెనడాలో మళ్లీ రెచ్చిపోయిన ఖలిస్థానీ మద్దతుదారులు

### నిజ్జర్ హత్యలో భారత్ పాత్ర ఉందని ఆరోపణలు

**ఒట్టావా, మార్చి 13:** కెనడాలో మళ్లీ ఖలిస్థానీ మద్దతుదారులు రెచ్చిపోతు న్నారు. భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అక్కడ ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇక గతేడాది కెనడాలో హత్యకు గురైన ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ విషయంలో భారత్‌పై ఆరోపణలు రావడం, ఖలిస్థానీ మద్దతుదారుల నిరసనలు మరింత పెరిగాయి. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ఏజెంట్ల పాత్ర ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వివాదాస్పదవ్యాఖ్యలు, రెండు దేశాల మధ్య ఉన్న సత్సంబం ధాలను దెబ్బతీశాయి. అప్పటి నుంచి ఖలిస్థాన్ మద్దతుదారులు భారత్‌పట్ల, భారత రాజకీయ నేతలు లక్ష్యంగా తీవ్ర బెదిరింపులకు దిగిన ఘటనలు ఉన్నాయి. కెనడా అల్బెర్టాలోని ఎడ్మోంటన్ ప్రాంతంలో భారీగా ఖలిస్థానీ మద్దతుదారులు చేరుకుని తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. కత్తులు, ఈటెలు, ఇతర మారణాయుధాలు తీసుకువచ్చి తీవ్ర కలకలం రేపారు. ఈ క్రమం లోనే ఖలిస్తానీ మద్దతుదారులను అడ్డుకునేందుకు, వారిని చెదరగొట్టేందుకు ఎడ్మోంటన్ పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఇక భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ వాహనం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన ఖలిస్తానీ మద్దతుదారులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందని కెనడా ప్రధాని చేసిన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అవన్నీ అబద్ధాలని ఇప్పటికే చాలాసార్లు స్పష్టం చేసింది. ఖలిస్తాన్ ఉగ్రవాది అయిన హర్దీప్‌సింగ్ నిజ్జర్‌ను కెనడాలోని ఓ గురుద్వారా వద్ద గత యేడాది జూన్ 18న గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపారు. హర్దీప్‌సింగ్ నిజ్జర్‌ను భారత్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా అంతకుముందు ప్రకటించింది.


CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 19th March 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 11-03-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAM | KONNA NARASIMHARAJU | 4389557 | 1 | 45629.54 | 11.42 |
| 2 | RAJAM | SHEKE SANJITH PARVINI | 4423251 | 2 | 382712.87 | 78.7 |
| 3 | RAJAM | BOMMALI BABURAO | 4435958 | 1 | 186327.7 | 39.01 |
| 4 | RAJAM | GEDELA SWATHI | 4445680 | 2 | 242124.32 | 52.74 |
| 5 | RAJAM | KUNDA SIVA | 4472849 | 1 | 99118.45 | 21 |
| 6 | RAJAM | PATNALA KONDARAJU | 4498668 | 1 | 26692.41 | 5.69 |
| 7 | RAJAM | BALAGA NARESH | 4505923 | 1 | 82547.66 | 16.8 |
| 8 | RAJAM | SUVVADA HARI KRISHNA PRASAD | 4665378 | 1 | 27628.93 | 5.78 |
| 9 | RAJAM | PARISARLA SAI RAM | 4672600 | 1 | 28704.97 | 6 |
| 10 | RAJAM | DONI VENKATESWARA RAO | 7327299 | 4 | 948340.3 | 194.54 |
| 11 | RAJAM | VAJJIPARTHI RAMANA | 7344135 | 3 | 203085.8 | 41.71 |
| 12 | RAJAM | POLAKI ADITYA PRASAD | 7473516 | 1 | 829050.65 | 168.7 |
| 13 | RAJAM | LAVETI LAKSHMANA RAO | 7509250 | 2 | 140074.73 | 29.26 |
| 14 | RAJAM | KUNA RAJA SEKHAR | 7751630 | 2 | 538930.81 | 110.43 |
| 15 | SRIKAKULAM | KOMMU KALYAN CHAKRAVARTHY | 4671153 | 1 | 172448.22 | 35 |
| 16 | SRIKAKULAM | RAYAPU REDDY GOVINDA RAO | 7349539 | 1 | 660926.29 | 134 |
| 17 | SOMPETA | PINNINTI TIRUPATI RAO | 4505529 | 1 | 99485.76 | 21.2 |
| 18 | SOMPETA | YERRA SAI SAGAR | 7741783 | 1 | 32289.49 | 7 |
| 19 | AMADAVALASA | PAILA NEELAM NAIDU | 4526208 | 2 | 135780.88 | 28.35 |
| 20 | AMADAVALASA | BATTALA JANARDHANARAO | 4561124 | 1 | 14807.83 | 3.2 |
| 21 | TEKKALI | AKKURADA LAKSHMANARAO | 7621944 | 1 | 107013.81 | 22.4 |
| 22 | PALASA | KOTHAPALLI MOHAN RAO | 4652725 | 1 | 71902.44 | 17.7 |
| 23 | VIZIANAGARAM | VARIPILLI KRISHNA RAO | 4542332 | 1 | 185731 | 38.8 |
| 24 | VIZIANAGARAM | SHIVA LAVANYA PALLA | 4571692 | 1 | 17291.75 | 3.8 |
| 25 | VIZIANAGARAM | NAGARATHNAM BHIMARASETTI | 4606754 | 4 | 551000.95 | 131 |
| 26 | VIZIANAGARAM | NANDHA BINDUMADHAVI | 4667827 | 1 | 143771.14 | 30.7 |
| 27 | VIZIANAGARAM | PUTTA VENKATA RAO | 7624601 | 4 | 1066777.91 | 221.2 |
| 28 | SALUR | SETTY THULASI PRASADU | 4491609 | 1 | 14118.85 | 3 |
| 29 | S KOTA | KALLA MANIKANTA | 4654738 | 1 | 181085.89 | 37.3 |
| 30 | S KOTA | JAGANI SAI SAMPATH KUMAR | 7356406 | 1 | 63681.91 | 16 |
| 31 | S KOTA | INJE LAKSHMI | 7748652 | 1 | 84070.2 | 17.9 |
| 32 | KOTHAVALASA | MUDAPAKA RAMANAMMA | 4367279 | 1 | 111404.03 | 30.8 |
| 33 | PARVATHIPURAM | ESWARARAO CHERUKUBILLI | 4660382 | 1 | 109975.56 | 22.9 |
| 34 | PARVATHIPURAM | RAJANA TEJA | 7749300 | 2 | 269818.98 | 55.5 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

Srikakulam | 14 March 2024

14-3pg6exHMNWJQE.qxdO/P:14-3pg6exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1





# అవినీతి సొమ్ముతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న సిఎం

**-'సజ్జల' చీకటి మాఫియాను వెలుగులోకి తెచ్చిన వైఎస్సార్సీ నేత మల్లెల రాజేష్**

**- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం**

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి ఓటమి ఖాయమని టిక్కెట్ల దుకాణానికి తెరలేపారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు.. సీట్లు అమ్ముకుంటూ కోట్లు వెనకేసుకుంటున్నారని అన్నారు. అవినీతి సొమ్ముతో నెగ్గకురావచ్చని పగటి కలలు కంటున్నారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. ఒకవైపు ఓటర్లకు గిఫ్టలు పంచుతూ, మరోవైపు అభ్యర్థుల వద్ద నుంచి డబ్బులు గుంజుతూ ఎన్నికల వ్యవస్థను ప్రహసనంలా మార్చేస్తున్నారని ఆరోపించారు.. 'సజ్జల' లాంటి వారిని పెట్టుకుని జగన్‌రెడ్డి కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని, కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు, పైరవీలు, సెటిల్‌మెంట్లకు కేరాఫ్ అడ్రస్‌గా 'సజ్జల' మారారని దుయ్యబట్టారు.. మధ్యవర్తి పనులు చేస్తూ , డబ్బులు వసూలుచేసి తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించేందుకు ఆయన్ని ప్రభుత్వ సలహాదారునిగా జగన్‌రెడ్డి పెట్టుకున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. చిలకలూరిపేట వైసిపి అభ్యర్థిగా మల్లెల రాజేష్‌నాయుడును నియమించినందుకు మంత్రి రజనీ, సజ్జల రూ.6.5 కోట్లు తీసుకోవటం సిగ్గుచేటని , అంటే ఒక్కో అభ్యర్థి నుంచి ఇంత వసూలు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థుల నుంచి రూ.వెయ్యికోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు చేరవేసిన సలహాదారుపై, మంతి రజనీపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# టిడిపి-జనసేన-బిజెపి బహిరంగ సభ ఆహ్వాన కమిటీ నియామకం

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 17న చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలోని బొప్పూడి గ్రామంలో జరగనున్న టిడిపి-జనసేన-బిజెపి బహిరంగ సభకు సంబంధించి, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశానుసారం ఆహ్వాన కమిటీ సభ్యులను నియమించటం జరిగిందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ప్రకటన చేశారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, వర్ల రామయ్య, ఎంఏ షరీఫ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, జనసేన పార్టీనేతలు గాదె వెంకటేశ్వరరావు, పోతిన వెంకట మహేష్, బండ్రెడ్డి రామకృష్ణ, నేరెళ్ల సురేష్,, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వటుకూరి సూర్యనారాయణ రాజు, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ ఆహ్వాన కమిటీలో సభ్యులుగా నియమితులైనట్టు అచ్చెన్నాయుడు తెలిపారు.

# ప్రత్తిపాటి శరత్‌ను పోలీసు కస్టడీకి అనుమతించేందుకు హైకోర్టు నిరాకరణ

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను పోలీసు కస్టడీకి ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది పోలీసులు వేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.డొల్ల కంపెనీలు సృష్టించి వాటి ద్వారా పెద్ద ఎత్తున సొమ్ము దారి మళ్ళించారనే ఆరోపణలతో ఇటీవల ప్రత్తిపాటి శరత్‌ను పోలీసులలు అరెస్ట్ చేసారు.అవెక్సా కంపెనీ బ్యాంకు ఖాతా నుంచి ఎల్లో స్టోన్ ఎస్టేట్స్ ప్రైవేటు లిమిటెడ్.ప్రత్తిపాటి ఎస్టేట్స్ ప్రైవేటు లిమిటెడ్ ఖాతాలకు పెద్ద మొత్తంలో లావాదేవిలు జరిగినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు.ఈ సంస్థల్లో ప్రతిపాటి స్వాతి., ప్రతిపాటి వెంకాయమ్మ.ప్రత్తిపాటి శరత్ డైరెక్టర్లుగా ఉన్నారు.ఈ క్రమంలో శరత్‌ను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఇటీవల పోలీసులు పిటిషన్ దాఖలు చేసారు.బుధవారం ఈ పిటిషన్ హైకోర్టు కొట్టివేసింది.దీంతో పోలీసులకు శరత్‌ను కస్టడీలో విచారించే అవకాశం లేకుండా పోయింది.శరత్ అరెస్ట్ రాజకీయంగా సంచలనం సృష్టించింది.ఎన్నికలకు ముందు పత్తిపాటి పుల్లారావు మనో ధైర్యాన్ని దెబ్బతీయడానికి ప్రభుత్వం ఈ కుట్ర చేసిందని,శరత్ అరెస్ట్ సమయంలో విపక్షాలు ఆందోళన చేసాయి.పుల్లారావు కుమారుడు తన అరెస్ట్ చట్ట విరుద్ధమంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.పోలీసులు శరత్‌ను తాము కస్టడీ విచారించేందు వీలు కల్పించాలని ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై కస్టడీలో శరత్‌ను విచారించే అవసరంలేదని న్యాయస్థానం తెల్చిచెప్పింది.

# వెంకన్న ఆలయంలో ద్వారపాలకుల తలుపులకు బంగారుమలాం



## -రూ.1.69కోట్లతో తాపడం పనులు చేపట్టేందుకు ప్లానింగ్

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలి యుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన బంగారువాకిలిలో ద్వారపాలకులుగా ఉన్న జయవిజయుల తలుపులు బంగారుతాపడం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం అవసరమైన ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తిచేసేందుకు ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే తిరుమలేశుని ఆలయంలోపల మహద్వారం వాకిలి, గోపురం, ఆనందనిలయం బంగారు మయం వంటి బంగారుతాపడం పనులు చేపట్టాలని గతంలో అనేక పాలకమండళ్ళు నిర్ణయించినా ఆ దిశగా ఇప్పటివరకు పనులు మొదలుకాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి బంగారువాకిలిలో ఉన్న జయవిజయుల తలుపులు బంగారుతాపడం చేయాలని భావించారు. ఇందుకోసం అవసరమైన 1.69కోట్ల రూపాయలు వెచ్చించేందుకు నిర్ణయించారు. ఇందుకు అవసరమైన బంగారు కూడా ఖజానా నుండి సేకరిస్తారా ,దాతల సహకారం కోరుతారా అనేది కూడా తెలియాల్సి ఉంది. ఈ పనులు పూర్తయితే ఆలయంలోపల బంగారువాకిలి తరహాలో జయవిజయులు కొలువైన తలుపులు కూడా మరింత తళతళ మెరిసిపోనుంది. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవకులుగా, భక్తులుగా పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సేవాభావంతో పలు అభివృద్ధి పనులు చేపట్టి తరిస్తున్నారు. ఇప్పుడు సాక్షాత్తు వేంకటేశ్వరుడికి ద్వారపాలకులుగా ఉన్న జయవిజయులు కొలువైన తలుపులకు బంగారుమయం చేస్తే మరింతగా ఆలయ పవిత్రత పెరుగుతుంది. ప్రస్తుతం దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులు అన్ని రకాల దర్శనాలలో మహాలఘు విధానం జయవిజయుల వరకే అనుమతిస్తున్నారు. భక్తులు తదేకంగా గోవిందా...గోవింద నామాలతో కులశేఖరపడికి సమీపంలో కొలువైన దివ్యమంగళరూపాన్ని వీక్షించి తమ జీవితం ధన్యంచేసుకుంటున్నారు. రోజువారీగా 90వేలమంది వరకు భక్తులు ఆ వేంకన్న దర్శనం చేసుకోగలుగుతున్నారు. వీరంతా కూడా జయవిజయుల వరకే అనుమతించబడుతున్నారు. ఇక్కడ తలుపులు కూడా కొంత బంగారుపూత తగ్గిందనేది భక్తుల సమాచారం. ఈ నేపథ్యంలో ఈ తలుపులు బంగారుతాపడం చేపట్టి మరింతగా స్వామివారి సేవలో తరించాలనేది ఆ ఇద్దరు ప్రగాఢవిశ్వాసం.

**- మహాద్వారం-బంగారువాకిలి స్వర్ణమయం ఏదీ!?:** బంగారుస్వామిగా కీర్తింపబడుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వారాలు బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది భక్తుల్లో వినిపిస్తున్న ప్రశ్నలు. రెండేళ్ళక్రిందట అప్పటి పాలకమండలి తీర్మానం చేసినా ఈ పనులు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. వెంకన్న ఆలయంలో మహద్వారం నుంచి బంగారువాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని ,ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపట్టేందుకు కూడా పాలకమండలి నిర్ణయించింది. ప్రధానమైన మహాద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్యమైనవి, ఇందులో మహాద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు. దీంతో ఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి. అలాగే మూలవిరాట్టు శ్రీవారు కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని టిటిడి నిర్ణయం తీసుకుంది.

# షెడ్యూల్ కంటే ముందే వేడెక్కిన రాజకీయం

## సిద్ధం సభలతో వైఎస్సార్సీలో జోష్

## దీటుగా రా కదలిరా సభలతో దూసుకుపోతున్న చంద్రబాబు

**రాయచోటి టౌన్,మార్చి13,ప్రభాత వార్త :** ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందే పార్టీల ప్రచారంతో రాజకీయ వేడి మొదలైంది. వైనాట్ 175 అంటూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, వైనాట్ పులివెందుల అంటూ ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రాజకీయ వేడి రాజేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే 95 మంది అభ్యర్థులతో మొదటి జాబితా విడుదల చేయగా రెండవ జాబితా ప్రకటించనుంది. వైయస్ఆర్ పార్టీ ఇప్పటి వరకు 10 విడతలుగా కొంత మంది నియోజకవర్గ సమన్వయ కర్తలను ప్రకటించారు. ఈ నెల 16వ తేదీన మొత్తం ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల జాబితాను ఇడుపల పాయలో విడుదల చేయ నున్నారు. ఈ లోపు జనసేన పార్టీ తమ అభ్యర్థులను టిడిపి,జనసేన బిజెపి పార్టీలో తమ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. 2019 ఎన్నికల సమయంలో షెడ్యూల్ కంటే ముందే ఇడుపులపాయలో ఒకేసారి వైకాపా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల జాబితాను జగన్ ప్రకటించారు. ఈ సారి మాత్రం అశ్యర్థుల ఎంపికలో తర్జన బర్జన పడుతున్నారు. ఇప్పటికి రెండు రోజుల్లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తి చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సిద్ధం సభలను నిర్వహించి పార్టీ కేడర్లో జోష్ నింపారు. విశాఖ జిల్లా భీమిలి, పచ్చిమగోదావరి జిల్లా దెందలూరు, అనంతపురం జిల్లా రాప్తాడు బాపట్ల జిల్లా మేదరమిట్టలో నాలుగు బహిరంగ సభలు నిర్వహించి సత్తా చాటారు. లక్షల సంఖ్యలో హాజరైన జనసందోహం వైసిపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. గడచిన ఐదేళ్లలో తాము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు జరుగుతున్న మేలును ఈ సందర్భంగా వివరించారు. మరోసారి తనకు అవకాశం కల్పిస్తే మరింత మేలు చేస్తామని భరోసా కల్పిసూ ప్రచార వేగం పెంచారు. దీనికి దీటుగా చంద్రబాబు నాయుడు రా కదలిరా సభలతో బారీ సభలు నిర్వహించి ప్రచారంలో దూసుకు పోతున్నారు. జనసేనతో జతకట్టడం ద్వారా ఎన్నికల్లో తమకు అనుకూల ఫలితాలు వస్తాయని వచ్చేది తమ ప్రభుత్వమేనని ప్రచారం చేపట్టారు. మరోప్రక్క టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ శంఖారావం పేరుతో సభలు నిర్వహిస్తూ ప్రచారం చేపట్టారు. ఇటీవల మంగళగిరిలో జయహో బిసి సభ నిర్వహించి బిసి డిక్లరేషన్ ప్రకటించారు. తద్వారా బిసిలంతా ఈ సారి తమకు మద్దతిస్తారని చంద్రబాబు ధీమాగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు కట్టేముందే బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రచారం మొదలు పెట్టారు. జనసేన పవన్ కళ్యాన్ కోస్తా జిల్లాలో ప్రచారం ముమ్మరం చేసి వైసిపి సిద్ధం లంటే తాము యుద్ధం చేస్తామని ప్రకటించారు. అధికార పార్టీని ఎలాగైనా గద్దె దించాలని అందుకే టిడిపితో పొత్తు పెట్టుకున్నామని ఎన్ని సీట్లు అన్నది ముఖ్యం కాదని, టిడిపి బిజెపి జనసేన కూటమి అధికారంలోనికి రావడమే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ కార్యకర్తలను దిశ నిర్దేశం చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసిపి టిడిపి పార్టీలు ఇంకా మ్యానుఫ్యాస్టర్ ప్రకటించాల్సి ఉంది. 16న ఇడుపల పాయలో అభ్యర్థులను ప్రకటించడంతో పాటు సియం జగన్‌మోహన్ రెడ్డి మ్యాన్‌పోస్టర్ ను విడుదల చేసే అవకాశం ఉంది. ఒకప్రక్క ఎండల వేడి, మరోప్రక్క పార్టీల ప్రచారంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి పెరుగుతోంది.



# అచ్చెన్నాయుడు సమక్షంలో టిడిపిలో చేరిన వైఎస్సార్సీ నేతలు

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సమక్షంలో పలువురు వైసిపినేతలు టిడిపిఓల చేరారు. గుడివాడ వైసిపి నాయకులు లోయ శివాజీ, ఎం.పాండురంగయాదవ్, మెరుగుమల రవికుమార్ యాదవ్, ఆగోళ్ల బాలాజీ యాదవ్, మత్తి సూర్యచంద్ర యాదవ్‌తదితరులు టిడిపిలో చేరారు. అచ్చెన్నాయుడు వీరికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన-బిజెపి కూటమి విజయానికి కృషిచేయాలని సూచించారు.

# రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం:

**'జనసేన' నేత జుత్తుగ నాగరాజు**

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** అయిదేళ్లుగా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారని ఉండి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త జుత్తుగ నాగరాజు విమర్శించారు.. బుధవారం బొప్పూడిలో కూటమి బహిరంగ సభ ప్రాంతాన్ని మూడు పార్టీల నేతలతో కలిసి పరిశీలించి, భూమిపూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజలంతా కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు.. లక్షలాది మంది ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఎసిబి మాజీ డిఎస్పీలు శరత్, శ్రీనివాస్ మరికొందరు ఇన్‌స్పెక్టర్ల సస్పెన్షన్

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త:** అవినీతి శాఖాధికారుల ముసుగులో అక్రమాలకు పాల్పడు తున్నరనే ఏసీబీ పూర్వపు డీఎస్పీలు శరత్, శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు కృపానందం, శివకుమార్ .కానిస్టేబుల్ సురేష్‌లను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.వీరంతా విజయవాడ ఏసీబీ రేంజీ పరిధిలో పనిచేసిన వారే!.లంచగొండుల. అవినీతి పరుల ఆట కట్టించాల్సి న ఈ అధికారులే తమ ఉద్యోగ ధర్మాన్ని దుర్వినియోగం చేసారు. ఏసీబీలో ఉంటూ నాలుగేళ్ళ పాటు మానవ రూప జలగలా ధనదాహంతో వ్యవహ రించారు. వీరు ఒక ముఠాగా ఏర్పడి అవినీతికి సంబంధించి వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసు కోకుండా తొక్కి పట్టేవారు. ఎవరిపై అయితే అవినీతి ఆరోపణలు వచ్చాయో వారికి ముందుగానే సమాచారం అందించేవారు.వారు జాగ్రత్తపడిన తరువాత నామ మాత్రంగా దాడులు చేసేవారు. ఇందుకుగాను మధ్యవర్తుల ద్వారా దండి సొమ్ము దండుకునే వారు.తనిఖీలు ,ట్రాప్,ఆదాయానికి మించి ఆస్తులు కేసులో సోదాలకు వెళ్ళే సమయంలోను అవినీతి అధికారులకు ముందు గానే సమాచారం చేర వేసేవారు.పలు సంద ర్భాల్లో వచ్చిన ఫిర్యాదులపై నామమాత్రపు చర్యలతో సరిపెట్టేసేవారు.వీరి వ్యవహార శైలితో విసుగెత్తిన ఫిర్యాదుదారు ఏసీబీలోని సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్(సీ ఐయూ)కు సమాచారం ఇచ్చేవారు. సీఐయూ దాడులకు వచ్చిన సందర్భా ల్లోను సమాచారాన్ని అవినీతి అధికారు లకు లీక్ చేసేవారు.గత ఏడాది నవంబరులో ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం సబ్ రిజిస్ట్రార్ బాలనాగ ధర్మసింగ్ అవినీతికి సంబంధించి వీరి దృష్టికి వచ్చినా పట్టించుకోలేదని ఉన్నతాధికారులు గుర్తించారు.సీఐయై అధికారులు సబ్ రిజిస్టార్ ఆస్తులపై వివిధ ప్రాంతాల్లో ఏక కాలంలో తనిఖీలు చేసారు.ఆ సమాచారం ముందుగానే సబ్‌రిజిస్ట్రార్‌కు అందడంతో ఆయన పరార య్యారు. ఇటువంటి కేసులను గమనించి అను మా నించిన ఉన్నతాధికారులు ఏసీబీ డీఎస్పీలు శరత్,శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు కృపానం దం, శివ కుమార్ .కానిస్టేబుల్ సురేష్‌లను ఏసీబీ నుంచి తప్పించారు.వారిని లా అండ్ ఆర్డర్ పోలీ సు శాఖకు అప్పగించారు.

తరువాత వారిపై జరిపిన విచారణలో అభియోగాలకు తగిన సాక్ష్యాధారాలు లభిం చడంతో డీజీపీ వారిని సస్పెండ్ చేసారు.

# త్రిశూలానికి పూజలు-ఉత్సవర్లకు అభిషేకాలు

## వసంతమండపంలో అభిషేకం

**శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం త్రిశూలానికి పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఉత్సవర్లకు వసంతోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు.శ్రీకాళహస్తీశ్వరాయంలో నిర్వహించే ఉత్సవాల్లో ప్రత్యేకత సంతరించుకుంది. ఇక్కడి సంప్రదాయాలు విధానాలు ఇతర ఆలయాల కన్నా భిన్నంగా ఉంటాయి.ఇక్కడి ఆలయంలో త్రిశూలానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉమాదేవి సమేత చంద్రశేఖరుడు కొలువు దీరిన త్రిశూలాన్ని సూర్య పుష్కరిణి వద్ద మేళ తాళాలు మంగళవాయిద్యాలతో తీసుకెళ్ళారు.అక్కడ పవిత్ర జలంతో అభిషేకించారు. ఈ సందర్భంగా ఈ పవిత్ర జలం కోసం పోటీ పడ్డారు. భక్తుల జయజయధ్వనుల మధ్య త్రిశూల స్నానాన్ని ఆలయ దీక్షా గురుకుల్, డాక్టర్ స్వామినాధర్ గురుకుల్,పొరోహితులు అర్ధగిరి స్వామి కార్యక్రమాల్ని నిర్వహించారు. ఉత్సవానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.ఈకార్యక్రమాల్లో డాక్టర్ స్వామినాధన్ గురుకుల్‌తో పాటు సూరి గురుకుల్,పరశురాం గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలకు అలంకార మండపంలో రాజేస్ గురుకుల్ చక్కగా స్వామి అమ్మవార్లను ముస్తాబు చేయగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పూజలు జరిపారు.మహిళా బోర్డు సభ్యులు సుమతి,కొండూరు సుమతి,రమాప్రభ పాల్గొన్నారు.



త్రిశూలానికి అభిషేకం చేస్తున్న దృశ్యం

# తిరుమల సమాచారం

## ఆర్జితసేవా టిక్కెట్లకు వేళాయె!

## -18న జూన్‌నెల కోటా టిక్కెట్లు విడుదల

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న జూన్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 18వతేదీ సోమవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో టిటిడి టిక్కెట్లు విడుదల చేస్తోంది. 20వతేదీ ఉదయం 10గంటల వరకు శ్రీవారి ఆర్జిత సేవా టిక్కెట్ల లక్కీడిప్ కోసం నమోదు చేసుకోవచ్చు. భక్తులు అన్ని రకాల ఆర్జిత సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లో "హెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానవ్స్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్ ద్వారా బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది.





**-ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా:** తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం,తోమాల,అర్చన,అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 18వతేదీ ఉదయం 10గంటల నుంచి 20వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు నగదు చెల్లించి టిక్కెట్లు ఖరారుచేసుకోవాలి. గృహస్థులకు ఎస్ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు ఈనెల 21వతేదీ గురువారం ఉదయం 10గంటలకు గృహస్థభక్తులు బుక్‌చేసుకోవచ్చు.వర్చువల్ సేవా టిక్కెట్లు 21న మధ్యాహ్నం 3గంటలకు విడుదలచేస్తారు. 23న ఉదయం 10గంటలకు అంగప్రదక్షణ టోకెన్లు, ఉదయం 11గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల టిక్కెట్లు, గదుల కోటాను విడుదల చేస్తారు. 23న మధ్యాహ్నం 3గంటలకు దివ్యాంగులు ,వృద్ధుల దర్శనం టిక్కెట్ల కోటాను విడుదల చేస్తారు.25వతేదీ ఉదయం 10గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ల కోటా విడుదలవుతుంది. ఇక జూన్‌నెలకు సంబంధించి శ్రీవారిసేవా కోటా, నవనీతసేవ, పరకామణి సేవ టోకెన్ల కోటాను ఉదయం 11గంటలకు, మధ్యాహ్నం 12గంటలకు, మధ్యాహ్నం 1గంటకు ఇలా విడుదల చేస్తున్నారు. జూన్‌లో 19వతేదీ నుండి 21వరకు మూడురోజులుజ్యేష్టాభిషేకాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రత్యేకంగా భక్తులకు ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు టిక్కెట్లు అందుబాటులో ఉంచుతారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీగారైల్వే వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్‌ల బదలీలు

**- తక్షణ రిలీఫ్ చేయండి లేదా, బాధ్యత వహించాల్సిఉంటుంది**

**గుంతకల్లు రైల్వే, మార్చి 13 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ (సిఎస్‌డబ్ల్యూఐ)లను భారీ స్థాయిలో బదిలీలు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ చేసిన సిబ్బందిని తక్షణం రిలీఫ్ చేయాలని, లేని పక్షంలో సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని జోనల్ ఉన్నతాధికారులు తాము జారీ చేసిన బదిలీ ఉత్తర్వులలో పేర్కొనడం గమనార్హం. సికింద్రాబాద్‌లోని పిసిపిఓ సెక్రెటేరియట్‌లో పని చేస్తున్న సుబ్రహ్మణ్యంను విజయవాడ డివిజన్‌కు బదిలీ చేశారు. అలాగే మౌలాలిలోని జోనల్ రైల్వే శిక్షణా కేంద్రంలో పని చేస్తున్న పద్మరాజును సికింద్రాబాద్ డివిజన్‌కు,

ఇక్కడ పని చేస్తున్న కస్తూరిని పిసిపిఓ కార్యాలయానికి, నాగవర్ధినికు విజయవాడ డివిజన్‌కు గుంతకల్లులో పని చేస్తున్న మీనాకుమారి, ఖాదర్ వలీలను ఇ ద్దరికి కూడా నాందేడ్ డివిజన్‌కు, విజయవాడ డివిజన్‌లో పని చేస్తున్న రాజారావు, రమణయ్య, పురుషోత్తంబాబులను గుంటూరు డివిజన్‌కు, గుంటూరు డివిజన్‌లో పని చేస్తున్న సురేష్‌ను విజయవాడ డివిజన్‌కు బదిలీ చేశారు. లాలగూడ వర్క్ షాపులో పని చేస్తున్న మంత్రే నాయక్‌ను సితాఫల్ మండిలోని ఎస్‌టిసికు, నాందేడ్ డివిజన్‌లో పనిచేస్తున్న రవీంద్ర గైక్వాడ్, రంజిత్ కుమార్లను గుంతకల్లు డివిజన్‌కు, పిసిపిఓ కార్యాలయం వెల్ఫేర్ విభాగంలో పనిచేస్తున్న దిలీప్‌కుమార్‌ను ఇదే కార్యాలయం సెక్రెటే రియట్‌కు, సికింద్రాబాద్ డివిజన్‌లో పనిచేస్తున్న శ్రీనివాసులును మౌలాలిలోని జోనల్ రైల్వే శిక్షణా కేంద్రానికి, గుంతకల్లు డివిజన్‌లో పని చేస్తున్న కిరణ్‌కుమార్‌ను విజయవాడ డివిజన్‌కు, విజయవాడ డివిజన్‌లో పని చేస్తున్న రాజేంద్ర ప్రసాద్‌ను సికింద్రాబాద్ డివిజన్‌కు, నాందేడ్ డివిజన్‌లో పని చేస్తున్న రాంబాబును గుంటూరు డివిజన్‌కు బదిలీ చేశారు.

# ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

**అమరావతి, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని భావించే మహిళలకోసం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఒక ప్రత్యేక శిక్షణ ప్రారంభిచంఇనట్టు ట్రస్టు ప్రకటన చేసింది.. 'నిజం గెలవాలి' యాత్రలో భాగంగా నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా, మహిళల స్వయం ఉపాధి కోసం ఇచ్చిన హామీ నేడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు.. కుప్పంలో మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో ఎన్టీఆర్ మెమోరియల్‌ట్రస్టు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎన్టీఆర్ ట్రస్టు పేర్కొంది. స్కిల్ డెవలప్‌మెంట్ కింద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించినట్టు తెలిపింది.. మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించటానికి కుట్టుమిషన్లు ఎంతో దోహదపడతాయని, మహిళలకు ఆర్థిక భరోసానిస్తూ అనేక రంగాల్లో సేవలందించటానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఎపుడూ ముందుంటుందని పేర్కొంది. శిక్షణ తీసుకోదలిచిన ఆసక్తిగల మహిళలు కుప్పం పట్టణంలోని శ్రీ శక్తి స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో సంప్రదించాలని, 910043 3386 కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు తెలియజేసింది.

# సీమలో రైలు మార్గం పనులతో పలు రైళ్ల రద్దు

**- మరికొన్ని పాక్షిక రద్దు - ఇంకొన్ని దారి మళ్లింపు**

**గుంతకల్లు రైల్వే, మార్చి 13 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనులతోపాటు, స్టేషన్ ఆధునీకరణ పనుల కారణంగా రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు మరొకొన్ని పాక్షికంగాను, ఇంకొన్ని రైళ్లను దారి మళఌంచి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** .ప్రతిరోజు సాయంత్రం ద్రోణాచలం నుంచి సాయంత్రం 4:15 గంటలకు బయల్దేరి, కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 07191 డెమో ప్రత్యేక రైలును బుధవారం నుంచి ఈ నెల 24 వరకు రద్దు చేశారు. అలాగే పాండిచ్చేరి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 16112 మెమో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 23 వరకు, తిరుపతి నుంచి పాండిచ్చేరి వెళ్లే నెంబర్ 16111 మెమో ఎ క్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 24 వరకు రద్దు చేశారు. అలాగే కర్నూలు సిటీ నుంచి ప్రతి రోజు ఉదయం 9:40 గంటలకు బయల్దేరి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07292 డెమో ప్రత్యేక రైలును ఈనెల 14 గురువారం నుంచి 24 వరకు కర్నూలు సిటీ-ద్రోణాచలం మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** రాష్ట్రంలోని గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనుల కారణంగా, గుంతకల్లు డివిజన్ పరిధిలోని నంద్యాల-ద్రోణాచలం సెక్షన్‌లోని బుగ్గానిపల్లెలో సిమెంట్ నగర్-బేతంచెర్ల స్టేషన్ల మధ్య 6.61 కిలోమీటర్ల మేర జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనుల వల్ల ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపు తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 13న బుధవారం (రాష్ట్రంలో గురువారం ప్రవేశించే) హౌరా నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కి బయల్దేరే వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15న సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి), నుంచి హౌరాకు బయల్దేరే వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సీర్వసును, అలాగే ఈ న ఎల 15న పూరి నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే వీక్లీ గరీబ్ రథ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి ఫోర్ట్, నంద్యాలల మీదుగా మళ్లించారు. వీటితోపాటు ఈ నెల 15, 22 శుక్రవారాల్లో హాజరత్ నిజాముద్దీన్ నుంచి తిరువనంతపురం బయల్దేరే స్వర్ణ జయంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18న కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 19న మంగళవారం హాజరత్ నిజాముద్దీన్ నుంచి ఎర్నాకులంకు బయల్దేరే మిలీనియం వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రేణిగుంట, ఆర్కోణం, కాట్పాడిల మీదుగా మళ్లించారు. ఈ నెల 18న బెంగుళూరు నుంచి టాటా నగర్‌కు బయల్దేరే వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14, 19, 21 తేదీల్లో మంగళ, గురువారాల్లో బెంగుళూరు నుంచి హరియాకు బయల్దేరే బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 16న మంగళూరు సెంట్రల్ నుంచి హౌరా సాంత్రగచ్చికు బయల్దేరే వివేక్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కాట్పాడి, ఆర్కోణం, రేణిగుంటల మీదుగా మళ్లించారు.



# ఉత్తర ప్రదేశ్
## రైతులను సుఖ సంతోషాలతో పోషిస్తోంది
## సౌభాగ్య విత్తనాలను నాటుతోంది

### పియం కిసాన్ సమ్మాన్ నిధి క్రింద
### రూ 68,139 కోట్లు బదిలీతో
### 2.68 కోట్ల రైతులకు జీవన సౌభాగ్యం

- భారతదేశం యొక్క ఫుడ్ బ్యాస్కెట్‌గా గుర్తింపు
- పాడి,చెరకు, బంగాళదుంప, మామిడి మరియు ఉసిరి ఉత్పత్తులలో దేశంలో అగ్రస్థానం
- నంద్ బాబా పాడి మిషన్ క్రింద 585 పాల సమృద్ధి కమిటీల ఏర్పాటు
- పియం కుసుమ్ యోజన క్రింద రైతులకు 51,774 సౌర పంపుల స్థాపన
- తిండి గింజల సమృద్ధి ఉత్పత్తికి ఉత్తర ప్రదేశ్ చిరు ధాన్యాల పునరుజ్జీవ పథకం నిర్వహణ
- వివిధ చిరుధాన్యాల పంటల సమృద్ధికి అంతర్జాతీయ చిరుధాన్యాల - 2023 పురస్కరించుకొని 43,000 కంటే ఎక్కువగా మినీ విత్తన కిట్స్ పంపిణీ
- 14.38 లక్షలకు పైగా గోవుల సంరక్షణకు 7,239 గోవుల సంరక్షణ శాలలు స్థాపన
- సముదాయక పురోగతికి 3,421 రైతు ఉత్పత్తుల సంస్థలు (ఎఫ్‌పిఓ లు)
- 49 జిల్లాలలో 85,710 హెక్టార్ల భూమిలో ప్రకృతి సహజ వ్యవసాయాభివృద్ధి
- 5.1% ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుదల సమృద్ధి సాధన మరియు 625 లక్షల మెట్రిక్ టన్నుల కంటే అధికంగా తిండి గింజల ఉత్పత్తి మరియు 21.57 లక్షల మెట్రిక్ టన్నుల నూనెగింజల సమృద్ధి ఉత్పత్తి
- 125 మండీల స్థాపన
- జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఇ-నామ్) ద్వారా 3,468 కోట్ల విలువైన డిజిటల్ వ్యాపారంలో ముందడుగు
- అగ్రిటెక్ స్టార్ట్ అప్‌లు ఇన్‌క్యూబేషన్ కేంద్రాల స్థాపన
- వ్యవసాయ ప్రోత్సాహ పురోగతి లక్ష్యంగా ముఖ్యమంత్రి ఖేత్ సురక్ష యోజన ఆవిష్కరణ







**కిసాన్‌కు నిరంతర సేవా సహాయం**

**డబుల్ ఇంజన్ ప్రభుత్వ లక్ష్యం**

సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఉత్తరప్రదేశ్

## దాలింపేటలో అభయాంజనేయ అలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మాకవరపాలెం మార్చి 13 ప్రభాతవార్త



గ్రామాల్లో దేవతామూర్తిల అలయాలు నిర్మాణం వలన ప్రజల్లో అధ్యాత్మికత పెంపొంద డంతోపాటు మానసిన ప్రశాంతత కలుగుతుం దని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు బుదవారం మండలంలోని లచ్చన్న పాలెం శివారు దాలింపేటలో నూతనంగా నిర్మించి అభయాంజనేయ అలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.లచ్చన్నపాలెం మాజీ సర్పంచ్ పోతల వెంకునాయుడు అధ్వర్యంలో ఎమ్మెల్యే సహకారంతో రూ,10లక్షల వ్యయంతో నూతన అలయం నిర్మించి, ఎమ్మెల్యే చేతుల మీదగా ఈరోజు ప్రారంభించారు. ప్రతీ గ్రామంలో పలుదేవతా మూర్తులకు నూతన అలయాలు నిర్మించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అలోచనలో భాగంగా ప్రతీ గ్రామంలో తు.చ తప్పకు ండా అలయాలు ఉండాలన్నదే అయన అలోచించారన్నారు. దాలింపేటలో బుదవారం తెల్లవారు ఝామునుంచే అలయంలో అధ్యాత్మిక శోభ పెల్లుబిక్కింది. వేధ పండితుల మంత్రోచ్చరణ నడుమ అలయంలో సంప్రోచ్చణ భాగంగా వినాయక పూజతో ప్రారంభమై అభయాంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరి ముఖ్యంగా గ్రామంలోని ప్రతీ మహిళా అంజనేయ స్వామికి ప్రత్యేపూజద్రవ్వాలతో వచ్చి పండితులు సమక్షంలో పూజలు నిర్వహించారు. అనంతరం అలయ ప్రాంగణంలో అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. గ్రామ పెద్దలు ఉపసర్పంచ్ కండిపల్లి అప్పారావు బండాశ్రీను దమ్ముఅప్పారావు ఇళ్ళరామకృష్ణ పాల్గోనగా ఎంపిపి రుత్తలసత్యన్నారాయణ వైసిపినాయకులు రుత్తలశ్రీనువాసు బొడ్డునాయుడు మూకల బాలకృష్ణ పెట్లబద్రాచలం చిటికిలరమణ బొడ్డు గోవిందరావు పిల్లాశ్రీను ఎంపిడిఓ బి.చంద్రరరావు ఇఒపిఅర్‌డి సీతామహాలక్ష్మి పలువురు వైసిపి నాయకులు ప్రజలు పాల్గోన్నారు.

## రాచపల్లిలో రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిపి, జెడ్పీటిసి

మాకవరపాలెం మార్చి 13 ప్రభాతవార్త



రాచపల్లి గ్రామంలో నూతనం ఏర్పాటుచేసిన రైతుబరోసా కేంద్రాన్ని ఎంపిపి రుత్తల సత్యనా న్రరాయణ జెడ్పీటిసి పెట్ల సత్యవేణి ప్రారంభించారు. ఈమేరకు బుదవారం మండలంలోని రాచపల్లిలో నూతన భవనాన్ని ప్రారంభించిన ఎంపిపి జెడ్పీటిసి ఈసందర్భంగా మాట్లాడుతూ వైసిపి పాలనలో ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రతీ చిన్న అవసం కోసమైనా మండల కేంద్రానికి రావలసిన అవసరం లేకుండా చేసారన్నారు. దీనిలో భాగంగా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి హెల్త్ క్లినిక్‌లు రైతుబరోసా కేంద్రాలు పశువైద్యచికిత్సాలయాలు సచివాలయాలు అన్ని ఒకేచోట ప్రజలకు అందుబాటులో అన్ని సేవలు అందేలా చేసిన ఘణత అయనకే చెల్లిందన్నారు.కార్యక్రమంలో రాచపల్లి మాజీసర్పంచ్‌లు పెట్ల బద్రాచలం పెట్లదొరబాబు వైసిపినాయకులు రుత్తలశ్రీనువాసు కన్నూరినాయుడు (బంకునాయుడు) మూకలబాలకృష్ణ బొడ్డుగోవిందరావు చిటికిలరమణ పంచాయితీ కార్యదర్శి జ్యోతిరాణి సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గోన్నారు.

## నేడు చిత్రకళా బ్రహ్మ వద్దాది పాపయ్య, మాజీ మంత్రి గుడివాడ గురునాధరావు విగ్రహాల ఏర్పాటు

కశింకోట మార్చి 13 ప్రభాతవార్త

నేడు (గురువారం) కశింకోటలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తండ్రి మాజీ మంత్రి దివంగత గుడివాడ గురునాధరావు, చిత్ర కళాబ్రహ్మ వద్దాది పాపయ్య విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్టు వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు తెలిపారు.బుల్లిబాబు తన సోంత నిధులతో చిత్రకారుడు వద్దాది పాపయ్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నందుకు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.చిత్రకారుడు వద్దాది పాపయ్య అంటే తెలియని వారు ఉండరు.ఆయనోక చిత్ర కళా తపస్వీ,చిత్ర కళారంగంలో ప్రయోగ కర్త.చిత్రాలలో ఆయన వాడిన రంగుల సమ్మిళతం ఇప్పటికీ చిత్రకారులకు తెలయని మిస్టరీ.వద్దాది పాపయ్య తన 8వ ఏట నుంచి చిత్రకళా అంటే మక్కువతో తన తండ్రి రామూర్తినాయుడు చిత్రకళో పాధ్యాయుడు వద్ద చిత్రాలు గీయడం నేర్చుకొని 8వ సంవత్సరంలోనే హమంతుని చిత్రం గీసి అందరిని అబ్బుర పరిచాడు.వద్దాది పాపయ్య శ్రీకాకుళంలో నాగావళి ఒడ్డున 1921 సెప్టెంబరు 10న జన్మిం చారు.తన తండ్రి వద్ద చిత్రకళా రంగంలో మెళువకలు చేర్చుకొని చిత్రాలు గీసేవారు.తనదైన శైలిలో చిత్రాలు గీసి చిత్రకళా రంగంలో తనకంటూ ఒక స్థానం సంపాదించుకున్నారు.తన చిత్రాలలో వ పా సంతకం కనిపిస్తాయి.వపా చిత్రాలంటే కళా ప్రియులకు అమితమైన ఇష్టం ఏర్పడింది. పత్రికలలో, వారపత్రికలలో వచ్చే ముఖ చిత్రాలు కోసం ఎదురు చూసేవారంటే అతిశయోక్తికాదు.వపా రేఖాలు ,చందమామ ,స్వాతి ,యువ,బాలమిత్ర,ఆంధ్రపత్రిక తదితర పత్రికలకు ముఖ చిత్రాలు చిత్రించేవారు.వపా పల్లె వాతావరణం,పల్లె పడుచులు,రామాయణం ,మహాభారతంలలో సన్నివేశాలు చదివి వాటికి తగ్గట్టుగా చిత్రాలు చిత్రించేవారు. వపా చిత్రాలు చూసి దేవతలైనా ఆనాయ వచ్చారనిపించేది.ఆయన చిత్రాలు ముగ్ధమనోహరాలు.ఈయన చిత్రాలు చూసి సినీ ప్రముఖులు చక్రపాణి వద్దాది పాపయ్యను మద్రాసు పిలిపించుకొని చిత్రాలు గీయించుకొనేవారు.అలా కొన్నేళ్ళుపాటు మద్రాసులో ఉండి పత్రికలకు చిత్రాలు గీసేవారు.తర్వాత కాలంలో అక్కడ ఇక ఉండ లేక అయన కశింకోటలో పావన కుటీరం నిర్మించుకొని ఇక్కడి నుంచే చిత్రాలు వేసి పోస్టల్ ద్వారా పంపేవారు.వద్దాది పాపయ్యకు ఇద్దరు భార్యలు,ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె సంతానం.పాపయ్య నిరాడంబర జీవితం గడిపారు.ఆయనకు పొగడ్తలన్నా,సన్మానాలన్నా ఇష్టపడేవారు కాదు.ఏకాంతం అంటే ఇష్టపడేవారు.నేనే బ్రతుకుతెరువు కోసం చిత్రాలు వేస్తున్నాను.నన్ను కాదు నా చిత్రాలను అభిమానించాలని సున్నితంగా తోసిపుచ్చేవారు.ఇంకా వపా చిత్రకారుడే కాదు రచయిత కూడాను.ఎర్రికప్ప,కుబ్జ,త్రిశక వంటి రచనలుకూడా చేసారు.ఇంకా సంగీమంటే వల్లమాలిన అభిమానం.శాస్త్రీయ సంగీతం అంటే చాలా ఇష్టం.నీలిరంగులతో చిత్రకళలో కొత్త వరవడి సృష్టి ంచారు వపా.తన చిత్రాలలో వపా అనే రెండక్షరాల సంతకం చేసేవారు.అలాగే 101 తనలోగ కూడా తన చిత్రాలలో కనిపిస్తాయి.దీనిపై ఎందరికో సందేహం ఏర్పడి వపాను అడగగా వర్తమానం శూన్యం,భవిష్యత్తు శూన్యం మధ్యన నేను అనే సమాధానం చెప్పేవారు.దశాబ్దాల పాటు చిత్రకళ సామ్రాజ్యానికి మకుటంలేని మహారాజుగా వెలుగొంది కశింకోటలో 1992 డిసెంబరు 30 తుదిశ్వాస విడిచారు.కశింకోటలో వద్దాది పాపయ్య విగ్రహం ఏర్పాటు చేయడం వలన బుల్లిబాబును గ్రామస్తులు,చిత్రకళా ప్రియులు అభినందిస్తున్నారు.

## పాఠశాలకు ఫ్యాన్లు, కుర్చీలు అందజేత

కశింకోట, మార్చి 13, ప్రభాతవార్త



విశాఖ డెయిరీ డైరెక్టరు మలసాల రమణారావు, మాజీప్రెసిడెంట్ మలసాల ధనమ్మ కుమారుడు అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్,నివేదిత దంపతుల కుమార్తె జన్మదినం సందర్భంగా బుధవారం మండలంలోని తాళ్ళపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది ఫ్యానులు,కుర్చీలు పాఠశాలకు అందజేసారు.ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ పది విద్యార్థులు పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించి శతశాతం ఉత్తీర్ణ సాధించాలని కోరారు.అలాగే పది పరీక్షల్లో మెళుకువలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లగిచెట్టి భవానీశంకర్,పాఠశాల చైర్మన్ గుమ్మడి నారాయణరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మీసుమన్ పాల్గొన్నారు.

## మౌళిక వసతుల కల్పనపై దృష్టి సారించండి.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట**

కొయ్యూరు, మార్చి13, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల నిర్వహణలోభాగంగా మండలంలోని పలుపోలింగ్‌బూత్‌లోని మౌళిక వసతుల ఏర్పాటుపై పాడేరు సబ్‌కలెక్టర్ భావన వశిష్ట బుధవారం పరిశీలించారు. మండలంలోని అతిమారుమూల బూదరాళ్ల, మ్రరివాడ, రాజేంద్రపాలెం, కొయ్యూరు, చిట్టింపాడు తదితర పో లింగ్‌బూత్‌ను ఆమె పరిశీలించి, వాటిలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌళికవసతుల కల్పనకై సంభంధిత అధిఆకరులకు తగుసూ చనలు చేసారు. మండలంలో ఉన్న అన్ని పోలింగ్‌బూత్‌లకు పూర్తిస్థాయిలో పోలింగ్‌సిబ్బంది, ఆయా పరిధి ఓటర్లకు ఇబ్బంది కలుగుకుండా ముందస్తు సౌకర్యాలు కల్పించాలని ఆమె ఆదేశాలు జారీచేసారు. సమస్యాత్మక పోలింగ్‌బూత్‌లో ఓటర్లు సజావుగా పాల్గొనేవిధంగా సౌకర్యాలు కల్పించాలని ఆమె సూచిం చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వర్రావు, ఎటుడబ్ల్యూఓ క్రాంతికుమార్, కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ, మంప అదనపు ఎస్ఐ దేవుడు, విఆర్వో పండయ్య, తదితర రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం ప్రారంభించిన శ్రీభరత్

విశాఖసిటీ, మార్చి 13 ప్రభాతవార్త

టీడీపీ పార్లమెంటు అభ్యర్ధి ఎం.శ్రీభరత్ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. విశాఖ పట్నం పార్లమెంట్ పరిధిలో గల భీమునిపట్నం రాజుల తాళ్ళవలస లోగల రామాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయన ప్రచారం మొదలుపెట్టారు. టీడీపీ మండల అధ్యక్షులు రాజు ఆధ వ్యర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ కి సైకిల్‌గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఆయన ఇంటింటికీ వెళ్ళి ప్రజలను కోరారు. ముందుగా వయోవృద్ధుని ఓటు అడిగి ఆయన ఆశీసులు తీసుకొని ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు శ్రీభరత్‌ను హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఎన్నికల మేన్‌ఫెస్టోలో సూపర్‌సిక్స్ ను తెలుపుతూ జనసేన ,బీజేపీ , టీడీపీ కూటమికి ఓటువేయ్యాలని కోరారు. గత 5 ఏళ్ళ పాలనలో నిరంకుశ పాలన చూసామని ఆపాలనకు స్వస్తి పలకాలంటే ఓటు అనే ఆయుధంతో స్వస్తి పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'పది' విద్యార్ధులకు స్టేషనరీ పంపిణీ

కొయ్యూరు, మార్చి13, ప్రభాతవార్త



మండలంలోని గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాల-2కు చెందిన పదోతరగతి విద్యార్ధులకు రెవెన్యూఅధికారి దుమంతి సత్యనారాయణ తన సొంతనిధులతో పెన్నులు, అట్టలు తదితర స్టేషనరీ పంపిణీచేసారు. ఈమేరకు బుధవారం కొయ్యూరు తహశీల్దార్ రాజేశ్వర్రావు, హెచ్ఎం దట్టెం బాలమురళీకృష్ణ, హెచ్‌డబ్ల్యుఓ దుమంతివేణు చేతులమీదుగా విద్యార్ధులకు స్టేషనరీ అందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ-విద్యకు తొలిప్రాధాన్యత కల్పించేందుకు తనవంతుగా నిత్యంచేపడుతున్న చర్యల్లోభాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు దాత దుమంతి సత్యనారాయణ తెలిపారు. ప్రతీఆదివాసీ గిరిజన విద్యార్ధి విద్యాభ్యాసంలో ముందుండాలని, ఉన్నతవిద్యను అభ్యసిం చాలని తాను కోరుకుంటూ. తన స్థోమతమేర ఇటువంటి సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సత్యనారా యణ వివరించారు. కార్యక్రమంలో ఎఎస్ఓ చైతన్య, ఉపాధ్యాయులు,బాలరాజు,సాల్మన్‌రాజు,కృష్ణ,నర్సి కిరణ్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ

**పోషణ్ పక్వాడా కార్యక్రమంలో సిడిపిఓ విజయకుమారి**

కొయ్యూరు, మార్చి13, ప్రభాతవార్త



పౌష్టికాహారం విధిగా తీసుకోవడంతోనే బాలింతలు, గర్భిణీలు, పిల్లలులోనూ రక్తహీనతను నివారించవచ్చుచని, కావున అంగన్వాడి కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగ పర్చుకోవాలని సిడిపిఓ విజయకుమారి కోరారు. బుధవారం మండలంలోని సోలాబు, చీడిపా లెం, ములగలమెట్ట తదితర అంగన్వాడికేంద్రాలను సందర్శించిన సిడిపిఓ విజయ కుమారి మాట్లా డుతూ-ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడిసరుకులను స్వయంగా బాలింతలకు, గర్భిణీలకు అంద జేసారు. పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ప్రసవానికిముందు సమీపంలో ఉన్న పిహెచ్‌సిలో చేరాలని, గర్భిణీగా ఉన్నసమయంలో తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు తగిన పోషణవిలువైన పదా ర్ధాలు తీసుకోవడంద్వారా రక్తహీనత నయమవుతుందన్నారు. ఎప్పటికప్పుడు వైద్యసిబ్బందితో చుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత,ఆంగన్వాడికార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## జేకె ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు నిత్యావర సరుకుల పంపిణి

**రంజాన్ మాసంలో పేదలకు ఓ మంచి సహాయం**

చింతూరు డిశంబర్ 13ప్రభాతవార్త




చింతూరులోని పేద ముస్లింలకు బుధవారం నిత్యవసర సరుకులను పంపిణి చేసి, రంజాన్ మాసంలో పేదలకు ఓ మంచి సాహాయంగా నిలిచింది జేకె ట్రస్ట్ .బిసికాలని, గొల్లబజారు, శబరి ఒడ్డు ప్రాంతాల్లో నివశిస్తున్న 50 ముస్లిం కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 10కేజీల బియ్యం,మంచినూనె కేజి,కేజి కందిపప్పు, ఉప్పు,కారం,పసుపు వంటి నిత్యవసర సరుకులను అందజేశారు.రంజాన్ మాసంలో పవిత్ర ఖురాన్ పఠనంతో పాటు ఉపవాసదీక్షలు చేస్తున్న వారికి ఈ నిత్యవరసరుకులు ఎంతగానో ఉపయోగ పడుతాయని,పేద ముస్లిం యువతులకు బుర్కలను కూడా అందజేస్తామని జమాల్‌ఖాన్ అన్నారు.మానవాళికి ఆరోగ్యాన్ని ఆనందాన్ని కలగజేసే కొన్ని పండుగలు సందర్భానుసారంగా ఉపవాస దీక్షలు ఎంతగానో ఉపయోగపడుతాయని ,చెడు అలవాట్లు ,చెడు ఆలోచనల నుంచి మంచిని చేకూర్చే సద్భావం ఏర్పడుతుందని,ఉపవాస దీక్షను నియమ నిభంధనలతో ప్రతి ఒక్కరు 30రోజుల పాటు నిర్వహించాలని,తోటివారికి సహాయం చేసే ఆలోచన కలిగి ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమములో జేకె ట్రస్ట్ ఇన్‌చార్జ్ సయ్యద్ సుభాని,ఇమ్రాన్‌ఖాన్,అఖిల్,అజీజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులను వైసిపి కార్యకర్తల వాడుకుంటున్న వైసిపి

**టిడిపి మండల అధ్యక్షులు చిన్నారెడ్డి**

చింతూరు డిశంబర్ 13ప్రభాతవార్త



రంపచోడవరం నియోజక వర్గంలో ఇటివల పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న వైసివి, ప్రభుత్వ అధికారులను రాత్రిపూట వైసిపి కార్యకర్తల కార్యక్రమాలకు ఆహ్వానించటం రాజ్యాగం విరుద్ధమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు.కొంతమంది ప్రభుత్వ అధికారులు వైసిపి నాయకులు చెప్పినట్టు వినటం కూడా రాజ్యాంగ విరుద్ధమని,ఏ ప్రభుత్వ అధికారి ఎలా ప్రవర్తిస్తున్నాడో తెలుగుదేశం పార్టీ గమనిస్తుందని,గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏ ప్రభుత్వ అధికారి యొక్క విధులను రాజ్యాంగ విరుద్ధంగా వాడుకోని ఇబ్బంది పెట్ట లేదని,వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగులను అనేక రకాలుగా ఇబ్బందులు పెడు తుందని,టిఎ,డిఎలు ఇవ్వకుండా రిటైర్మెంట్ అయినా బకాయిలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతు ందని ,కొంత మంది ఉద్యోగుల జిపియఫ్,ఎపిజిఎల్ఐసి వారి సొంత అకౌంటులో ఉన్నా కావల్సిన నప్పుడు తీసుకునే వెసులుబాటు ఉన్న ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆయన ఆరోపిం చారు.కాబట్టి వచ్చే ఎన్నికల్లో ఉద్యోగులు వైసిపికి గుణపాఠం చెప్పాలపి ఆయన పిలుపునిచ్చారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలని పివోకు వినతి

చింతూరు డిశంబర్ 13ప్రభాతవార్త



తుమ్మల గ్రామపంచాయితీ పరిధిలోని జిల్లేడి గుంపులో మంచినీటి మోటారు చెడిపోయి ఏడాది అయ్యిందని,అయినా సమస్య పరిష్కారం కాకపోవటంతో బుధవారం స్పందన కార్యక్రమములో ఐటిడిఎ పివోకు వినతి పత్రం అందజేశామని,గతంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి,ఆర్‌డబ్ల్యుయస్ అధికారుల దృష్టికి విషయం తీసుకొని వెళ్ళిన పరిష్కారం కాలేదని గ్రామస్తులు పివోకు తెలిపారు.పివోకు వినతి పత్రం అందజేసిన వారిలో సోడె లెనిన్,మొట్టుం విజయ్ ,కూర మహేస్,కమలేష్ తదితరులు ఉన్నారు.

## 10వ రోజుకు చేరిన లారీ యూనియన్ ఆందోళన

చింతూరు డిశంబర్ 12ప్రభాతవార్త



చింతూరు కలప డిపోనుండి కలప తరలించటానికి తమ వాహనాలకు కాకుండా ,బయట నుంచి వచ్చే వాహ నాలకు అవకాశం కల్పిస్తూ తమ పొట్ట కొడుతున్నారని,తమకు న్యాయం చేయా లని డిమాండ్ చేస్తూ లారీ యూనియన్ నాయకులు చింతూరు కలప డిపో ముందు చేపట్టి ఆందోళన మంగళవారం 10వ రోజుకు చేరింది.ఈ ఆందోళనలో నక్కాశ్రీను,బాబ్‌జి, నారాయణ,రామదుర్గ,ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా దైవ సేవకుల సదస్సు : డా.బొల్లవరపు జాన్‌వెస్లీ

జగదాంబ, మార్చి 13, ప్రభాతవార్త



ఏలూరుజిల్లా కొయ్యలగూడెంలో కమలజోషి ఫౌండేషన్ అధినేత ఖండవల్లిరాబిన్‌పాల్ ఆధ్వర్యంలో స్వర్గీయ కమలజోషి జయంతి సందర్భంను పురస్కరించుకుని దైవసేవకుల సదస్సు నిర్వహించారు. ఈ సభకు సభాధ్య క్షులుగా రెవరెండ్ ప్రసాద్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు.ముఖ్యఅతిధిగా ఎపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీహాజరయ్యారు. ముందుగా క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలను మధురంగా ఆలపించారు. అనంతరం పుష్ ఆర్గనైజేషన్ నిర్వాహకురాలు గడ్డం జ్యోతిమేరీ సేవలను కొనియాడుతూ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. జెకె ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న సేవలను కొనియాడారు. మతం అనేది మన దేవుని ఆరాధించే ఒక ప్రతే్యకమైన విధానమని ,అటువంటి విశిష్టత కలిగిన మతమే క్రైస్తవ మతం అని వివరించారు.ప్రతి క్రైస్తవుడు ప్రేమ,దయ,కరుణ, జాలి,సమర్పణ కలిగి ఉండాలని సూచించారు.నవరత్నాల రూపంలో ఇప్పటికే 1,55000 క్రైస్తవ కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా లబ్ధి జరిగిందన్నారు. 420 కోట్లరూపాయలను ఈ ప్రభుత్వం ఖర్చుచేసిందని వివరించారు. రాష్ట్రంలో క్రైస్తవులపై ప్రత్యేక కల్గి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉన్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటే క్రైస్తవులకు మరిన్ని ఫలాలు అందేలా కృషిచేస్తారన్న నమ్మకం తనకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రామ్మోహన్,బ్రదర్‌పవన్, పాస్టర్ ప్రమోద్,స్టార్‌దేవిడ్సన్, సిస్టర్‌చంద్రకుమారి అధిక సంఖ్యలో దైవసేవకులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని తుపాకులు, నాటు తుపాకులను పోలీస్‌స్టేషన్లకు అప్పగించండి

**సమాచారం ఇస్తే నగదు బహుమతి : ఎస్ఐ వెంకయ్య**

రాజవొమ్మంగి, మార్చి 13, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో అనుమతులు లేకుండా తెలిసి, తెలియక జిల్లా అధికారులు అనుమతులు లేకుండా తుపాకులు, నాటు తుపాకులు కలిగి ఉంటే స్వచ్ఛందంగా పోలీస్‌స్టేషన్లకు వారం రోజుల్లోగా వాటిని అప్పగించాలని రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య తెలియజేస్తున్నారు. అలా చేయకుండా తుపాకులుతో పట్టుబడితే చట్టప రంగా కేసులు నమోదుతో బాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు.నాటుతుపాకులు, తుపాకులు సమాచారాన్ని ఇస్తే వారికి నగదు బహుమతిని ఇవ్వడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు. సమాచారం చెప్పేవారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాల వారికి ఈవిషయాలను తెలుపుతున్నామని ఎస్ఐ వెంకయ్య వెల్లడించారు.

## చికిలింత ఫ్యామిలీ డాక్టరులో 66 మందికి వైద్యసేవలు : డా.యామినిప్రియ

రాజవొమ్మంగి, మార్చి 13, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. జెడ్డంగి పిహెచ్‌సి డా.యామినిప్రియ66 మంది రోగులకు వైద్య పరీక్షలను చేసి మందులను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో డా.యామినిప్రియ, యంపి హెచ్ఇఓ కె.లక్ష్మణరావు,హెచ్‌విలు రమణ, చిన్నయ్యమ్మ, ఎఎన్ఎమ్ నూకాలమ్మ, చికిలింత ఎఎన్ఎమ్ సింహాద్రి, ఆశవర్కర్లు సత్యవేణి, కాంతం, 104 పైలెట్ శివకనకరాజు పాల్గొన్నారు. గురువారం వంచంగి సచివాలయం పరిధిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని డా.యామినిప్రియ తెలియజేస్తున్నారు.

## పివిటిజి ఉచిత విద్యుత్ పనులు వేగంగా పూర్తి చేయాలి : ఇఇ ఎం.డి.యూసఫ్

రాజవొమ్మంగి, మార్చి 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో పివిటిజీలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ సౌకర్య పనులను వేగంగా పూర్తి చేయాలని అడ్డతీగల ఏడిఇ బి.దివాకరరరావు రాజవొమ్మంగి మండల విద్యుత్ సిబ్బందికి సూచించారు. మండలంలో జరుగుతున్న విద్యుత్ పనులుపై బుధవారం ఏఇ చిన్నబాబు అధ్యక్షతన రాజవొమ్మంగి విద్యుత్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. మీటరు లేకుండా అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తే గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. రాజవొమ్మంగి యం.కె.రైసుమిల్లు, అప్పలరాజుపేటల్లో జరుగుతున్న విద్యుత్ పనులను ఏడిఇ దివాకరరావు పరిశీలించారు. ఎస్.వణకరాయి, చికిలింతలో ఇంకా విద్యుత్ పనులు జరుగుతున్నాయని సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్ ఇఇకి తెలిపారు. మండలంలో 31 ట్రాన్స్‌పార్మర్లు, 638 విద్యుత్ స్థంబాలుతో 134 పివిటిజీ కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి ఉందని సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు. పివిటిజీలు కాని ఇతర గిరిజన తెగలు నుండి కూడా 153 దరకాస్తుల్లో 50 సర్వీసులను ఇవ్వనున్నామన్నారు. పొలాల్లో నివాసం ఉంటే వారికి సోలార్ విద్యుత్ సౌకర్య కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏడిఇ దివాకరరావు, ఏఇ చిన్నబాబు, సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో రెండు గడ్డివాములు దగ్ధం

రాజవొమ్మంగి, మార్చి 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ రైసుమిల్లు ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఆకస్మిక అగ్ని ప్రమాదంలోఇదే గ్రామానికి చెందిన చిన బోయిన అప్పన్న, కన్నయ్యలకు చెందిన గడ్డివాములు దగ్ధం అయ్యాయి. ప్రమాద ప్రాంతానికి చేరుకున్న సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, స్థానికులు అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు. వీటి ప్రక్కనే ఉండే గడ్డివాములకు ప్రమాదం సొకకుండా నివారించారు.ఏడాదిపాటు పశువులకు గ్రాసం కోసం నిల్వ చేసామని అప్పన్న, కన్నయ్యలు బాధను వ్యక్తం చేసారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం సింహద్వారానికి నూతన గుమ్మం ఏర్పాటు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులు**

పాడేరు,మార్చి13,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవే ల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయం సింహద్వారానికి నూతన గుమ్మము అమర్చే కార్యక్రమానికి బుధవారం ఆలయ కమిటీ చైర్‌పర్సన్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ,గౌరవ అధ్య క్షులు డా.తమ ర్భ నరసింగరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయసింహద్వారం తయారీకి ఫైన్ యూనివర్స్ ప్రైవేటు లిమిటెడ్ యజమాని మీసాల దుర్గాప్రసాద్,వరలక్ష్మి దంపతులు వారికుమార్తె కుమారుడు సంతోష్,సణ్ముఖ భక్తి పూర్వకంగా రూ/- 3లక్షల రూపాయలు ఆర్ధిక సహాయం చేసారు.ఆలయ సింహద్వారం గుమ్మము అమర్చే కార్యక్రమంలో భాగంగా ఖటలయ ప్రధానఅర్చకులు సుబ్రమణ్యం శర్మ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు,రమాదేవి దంపతులు,ఆలయ స్థల దాతలు లకే సింహచలమ్మ,లకే శివప్రసాద్ పాత్రుడు,ఈశ్వరి దంపతులు,పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణిప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో రొబ్బా



నాగభూషణంరాజు ,వెంకటరత్నం, కొట్టగుల్లి రామారావు,బూరెడ్డి నాగేశ్వరరావు, పూసర్ల గోపి,దేశీది బాబురావు, వర్తక సంఘం నాయకులు బూరెడ్డి కృష్ణారావు,బూరెడ్డి నాగేశ్వరరావు,పూసర్ల గోపి,బుజ్జి,లకే రత్నాబాయి పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో టెన్త్ పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు

**టెన్త్ పరీక్షలకు 11,941 మంది విద్యార్ధులు : జిల్లాలో 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**- ప్రతీ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు : ఆరు పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు**

**ఏర్పాటు : అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు**

పాడేరు,మార్చి13,ప్రభాతవారా

ఈనెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అల్లూరిసీతారామరాజు జిల్లా లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు తెలిపారు.బుధవారం ప్రభాతవార్తతో డిఈఓ మాట్లాడారు.అల్లూరి జిల్లాలో 11,941 మంది విద్యార్థినీ విద్యార్ధులు టెన్త్ పరీక్షలు రాయనున్నారని ఇందులో 10,986 మంది రెగ్యూలర్ విద్యార్ధులు కాగా 955 మంది ప్రైవేటు విద్యార్ధులు పరీక్షలు రాయనున్నారన్నారు.అల్లూరి జిల్లాలో 65 టెన్త్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించడానికి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుందన్నారు.ఈనెల 18వ తేదీనుంచి 30వ తేదీ వరకూ పరీక్షలు జరగనున్నాయని ఉదయం 9.30 నిమిషాల నుంచి 12.45 నిమిషాల వరకూ పరీక్షలు జరగనున్నాయన్నారు.జిల్లాలో ఉన్న ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.అల్లూరి జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధీగా నిర్వహించడానికి 563 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు.పరీక్షల్లో ఎక్కడా ఎటువంటి మాస్ కాఫింగ్ జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా 65 మందిని చీఫ్ సూపరింటెండెంట్‌గా నియమించామన్నారు.అలాగే 65 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను,5 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసామన్నారు.జిల్లాలో 22 పోలీస్ స్టేషన్‌లలో స్టోరేజ్ పాయింట్లను ఏర్పాట్లు చేసామని డిఈఓ భ్రహ్మాజీరావు తెలిపారు.టెన్త్ ప్రశ్నాపత్రాలను పాడేరు తలారిసింగి,రంపచోడవరం స్ట్రాంగ్ రూంముల్లో భద్రపరచనున్నామని ఈ స్ట్రాంగ్‌రూముల వద్ద ఆర్మడ్ పోలీస్ బలగాలనే ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు.పదవ తరగతి పరీక్షలను పకడ్బంధీగా అమలు చేయడానికి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని డిఈఓ బ్రహ్మాజీరావు స్పష్టం చేసారు.

14-3pg9fHV.qxd:14-3pg9fHV.qxd 1/1/02 10:20 AM Page 1




INDIAN RAILWAYS | IRCTC

# రైల్వే ఆధునీకరణ

## వికసిత భారత్ కోసం

## మోదీ ప్రభుత్వ గ్యారంటీ










## విజయాల వైపు ముందడుగులు

### పర్యాటక సౌకర్య సౌలభ్యం

**భారత్ గౌరవ్ రైళ్ళు:** ఫిబ్రవరి 2023 నుండి ఒక లక్షకు పైగా ప్రయాణికులు పర్యాటక యాత్రా దివ్యఅనుభవాలను తక్కువ ధరల సౌలభ్యంతో పొందగలిగారు

మీ మాతృదేశాన్ని దర్శించు లక్ష్యంపై ఆధారపడిన రైళ్ళు సౌజన్యంతో వివిధ సర్క్యూట్‌లుగా శ్రీరామాయణ యాత్ర, జైన్, బుద్దిస్ట్ ప్రదక్షిణాలు గార్వి గుజరాత్, శ్రీ జగన్నాథ్ పూరి యాత్ర ప్రవాస భారతీయుల యాత్రలు, ఈశాన్య ప్రాంత పర్యటనలను నిర్వహించాయి

**ఆస్థా రైళ్ళు:** 4.5 లక్షలకు పైగా యాత్రికులు దేశవ్యాప్తంగా అయోధ్య సందర్శన సౌకర్యం పొందారు.

10,000 ప్లస్ పైగా ప్రతినిధులు/విద్యార్థులు/ కాశీ తమిళ సంగమం, సౌరాష్ట్ర తమిళ సంగమం మరియు యువ సంగమం యాత్రలతో సాంస్కృతిక సంగమం మరియు విద్యా సంబంధిత బదలాయింపులపై దృష్టి కేంద్రీకరించగలిగారు

### ఇంటెర్నెట్ టికెటింగ్ -డిజిటల్ ఇండియా

**IRCTC** సేవలను వినియోగించుకొని ప్రతి 5గురు ప్రయాణికులలో 4గురు టికెట్ బుకింగ్ సౌలభ్యం పొందగలిగారు.

టికెట్ బుకింగ్ డిమాండ్ రద్దీ సమయంలో **IRCTC** యొక్క పోర్టల్ సామర్థ్యం 14 రెట్లు పెంపుచేయబడింది

**IRCTC** చే **"Ask Disha"** ఛాట్ బోట్ ద్వారా 24x7 కొరకు వినియోగదారునికి కొత్త పరిష్కారాలు లభించాయి

మొబైల్ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లచే ఆన్ ది గో టికెట్ బుకింగ్ సౌకర్యం వీలైంది

విశ్రాంతి గదులు,హోటల్, బస్‌లు, విమాన ప్రయాణాలు, లాంజ్‌లు , లగ్జరీ రైళ్ళు మరియు కేదార్ నాథ్ హెలీ యాత్ర , బుకింగ్‌లకు **IRCTC** ఆన్‌లైన్ సర్వీస్‌ల యొక్క ఏర్పాటు

### కేటరింగ్ - ప్రత్యేకంగా పేర్కొనవలసినదే

వివిధ **NGO** లు,రాష్ట్ర,రైల్వేల సహకారంతో **IRCTC** అధీకృత వంట శాలలనుండి కోవిడ్ మహమ్మారి కారణంగా నిలిచిపోయిన21 లక్షల ప్రజలను సేవాభావంతో ఆదుకోవడం జరిగింది

రైల్ నీర్ ప్లాంట్‌ల ద్వారా ఉన్నది ఉన్న సాంకేతిక సౌలభ్యంతో ప్రయాణికులకు రక్షిత, నాణ్యమైన ఆరోగ్య ప్రదమైన త్రాగునీటి సరఫరా

**పెట్టుబడిదారుని సంపద పెంపుగా IRCTC, యొక్క మార్కెట్ క్యాప్, లిస్టింగ్ యొక్క తేదిన (14.10.2019)న INR11,657 కోట్ల నుండి INR 73,652 కోట్లకు (12.03.2024 నాటికి) 532% పెంపుదల నమోదుకావడం ఘనమైన విషయం**









## ఉత్తర నియోజకవర్గం కార్పొరేటర్లతో కెకె రాజు సమీక్షా సమావేశం

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు జరుగవలసిన పలు అభివృద్ధి పనులు ఇంకా జరగవలసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి విశాఖ ఉత్తర నియోజక వర్గం పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లతో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు అల్లు శంకరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు వల్లి రజని ఈశ్వరరావు కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజుర సాడి పద్మారెడ్డి సారిపల్లి గోవింద్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు పి ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్ రెయ్యి వెంకటరమణ, కె వియన్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనపతి అప్పారావు వార్డు ఇంచార్జి నీలి రవి పీలా వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ దక్షిణ టికెట్ సీతంరాజుకే ఇవ్వాలి..

**టీడీపీ జనసేనలకు మత్స్యకారుల విజ్ఞప్తి -మత్స్యకార పారిశ్రామిక సంఘం అధ్యక్షులు వాడమదుల పెంటయ్య**

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ టీడీపీ జనసేన తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్ కే ఇవ్వాలని ఆయా పార్టీలకు మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు. బుధవారం బీచ్‌రోడ్డులో మత్స్యకారులతో 400మంది సమావేశం అయ్యారు. ఈసందర్భంగా మత్స్యకార పారిశ్రామిక సంఘం అధ్యక్షులు వాడమదుల పెంటయ్య మాట్లాడుతూ సీతంరాజు సుధాకర్ ఏ పదవి లేకపోయినప్పటికీ మత్స్యకారులు పేదరికాన్ని గుర్తించి అత్యంత దయ చూపిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. ఇప్పటివరకు తమను ఎవరు ఆదుకోలేదని ఒక్క సీతంరాజు మాత్రమే నియోజకవర్గంలో ని 14వ వార్డులో రెల్లి కులస్తులకు అండగా నిలబడ్డారన్నారు. తమ విజ్ఞప్తి పరిగణలోకి తీసుకొని సీతంరాజుకే టికెట్ ఇవ్వాలని చంద్రబాబునాయుడు లోకేష్, పవన్‌కళ్యాణ్ లను కోరారు. ఈనేపధ్యంలో చింతపల్లి అప్పలరాజు మాట్లాడుతూ నిత్యం తమ వెంట ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న సీతంరాజు సుధాకర్ కు టికెట్ ఇవ్వాలని కోరారు. ఈనియోజకవర్గంలో 68వేల మందికి పైగా మత్స్యకారులంతా ఒక తాటిపై నిలబడి గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఒలిశెట్టి కుర్లయ్య వాడమదుల గర్నస్య తదితరులు పాల్గొన్నారు.

## 52 భాషల్లో ప్రైమర్ల ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

విద్యార్థులకు వారి విద్యాభ్యాస ప్రారంభ దశలో స్థానిక భాషల్లో బోధనా సామగ్రిని అందించే లక్ష్యంతో కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ వివిధ భారతీయ భాషలలో 52ప్రైమర్లను ప్రారంభించింది. ఈకార్యక్రమం ఆంధ్రప్రదేశ్ లోని మూడు స్థానిక భాషలను విస్తరించింది. ఈ ప్రైమర్లు ముఖ్య ఉద్దేశ్యం చదవడం , వ్రాయడంలో భాషా నైపుణ్యాన్ని పెంపొందించడం కంటే ఎక్కువగా ఉంటుంది వారిని విద్య ప్రారంభదశలలో అభ్యాసకులలో సృజనాత్మకత విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడానికి కూడా ప్రయత్నిస్తారు. కేంద్ర విద్య నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జిటీవల ఈ ప్రైమర్లను ప్రారంభించారు. జటావు కొండ, కోయలు సంబంధించిన ప్రైమర్లను ఏపీకు ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. ఈసందర్భంగా ప్రధాన్ ప్రసంగిస్తూ 2020 లో భారతీయ భాషాల్లో భోధనకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వబడింది. స్థానిక భాషలో చదవడం వల్ల పిల్లలకు విషయం పరిజ్ఞానం పెరుగుతుంది. భవిష్యత్తులో విద్యారంగంలో గేమ్ ఛేంజర్ గా మారుతుంది అని అన్నారు.

## గ్రామదేవతల పండుగలు ప్రశాంతంగా జరగడానికి సహకరించండి

**దువ్వాడ సీఐకి వినతి, అగనంపూడి అఖిలపక్ష నాయకులు**

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త



దువ్వాడ పోలీస్ స్టేషన్ లో శాంతి భద్రతల సర్కిల్ ఇనన్స్పెక్టర్ వివిసిఎం ఎర్రంనాయుని అగనంపూడి అఖిలపక్ష నాయకులు కలిసి అప్పికొండలో మహాశివరాత్రి సముద్ర స్నానానికి వెళ్లిన భక్తులు కు భద్రత కల్పించిందనందుకు అభినందనలు తెలిపారు .అగనం పూడి ప్రారంతం లో వివిధ గ్రామాల్లో మార్చి నెలలో జరిగే గ్రామ దేవతల పండుగలు ప్రశాంతంగా జరగడానికి సహకరించాలని కోరారు. వివిసిఎం ఎర్రనాయుడు మాట్లాడుతూసాంప్రదాయం బద్ధంగా జరిగే గ్రామదేవతల పండుగలు చేసుకోవచ్చు పండుగల ప్రోగ్రామ్స్ రాత్రి పది వరకే చేసుకోవాలని అశ్లీలత నృత్యాలు ప్రధర్శించరాదని పండుగ నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు పర్మిషన్ తీసుకోవాలని త్వరలో ఎన్నికల కోట్ వస్తున్నందున ఆ కోడ్ ప్రకారం నిబంధనలు పోలీస్ కమిషనర్ ఆదేశాలు మేరకు ఉత్సవాల్లో నిర్వాహణపై తగు చర్యలు తీసుకోవడం జరిగుతుందని భూ కాబ్జాల మీద ఇటీవల స్పందన కార్యక్రమంఏర్పాటుఏ చేయడం జరిగిందనిమంచి స్పందన వచ్చిందని అన్నారు ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ టీడీపీ నాయకులు వెల్లి శ్రీనివాసరావు వైఎస్ఆర్‌సీపీ నాయకులు విందుల వరహాలు జనసేన పార్టీ నాయకులు, మోటూరు వెంకటరమణ నిర్వాసిత నాయకులు దానబాల పైడికోండ ఫార్మాసిటీ నిర్వాసిత నాయకులు కసిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వాడ మోదుల బంగారి నివాసంలో మధ్యాహ్నం భోజనం

**తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి**

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త



ప్రతి గడపలోని సమస్యలు పరిష్కారం కొరకే ప్రతి గడపలోని మధ్యాహ్నం రాత్రి భోజనం చేసి వారి సమస్యలు తెలుసుకుంటున్నానని విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియో జకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు. ఈసందర్భంగా బుధవారం వార్డులో పలు ప్రాంతాలను పర్యటించారు అనంతరం బుధవారం విశాఖ స్థానిక జీవీఎంసీ 19వ వార్డు జాలరిఎండాడలో నివాసం ఉంటున్న వాడమోదుల బంగారి నివాసంలో భోజనం చేసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, వార్డు వైసీపీ ఇన్చార్జి సూరాడవ వెంకటలక్ష్మి దాస్, స్థానికులు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పీఎం సురాజ్ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన భారతప్రధాని



విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగస్వామ్యమైన జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ రూ. 2.17కోట్ల రుణాలు జిల్లాలోని లబ్ధిదారులకు పంపిణీ 30మం దికి ఆయుష్మాన్ కార్డులు 32 మందికి పీపీఈ కిట్లు కార్మిక ులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు లబ్దిదారుకలు జేసీ అందజేశారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పీఎం సురాజ్ కార్యక్రమాన్ని భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ న్యూఢిల్లీ నుంచివర్చ్యువల్ గా బుధవారం ప్రారంభించి, లబ్ధిదారులతో ముచ్చటించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో జరిగిన జిల్లా స్థాయి కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ లైజన్ ఆఫీసర్ పి కె జాన్ సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కె రామారావు హాజరయ్యారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ పీఎం సురాజ్ కార్యక్రమాన్ని భారత ప్రధాని ఆవిష్కరించారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 2కోట్ల 17లక్షల 3వేల 750రూపాయలను ఎస్ సి బిసి కార్పొరేషన్లు, జీవీఎంసీ స్త్రీనిధి, వివిధ వాణిజ్య బ్యాంకుల ద్వారా రుణాలను లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు చెప్పారు. వాటితో పాటు పారిశుద్ధ్యం కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఆయుష్మాన్ కార్డులను పంపిణీ చేసినట్లు వివరించారు.

## విశాఖజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎర్రశెట్టి శ్రీనివాస్

జగదాంబ, మార్చి 13, ప్రభాతవార్త



గ్రేటర్ విశాఖప్నటం విశాఖజిల్లా కాంగ్రెస్ ఆఫీసులో జిల్లా అధ్యక్షుడు గొంప గోవిందరాజు ఆధ్వర్యంలో విశాఖ నగరానికి చెందిన ఎర్రంశెట్టి శ్రీనివాసరావుకు నియామక పత్రాన్ని అంద చేసారు. ఈ విషయమై విజయవాడ కాంగ్రె స్ కార్యాలయంలోఎపిసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి శ్రీనివాసరావును అభినందించారు. ఈకార్య క్రమంలో కాంగ్రెస్ వార్‌రూమ్ చైర్మన్ వేగి వెంకటేష్, పిసిసిజనరల్ సెక్రటరీలు గుత్తుల శ్రీనివాస్ వజ్జిపర్తి శ్రీనివాస్, స్టేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డు లక్కరామారావు ,పోలారావు, శ్రీధర్, చిన్నబాబు, దేవ, సురేష్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## అమృతాంజన్ హెల్త్‌కేర్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా రుతురాజ్ గైక్వాడ్

జగదాంబ, మార్చి 13, ప్రభాతవార్త

అమృతాంజన్ హెల్త్‌కేర్, హెల్త్‌కేర్, వెల్‌నెస్ పరిశ్రమలో ప్రసిద్ధిచెందిన పేరు. దాని ఉత్పత్తి శ్రేణికి ఎలక్ట్రోప్లస్ తక్కువ చక్కెర వేరియంట్, శక్తిస్థాయిలను తిరిగి నింపడానికి, నిర్జలీకరణాన్ని ఎదుర్కోవడానికి రూపొందించిన ఎలక్ట్రోలైట్ పానీయం, అమృతాంజన్ ఎలక్ట్రోప్లస్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెటర్ రుతురాజ్ గైక్వాడ్‌ను కూడా ప్రకటించారు. ఎలెక్ట్రోప్లస్ ప్రభావంతమైన సెల్‌స్థాయి ఆర్ద్రీకరణను అందించడానికి ,ఎలక్ట్రోలైట్‌లను తిరిగి నింపడానికి రూపొందించబడింది. ఇది శక్తిని పునరుద్ధరించడానికి, అలసటను ఎదుర్కోవడానికి అవసరం. తక్కువ షుగర్ వేరియంట్ పరిచయంతో, ఎలక్ట్రోప్లస్ ఆరోగత్య స్రృహతో ఉన్న వినియెగదారులకు ప్రాధన్యతినస్తూనే ఉంది. చక్కెర లేకుండా రిఫ్రెష్ పానీయాల ఎంపికను అందిస్తోంది. రుతురాజ్ తన క్రీడ పట్ల అంకితభావం, గరిష్ట పనితీరును కొనసాగించాలనే నిబద్ధత, ఆరోగ్యం, జీవశక్తినిప్రోత్స హించే ఎల క్ట్రోప్లస్ యొక్క ప్రధాన విలువలతో సంపూర్ణంగా సరిపోతాయి. హైడ్రేషన్, ఎల ్ట్రలైట్ బ్యాలెన్స్ కు ప్రాధాన్యతినిచ్చేలా వినియోగదారులను ప్రోత్స హించడంలో కీలకపాత్ర పోషిస్తారు.

## పదోతరగతి పరీక్షలకు ఆర్టీసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఎస్సీపిసిఆర్

జగదాంబ, మార్చి 13, ప్రభాతవార్త



ఈనెల 18 నుండి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పదోతరగతి పరీక్షల్లో భాగంగా విద్యార్ధులకు విశాఖ జిల్లాలో ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారో తెల్సు కునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందుసీతారాం ఆర్టీసి, జిల్లా బాలల సంరక్షణ విభాగం, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, విద్యాశాఖా ధికారులతో కలిసి బుధవారం ఆర్టీసి కాంప్లెక్స్‌లో గల రీజినల్ మేనేజర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష నిర్వహించిన సీతారాం ఆర్టీసి రీజినల్ మేనేజర్ ఎ.అప్పలరాజు నుండి ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు రాయనున్న ఎంత మంది ఆర్టీసి బస్‌ల ద్వారా సంబంధిత పరీక్ష కేంద్రాలకు వెళ్ళొచ్చునన్న ప్రణాళికలు సిద్ధం చేశారా, మారుమూల ప్రాంతాలకు ఎన్ని బస్సు లు ఏర్పాటు చేసారు తదితర వివరాలపై చర్చించారు. రిపేర్లలోఉన్న బస్సు లకు వెంటనే మరమ్మతులు చేయించి విద్యార్దులకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారుపరీక్షలు జరగనున్న 138 పరీక్ష కేంద్రాల నుండి జిల్లా విద్యాశాఖాకారులు నుండి అదనపు బస్‌లకోసంప్రతిపాదనలు ఏమైనా అందించారా, దివ్యాంగ విద్యార్ధులకు సుఖవంతమైనప్రయాణం జరిగేలా ఎటువంటిప్రతిపాదనలు అందించారని జిల్లా ఉప విద్యాశాఖాధికారి గౌరీశంకర్‌నుండి అడిగి తెల్సు కున్నారు. మారుమూల ప్రాంతాల విద్యార్ధుల సౌలభ్యంకోసం పూర్తి సామర్థ్యంతో కూడిన బస్‌లు ఏర్పాటుచేయాలని లేఖలు అందించినట్టు చెప్పారు. బస్సు ల సమస్య వల్ల పరీక్షలు రాయలేకపోయామని విద్యార్ధుల నుండి ఫిర్యాదులు రాకుండా ఏరా ్పట్లు చేయాలని కేసలి అప్పారావు నేతృత ంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఆర్టీసి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి గౌరీశంకర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి లక్ష్మి, పిఐఐసి రమేష్, స్త్రీ, శిశుసంక్షేమశాఖచైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ఆఫీసర్ రమణకుమారి, ఆర్టీసి అధికారులు తిరుపతి, జి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సేవా సంఘం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎంవివి

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త



విశాఖ స్థానిక జీవీఎంసీ 10వ వార్డు రవీంద్ర నగర్‌లో విశ్వకర్మఆత్మీయ సమావేశం బుధవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్య నారాయణ వచ్చేసారు. తోలుతుగా కాశీ విశ్వేశ్వర స్వామి దర్శనానంతరము స్థానిక కాలనీవాస ులతో మాట్లాడుతూ వార్డులో ఇప్పటికే కొన్ని కోట్లు రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టమన్నారు రానున్న ఎన్నికల్లో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డివకి ప్రతి ఒక్కరు మద్దతు గా నిలవాలన్నారు. కాలనీ ఆలయ అభివృద్ధికి దోహదప డేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆలయ అభివృద్ధి పనులకు కూడా అభివృద్ధి చేసేందుకు మరింత కృషి చేస్తానని స్థానికులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సంఘవం అధ్యక్షులు కానూరు శశికుమార్, కార్యదర్శి ఎం మల్లేశ్వరరావు బొండా శ్రీనివాసరావు సంఘం సభ్యులు స్థానికులు పార్టీశ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

## విశాఖ విమానాశ్రయం సలహామండలి సభ్యునిగా జీలకర్ర నాగేంద్ర

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త



విశాక విమానాశ్రయం సలహా మండలి సభ్యునిగా జీలకర్ర నాగేంద్రను నిమమిస్తూ విశాఖ విమానాశ్రయం డైరెక్టర్ యస్ రాజారెడ్డి ఆదేశాలు జారీ చేశారు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ సిఫార్సు మేరకు తనను విమానాశ్రయం సలహా మండలి సభ ్యునిగా నియమించినట్లు నాగేంద్ర తెలిపారు. నాగేంద్ర వైసీపీ ఆవిర్బావం నుంచి విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ విమానాశ్రయం అభివృద్ధికి తాను అన్ని విధాల కృషి చేస్తానని తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖ ఎంపీ ఎంవివి, గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, యువజన విభాగం జిల్లా అద్యక్షులు ఆళ్ల శివగణేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## దేశం గర్వించదగ్గ మహిళ కవయిత్రి మొల్ల

**జయంతి వేడుకల్లో డీఆర్వో కె.మోహన్‌కుమార్**



విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

కవయిత్రి ఆతుకూరి మొల్ల దేశం గర్వించదగ్గ మహిళ అని, భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అని జిల్లా రెవెన్యూ అధికారి కె మెహన్‌కుమార్ పేర్కొన్నారు. తెలుగు భాషలో మొట్టమొదటి కవయిత్రిగా రామాయణ కావాన్ని రాసి ఆమె అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారని కొనియాడారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక కలెక్ట రేట్ వడీసీ హాలులో కవయిత్రి అతుకూరి మొల్ల జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్, బీసీ సంక్షేమ అధికారి కె శ్రీదేవి ఇతర అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిదులు మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డీఆర్వో బీసీ సంక్షేమ అధికారి మొల్ల జీవిత విశేషాలను తెలిపారు. సరళమైన తెలుగు పదాలతో వాడుక భాషలో వన్నెతెచ్చిన మహానీయురాలు ఆతుకూరి మొల్ల అని కొనియాడారు. ఈకార ్యక్రమంలో శాలివహన సంఘం జిల్లా కమిటీ ప్రతినిధులు డి చిరంజీవిరావు, వివిఎస్ మూర్తి వి రవీంద్రబాబు, వైవి రమణయ్య, కె కనకరావు రామలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆడారి



విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

ఇందిరా ప్రాయదర్శిని కాలనీలో 90వ వార్డు ఆడారి ఆనంద్‌కుమార్ 10లక్షల రూపాయలతో సొంత నిధులతో నిరి ్మంచిన సామాజిక భవనం నిర్మాణానికి పశ్చిమ నియోజకవర్గం సమన్వ యకర్త ఆడారి ఆనంద్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలియజేశారు. కాలనీల్లో సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, చుక్కాప్రసాద్‌రెడ్డి, రామకృష్ణ, కాలనీ అసోసియేషన్ సభ్యులు స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాడవాడలా అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీటా

**18, 19వ వార్డులో 50 లక్షల ఎంపీ నిధులతో శంకుస్థాపన కార్యక్రమాలు ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి**



విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం 18,19వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం 50లక్షల రాపాయలు ఎంపీ నిధులతో ఎంపీ ,తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈసందర్భంగా ఎంవివి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులను త్వరితగతిని పూర్తి చేయాలని స్థానిక గుత్తేదారునికి కు అదేశించారు. 18వ వార్డు అంజయ్యనగర్ వద్ద లక్ష 25వేల ఎంపీ నిధులతో సామాజిక భవనం నిర్మాణం కోరకు జాలారిపేటలో ఎంపీ నిధులు లక్షలు 25వేలు వ్యయంతో మత ్య్సకారుల కొరకు సెడ్ నిర్మాణం అంగన్వాడీ భవనం నిర్మాణం కొరకు కార్యక్రమంలో ఏఈ శిరీష వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ వెంకటలక్ష్మి వార్డు వైసీపీ అధ్యక్షుడు వాడా మోదుల గణేష్ వార్డు మహిళా అధ్యక్షురాలు బెహరా వసంత గ్రామపెద్దలు సిబ్బంది స్థానికులు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్ల గోడపత్రికావిష్కరణ

జగదాంబ, మార్చి 13,ప్రభాతవార్త



పేద విద్యార్థులకు ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం.ఒకటో తరగతిలో 5 నుండి 6ఏళ్ళు వయస్సు న్న పిల్లలకు ఉచిత ప్రవేశం ప్రభుత్వం విద్యాహక్కు చట్టంలోసెక్షన్ 12.1 (సి) కింద కల్పిస్తోంది. ఈ అంశంపై బాలవికాసఫైండేషన్‌స్వచ్ఛంద సంస్థ రూపొందించిన గోడపత్రికను బుధవారం ఎయు సోషల్‌వర్క్ విభాగ అధిపతి డాక్టర్‌హరనాథ్ విబాగం ఆవరణలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను చిద్వించి ఉన్నత శిఖరాలను అధిరోహంచేలాప్రోత్స హించాలన్నారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవప్రకాశరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఉచిత ప్రవేశాలకు ఆఖరుతేదీ ఈనెల 25అన్నారు. తల్దిండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా విద్యాశాఖాధికారులను సంద్రించాలని కోరారు. ఈ పోస్టర్‌లు అన్ని విద్యాలయాలకు పంపండం జరుగుతుందని నరవప్రకాశరావు తెలిపారు.

## దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణీ

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త



సమాజంలో దివా ్యంగులకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని సామాజిక సేవకురాలు కొత్తపల్లి జ్యోతి అన్నారు. ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మానసిక చిన్నారుల గృహా నికి తనతో పాటు తన స్నేహితులంతా కలిసి నిత్యావసర సరుకులు మందులు, పంపిణీ చేశారు ఈసందర్భంగా సామాజిక సేవ చేస్తున్న ప్రతినిధులు బషిరా, గిరిజాల ఈసేవా కార్యక్రమానికి పూర్తి స్థాయి లో నగదుతో పాటు అన్ని రకాల సాయాన్ని అందించారు. అనంతరం కొత్తపల్లి జ్యోతి మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల చిన్నచూపు చూడకుండా ప్రతి ఒక్కరూ వారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు సమాజ సేవతోనే అన్ని వర్గాల ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారన్నారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి జ్యోతితో పాటు రజని తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు నియోజకవర్గంలో 'మేము సిద్ధం-మా బూత్ సిద్ధం'

**ఎన్నికల సమయాన్ని పవిత్ర దీక్షగా భావించండి -ఎంతమంది కలిసొచ్చినా గెలిచేది జగన్ అన్నే -పార్లమెంట్ సభ్యులు ఎంవివి.సత్యనారాయణ**

విశాఖపట్నం, మార్చి 13,ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గంలో మేము సిద్ధం మా బూతు సిద్ధం' కార్యక్రమం బుధవారం స్థానిక జివిఎంసి 18వ వార్డు అంజయ్య నగర్ లోజరిగింది. ఈ కార్యక్రమానికివిశాఖ పార్లమెంట్ సభ్యుడు ,తూర్పు నియోజకవర్గం వైసిపి సమన్వ యకర్త ఎంవివిసత్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని సభనుద్దేశించి మాట్లాడు తూ రానున్న ఎన్నికల మయాన్ని 41 రోజులు చేసే పవిత్ర దీక్షలా భావించి ఇంటింటికి వెళ్ళి ప్రతి ఒక్కరిని కలిసి సమస్యలు ఇంకేమైనా ఉన్నాయా లేవా తెల్సు కోవాలన్నారు. వార్డులో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే తానే స్వయంగా పరిష్కరిస్తానని ఎంవివి సత్యనారాయణ సూచించారు. పార్టీ మండల అధ్యక్షులు మండల ఇన్‌చార్జ్లు ఇచ్చిన భాధ్యతలను చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మన జగనన్న చేసిన విప్లవాత్మకమైన మార్పులు పేదలకు చేసిన ప్రయోజనాలే గెలిపిస్తున్నప్పటికి, మూకుమ్మడిగా వస్తున్న ప్రత్యర్ధుల కుయుకు ్తలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. వార్డులో బూత్‌లు ఇన్‌చార్జ్లు, వారు అధ్యక్షులు భాధ్యతగా వ్యవహరించాన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి సాగిస్తున ్న సంక్షేమ పాలన, గతంలో టిడిపి పాలనలో చంద్రబాబు చేసిన మోసాలు ప్రజలకు తెలియచేయాలన్నారు. లంచగొండితనం లేకుండా అర్హులందరికి రెండు లక్షల 65 వేల కోట్లు సిఎం జగనన్న సంక్షేమ పథకాలు అందించిన సంగతి ప్రజలకు వివరించాలన్నారు. గతంలో టిడిపి పాలనలో జన్మభూమి కమిటీలకు నచ్చి వారికే పథకాలు అందించారని గుర్తుచేసారు. సంక్షేమ పథకాలు, అభివృదిధ కొనసాగాలన్నా, వలంటీర్, సచివాలయ వ్యవస్థలు ఉండాలన్నా సిఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలిస్న అవసరం ఉందని వివరించారు. తూర్పులో వైసిపి జెండా ఎగురవేసి 175 నియోజకవర్గాల్లో మొదటి అత్యధిక మెజార్టీని మనమే ఇవ్వాలని తూర్పు వైసిపి శ్రేణుల్లోచైతన్యం నింపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చంద్ర, వార్డు అధ్యక్షులు , జెసిఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు, డైరెక్టర్లు, చైర్మన్లు, మండల అధ్యక్షులు, మండల ఇన్‌చార్జ్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వారం రోజుల్లోగా తుపాకీలను స్వచ్ఛందంగా అప్పగించాలి

**వారం తర్వాత ఆయుధాలు కలిగి ఉంటే నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తాం : పాడేరు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి.నవీన్‌కుమార్**



పాడేరు, మార్చి13, ప్రభాతవార్త:

రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పాడేరు పాడేరు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి.నవీన్‌కుమార్ విజ్ఞాప్తి చేసారు. అలాగే శాంతి భద్రతలు పరిరక్షణలో భాగంగా ఎన్నికలు సందర్భంగా నిబంధనలకు వ్యతిరేకంగా లైసెన్సు లు లేని తుపాకీలు, లైసెన్స్ తుపాకీలను వాడటంగానీ కలిగి ఉండటం గానీ ఎన్నికల నియామవళి ప్రకారం నేరమని నవీన్‌కుమార్ స్పష్టం చేసారు. పాడేరు మండలం పరిధిలో ఎవరివద్ద అయినా ఎటువంటి నాటు తుపాకీలు ఉన్నా ఒక్క వారం రోజుల్లోగా పాడేరు పోలీస్ స్టేషన్ కు స్వచ్ఛంధగా అప్పగించాలని వారం తర్వాత అన్ని గ్రామాల్లో ప్రత్యేక బృందాలతో ఆయుధాలు తనిఖీలు నిర్వహిస్తామని ఆ తనికీల్లో ఆయుధాలు కలిగి ఉన్న ఎవరిపై నైనా నాన్‌బెయిల్‌బుల్ కేసు నమోదుచేసి అరెస్టు చేస్తామని ఇన్‌స్పెక్టర్ ఆప్ పోలీస్ డి.నవీన్‌కుమార్ హెచ్చరించారు. నిబంధనలకు వ్యకిరేకంగా ఆయుధాలుకలిగి ఉన్న వ్యక్తులు పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని ఆయన ఆదేశించారు.

## 6వ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

కశింకోట, మార్చి 13, ప్రభాతవార్త

మండలంలోని తేగాడ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాలకు ధరఖాస్తులు కోరడమైనదని ప్రిన్స్ పాల్ మారతా తిలకం తెలిపారు. ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేయాలన్నారు. మార్చి 21న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు తేగాడ మోడల్ పాఠశాలలో ప్రవేశ పరిక్ష నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## గుడివాడ అమర్‌కు స్వాగతం పలికిన దామా సుబ్బారావు

విశాఖసిటీ, మార్చి 13 ప్రభాతవార్త

వైసీపీ గాజువాక నియోజవర్గం సమన్వయకర్తగా నియమితై తొలిసారి నగరానికి వస్తున్నా మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. బుధవారం విజయవాడ నుండి విశాఖవిమానాశ్రయానికి మంత్రిగుడివాడ అమర్‌నాథ్ చేరుకున్నారు. ఈమేరకు ఎయిర్‌పోర్టులో గుడివాడను కలసిన దామా సుబ్బారావు శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

గురువారం, 14 మార్చి, 2024




## రానున్న ఎన్నికలకు సమర శంఖం పూరించిన ఆడారి ఆనంద్‌కుమార్



12లో

## గుడివాడ అమర్‌కు దామా సుబ్బారావు ఘన స్వాగతం



10లో

## నగర సుందరీకరణ పనులకు పోర్టు కట్టుబడి ఉంది



12లో

## వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

చింతకాయల అయ్యన్నపాత్రుడు



12లో

## టీడీపీకి రాజీనామా చేసిన పాశర్లప్రసాద్

విశాఖ పశ్చిమ టీడీపీ బలమైన నాయకుడిని కోల్పోయింది -కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయనున్న పాశర్ల -టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే గణబాబుకు ఎదురుదెబ్బ



12లో

## ఎంవీఆర్ కొంపముంచిన బిల్డప్..

రక్తి కట్టని బౌన్సర్ల భాగోతం -మూసుకుపోయిన అవకాశాలు



12లో

## స్టేడియంలో క్రికెటర్ల సందడి



12లో

ప్రాక్టీసు చేసిన ఢిల్లీ క్యాపిటల్ జట్టు సభ్యులు

## ఎన్నికల ప్రచారం ప్రారంభించిన శ్రీభరత్

ఇంటింటి ప్రచారంలో హారతులతో మహిళలు -సైకిల్ గుర్తుపై ఓటు వేయ్యాలని కోరిన నాయకులు



8లో

## నర్సీపట్నం నియోజకవర్గంలో ఖాళీ దిశగా వైఎస్సార్‌సీపీ

గొలుగొండ మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు



12లో

## వాడవాడలా అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట

18,19వ వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన : ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ



10లో

## అభివృద్ధికి నిదర్శనం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు వెల్లడి



12లో

## దక్షిణం వంశీకృష్ణకు, పెందుర్తి పంచకర్లకు జనసేన ఎమ్మెల్యే టిక్కెట్లు ఖరారు



12లో



## మంత్రి అమర్నాథ్‌కు ఘన స్వాగతం

భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు -ఎయిర్‌పోర్ట్ నుంచి ర్యాలీగా మింది చేరుకున్న మంత్రి అమర్నాథ్



12లో

సీఎం జగన్ నాయకత్వంలో

## అభివృద్ధి సంక్షేమం రెండూ కళ్లుగా సుపరిపాలన

423 పనులుగాను రూ.146కోట్ల వ్యయంతో శంకుస్థాపనలు -రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి



12లో



సీఎం క్యాంప్ కార్యాలయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అనకాపల్లి జిల్లా పెందుర్తి టీడీపీ నేత గండి రవికుమార్. టీడీపీ నేత ప్రసాదరావు. వైసీపీ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, వైఎస్సార్‌సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ భగవాన్ జయరామ్‌లు ఉన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

## భీమిలిలో అవంతితోనే అభివృద్ధి సాధ్యం..

భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి



12లో

## రూ.7కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆడారి



12లో



12లో

## విశాఖలో చిరుతపులి చర్మం అక్రమ రవాణా

నిఘా వేసిన డీఆర్ఐ అధికారులు -నలుగురు వ్యక్తులు అరెస్టు

## అభివృద్ధికి నిదర్శనం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి...

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

అభివృద్ధికి సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిదర్శనమని విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కె కె రాజు పేర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 46వ వార్డు పరిధి శాంతినగర్ కస్తూరి నగర్ తదితర కొండవాలు ప్రాంతాల్లో ఆరుకోట్ల 5లక్షల 65వేల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ది కె కె రాజు డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. అందులో శాంతినగర్ వద్దనున్న పురాతనకమిటీ హాల్ శిధిలావస్థకు చేరుకోవడంతో కోటి 98లక్షల వ్యయంతో తిరిగి నూతన భవన నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మౌలిక వసతులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని అందులో భాగంగటా డ్రైన్స్ అంగన్వాడీ సామాజిక బవనాలు భవన నిర్మాణాలు ఆధునికరణ పనులు వార్డుల వారీగా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించే వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లవేళాలా ఉండాలని ఆకాంక్షించారు. ఎల్లో మీడియా కథనాలపై నమ్మే స్థితిలో ప్రజలు లేరు అని ఆన్నారు. ఇటీవల కలంలో అభివృద్ధి పై దుష్ప్రచారం చేస్తున్న ఎల్లో మీడియా కథనాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కె కె రాజు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ ఉంటే ఎల్లో మీడియా దుష్ప్రచారం సహజమేనని అయితే అటువంటవి తప్పుడు ప్రచారాలపై ప్రజలు ఘాటుగానే స్పందిస్తున్నారని ఇప్పటికే ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డినే ఆదరిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో సేనాపతి అప్పారావు, బి గోవింద్ కె చిన్నా, ఎన్ కృష్ణ దూది నర్సింగ్ రావు, జీ అప్పారావు, యస్ రామరావు, కె రామారావు, ఈశ్వరరావు కె లావణ్య, నారాయణరెడ్డి అప్పలరెడ్డి బొట్ట రాజు కోదండ దేవి, విజయలక్ష్మీ సచివాలయం సిబ్బంది వాలంటీర్లు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసారధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండూ కళ్లుగా సుపరిపాలన

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్‌రెడ్డి నాయకత్వలో అభివృద్ధి సంక్షేమం రెండూ కళ్లుగా భావించి సుపరిపాలనలో భాగంగా వుడా చిల్డ్రన్ ఆరేనా ఫంక్షన్ హాల్‌లో రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి అధ్యక్షతన జీవీఎంసీ మేయర్ గొలగానిహరివెంకటకుమారి ఆధ్వర్యంలో శంకుస్థాపనలు జరిగాయి. జీవీఎంసీ వర్స్క్ 423 పునులుగాను 146కోట్ల వ్యయంతో శంకుస్థాపన ప్రోగ్రాంలో సందేశాన్ని అందించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ఈకార్యక్రమంలో భాగంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జగదాంబ నుంచి పాతపోస్ట్ ఆఫీస్ వరకు సుమారుగా 100కోట్లతో 60అడుగుల రోడ్డు విస్తరణ (60సంవత్సరాల నుంచి ప్రజల కళ) అదేవిధంగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవాలయానికి 15కోట్ల వ్యయంతో ఘాట్ రోడ్డు నిర్మాణం,14వ వార్డులలో సీసీ రోడ్డు డ్రైన్స్ కమ్యూనిటీ హాల్స్ ఎలక్ట్రికల్ యూజీడీ వాటర్ సప్లై పైప్ లైన్స్ బస్సు బే నిర్మాణాలు చేపట్టి పాత నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసమే యుపిహెచ్‌సీ

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త



జీవీఎంసీ 74వ వార్డు పరిసర ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి యూపీహెచ్చీలు ఎంత దోహదపడతాయని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఆ వార్డు కార్పొరేటర్ జిల్లాసోషల్ మీడియా కన్వీనరు తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో వార్డులో జరిగిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు అందులో ముందుగా దయాల్ నగర్ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన యూపీహెచ్సీని ప్రారంభించారు బుధవారం జరిగిన ఈ పాలమోత్స వానికి స్థానిక శాసన సభ్యులు నాగిరెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి యూపీహెచ్సీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని వారికోసం మెరుగైన సేవలను ఉచితంగా అందించేందుకు ప్రతి వార్డులో ఒక యూపీహెచ్సీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం వార్డు పరిధి సిద్దేశ్వరం నుంచి ఉడా కోలనిని కలిపే నూతన డబల్‌రోడ్డును ఎమ్మెల్యే నాగిరెడ్డిచేతుల మీదుగా ప్రారంభించారు. కార్పొరేటర్ వంశీరెడ్డి మాట్లాడు తూ సిద్దేశ్వరం నుంచి ఉడా కోలనికి వెళ్ళే ప్రాతంలో సరైన రోడ్డు లేక ప్రజలు పడేవారన్నారు ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ అన్ని సమస్యలు కూడా మన జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిందని చెప్పేరు. సుమారు 6కోట్ల రూపాయలతో ఈ నూతన డబల్ రోడ్డు నిర్మాణం తోపాటు 10వదకల యూపీహెచ్‌సీ హాస్పిటల్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యేలు గురు మూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య,పార్టీ నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి కార్పొరేటర్ భూపతి రాజు సుజాత, పల్లా చినతల్లి, యువశ్రీ,మద్ది శంకరరెడ్డి,రోజారాణి,ఇల్లపు ప్రసాద్, భూపతి రాజు,శ్రీనివాస రాజు,దర్మాల శ్రీనివాస్,దొడ్డి రమణ,మంత్రి శంకరనారాయణ, షాకత్ అలీ,గొండేశి మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలకు సమర శంఖం పూరించిన ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

రానున్న ఎన్నికలకు సమరశంఖం వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పూరించారు. రానున్న ఎన్నికలకు వైఎస్‌ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆయన సోదరి ఎలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ పిళ్ల రమకుమారితో కలిసి జ్ఞానాపురంలోని ఎర్నిమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గం పరిధి 40 వార్డు ఏకేసి కాలనీలోని ఇంన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు మహిళలు హారతులిచ్చి పూలదండలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయనకు మహిళలు హారతులిచ్చి పూలదండలు వేసే ఘన స్వాగతం పలికారు. మహిళలు స్థానిక ప్రజలు ఆయనకు నీరాజనాలు పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఒక అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపిస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తాను అని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు ఇన్ఛార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, పార్టీ సీనియర్ నాయకులు, ఆర్సిలు పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ ఆడారి ఆనంద్‌కుమార్ అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంవీఆర్ కొంపముంచిన బిల్డప్..

అనకాపల్లి, మార్చి 13, ప్రభాతవార్త

ప్రముఖ వ్యాపారవేత్త ఎంవీఆర్ రాజకీయ రంగ ప్రవేశం పై నీలి నీడలు ఇంకా తొలగిపోలేదు. ఒక్కో రాజకీయ పార్టీ తలుపులు మూసుకుపోతున్నా ఈయన మాత్రం తనకు ఇంకా అవకాశాలు ఉన్నాయంటూ భ్రమల్లో బ్రతికేస్తున్నారు. పాపం రాజకీయ రంగ ప్రవేశం కు పునాది వేసుకోవడానికి ఇప్పటివరకూ ఖర్చు చేశారు ఏదో ఒక పార్టీ సీటులో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తే కొంత ఉపయోగం ఉండేది. తనకు టిక్కెట్ రాకపోయినా పార్టీకి దక్కించుకున్నాగాని ఎంవీఆర్ చేసిన ఖర్చులో సగమైనా ఇచ్చి ఉండేవాడు ఇప్పుడు ఖర్చు సంగతి పక్కన పెడితే ఆయన భద్రత కోసం నియమించుకున్న బౌన్సర్ల ఖర్చు తడిసి మోపుడంత అయింది. వీరికి పెద్ద మొత్తంలో జీతాలు ఇచ్చి నియమించుకున్నారు. ఉదయం రాత్రి వరకూ కార్యాలయంలో కూర్చోవడం తప్ప మరో పని లేదు. తమను ఎంవీఆర్ ఎందుకు నియమించుకున్నారో వాళ్లకే అర్థం కాక బుర్రలు గోక్కుంటున్నారట పెద్ద పెద్ద సెలబ్రిటీలు సైతం ఇంతమంది బౌన్సర్లను నియమించుకోరు. అసలు ఈయన అందమంతే బౌన్సర్లు ను ఎందుకు ఏర్పాటు చేసుకున్నారు? దీనిపై కొన్ని విమర్శలు, సైటైర్లు వినిపిస్తున్నాయి అవి ఏమిటంటే అనకాపల్లి జిల్లా ప్రజలు బకరాల్లా కనిపించారు హంగూ ఆర్బాటం చూపించి వారిని ఆకర్షించేందుకు బౌన్సర్ల ను ఏర్పాటు చేసుకున్నారట, గ్రామాల్లో జరిగే ఫంక్షనుల కుటుకలాపాలకు బౌన్సర్ల మందను వెంటేసుకుని పోస్టూనిని పలావాలని వెళ్లడం ఈర అడుగులకు మించి పొడవున్న ఈ బౌన్సర్ల మధ్యలో ఎంవీఆర్ తాను దివి నుంచి భూమికి దిగివచ్చిన మహా పురుషునిలా ఫీల్ అవుతూ నడుస్తుంటే ఎంవీఆర్ జిందాబాద్ అంటూ అరుపులు కేకలతో సన్నివేశం మంచి రక్తి కట్టేది తనను అంతా ప్రజాప్రతినిధిగా గుర్తించేసేన్నట్లు మీడియాలో వచ్చే ఎంవీఆర్ వార్తలు చూసి రాజకీయ పార్టీల అధినేతలు తుళ్లిపడి ఈయనను ఇంకెప్పుడెనా ఎగరేసుకుపోతారేమో అని ఆత్రుత పడిపోయి టికెట్ ఇచ్చేస్తారన్నది ఎంవీఆర్ ఆలోచన కావచ్చు ఎందుకంటే రాజకీయంగా కావచ్చు వ్యాపార పరంగా చూసినా ఎంవీఆర్ కు శత్రువులు లేరు. అలాంటి రాయలసీమలో ఫ్యాక్షన్ నాయకులకే బౌన్సర్ల లేరు. మరి ఈయనకి ఎందుకు? కేవలం పొలిటికల్ బిల్డప్ కోసం మాత్రమే ఏర్పాటు చేసుకున్నారు. ఆ బిల్డప్ ఇప్పుడు ఆయన కొంపముంచింది. ఎందుకంటే ఈ బిల్డప్ చూసి ఇప్పుడు ఉన్న నాయకులు వీడు మన పార్టీలో వస్తే మనకు గుర్తింపు ఉండదని భావించారేమో ఎంవీఆర్ మాకొద్దు అంటూ పెద్ద నాయకులకు ఖరాఖండిగా చెప్పేసారు. ఇప్పుడు ఆ అన్ని రాజకీయ పార్టీల తలుపులు మూసుకుపోయాయి ఏదైనా అతి పనికిరాదనే విషయం ఇప్పటికైనా ఎంవీఆర్ కు బోధపడిందో..? లేదో మరి...

## 7కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన పనులను ప్రారంభించిన ఆడారి

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

బుధవారం సాయంత్రం డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ వార్డు అధ్యక్షులు జియాని మారుతి ఆధ్వర్యంలో 52వ వార్డు పరిధిలోని పాత కరాస కొత్త కరాస గోర్ల నగర్ ప్రాంతంల్లోని 7కోట్ల రూపాయలతోఅభివృద్ధి చేసిన రహదారులు కాలువలు డ్రైనేజీలు కల్వర్టులు ను వైఎస్‌ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మరల వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటేనే మన సంక్షేమ పథకాలు కొనసాగుతాయని మన భవిష్యత్తు బాగుంటుందని ఆయన ప్రజలకు తెలియజేశారు. నియోజకవర్గంలో మిగిలి ఉన్న పనులను కూడా త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని ఆయన ప్రజలను స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ అల్లా కృష్ణ జియ్యాని విజయ్ వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భీమిలిలో అవంతితోనే అభివృద్ధి సాధ్యం...

విశాఖపట్నం, మార్చి 13,ప్రభాతవార్త

జీవీఎంసీ 3వ వార్డు 6వ వార్డు పరిధిలో 2కోటి 89లక్షలు రూపాయలు జీవీఎంసీ సాదారణ నిధులతో పలు అభివృద్ధి పనులకు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమంకి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి జీవీఎంసీ వైసీపీశ్రేణులు కార్యకర్తలు సాదర స్వాగతం పలకడం జరిగింది. ఈకార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కత్తి మీద సాము లాంటి ఇదే భీమిలిలో ప్రజలు నన్ను రెండు మార్లు అషామాషిగా గెలిపించలదేని నిరంతరం ప్రజలు మధ్య ఉండ వారికి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకితం భావంతో పనిచేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేసారని ఎలక్షన్ మద్దతు పలకడం చేసారని ఎలక్షన్ ముందు మాటలు చెప్పి తరువాత కనపడకుండా ఉండటం నాకు రాదని చేతలతో ప్రజలకు మంచి సేవలు అందించడం నాకు తెలిసిన పాలన అని చాలమంది భీమిలిలో అభివృద్ధి ఎక్కడ అని సోషల్ మీడియాలో ఏవేవో ప్రచారాలు చేస్తూ ఉంటారు. వారందరకి నేను చేప్పేది ఒకటే అభివృద్ధి అనేది వాట్సప్ గ్రూపుల్లో సోషల్ మీడియా లోనే మీ లేనిపోని ఆరోపణలులోను కనపడదు ఒకసారి గ్రామాల్లో వార్డుల్లో వెళ్లి చూస్తే కనపడుతుందని ఇదే భీమిలి నియోజకవర్గంలో గత ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న దీర్ఘకాలిక సమస్యలును చాలా వరకూ పరిష్కారం చేయడం జరిగిందిఇ. అని ఈ 5ఏళ్ళలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోడ్పాటుతో 2, 500కోట్లు సంక్షేమం అభివృద్ధి పథంలో నడపడం రాజకీయ చరిత్రలో ఇదే ప్రపదమం అని జీవీఎంసీ మధురవాడ జోన్‌లో పార్కులు నిర్మాణం అలాగే పార్కులు అభివృద్ధి చేయడం జరిగింది అని గడప గడపలో గుర్తించిన సమస్యలు పరిష్కారం చేయడం జరిగింది అని మాయ మాటలతో కోటలు కట్టడం మాకు రాదు చేతులతో చేసి చూపించడమే మాకు తెలిసిన పాలన అని ఎలక్షన్‌కి ముందు ఏదైతే మాటిచ్చానో అదే మాట ప్రకారం అంచె అంచెలుగా భీమిలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని గతంలో రెండు సార్లు ఇదే భీమిలిలో నన్ను గెలిపించారని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా గెలిపించాలని కోరుతూ ఈకార్యక్రమంలో ప్రభుత్వం అధికారులు జీవీఎంసీ వైసీపీశ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్‌లు గృహసారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాధ్‌కు అఖండ స్వాగతం

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం సమన్వయకర్తగా నియమితులై తొలిసారిగా విశాఖపట్నం వచ్చిన రాష్ట్రపరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాధ్ విశాఖ ఎయిర్‌పోరుటలో అఖండ స్వాగతం లభించింది. అనకాపల్లి, గాజువాక, విశాఖపట్నం తతదితర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి అమర్నాధ్‌ను పూలదండలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులు, 68వ వార్డు వైసిపి ఇన్‌చార్జి గుడివాడ లతీష్ నేతృతంలో ఎయిర్‌పోర్టు నుంచి మంత్రి అమర్నాధ్‌ను ఊరేగింపుగా మిందికి తీసుకువచ్చారు. అక్కడి నుంచి పాదయాత్రగా మంత్రి అమర్నాధ్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతోకలిసి మింది క్యాంప్ కార్యాలం చేరుకున్నారు. అక్కడ కూడా పార్టీ నాయకులు కార్యకర్తలు మింది ప్రజలు వచ్చి అమర్నాధ్‌ను ఘనంగా సత్కరించారు. గాజువాకలో అమర్నాథ్ విజయంకోసం తామంతా కష్టించి పనిచేస్తామని భరోసా ఇచ్చారు. అమర్నాథ్‌ను గాజువాక నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించడంతో ఈ నియోజవర్గంలోని వైసిపి శ్రేణులు జోష్‌తో కనిపించాయి.

### మంత్రి అమర్నాథ్ ఇంట సంబరాలు...

ఎయిర్‌పోర్టు నుంచి మింది గ్రామానికిచేరుకున్న అమర్నాథ్ నేరుగా రామాలయానికి వెళ్ళి ్రత్యేక పూజలునిర్వహజంచారు. అనంతరం ఇంటికి చేరుకున్న అమర్నాథ్‌కు కుటుంబ సభ్యులుహారతులు ఇచ్చి దీవించారు. మింది చేరుకున్న మంత్రి అమర్నాథ్ స్థానిక హైస్కూల్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖరరెడ్డి, గుడివాడ గురునాధరావు విగ్రహాకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత గుడివాడ అప్పన్న దంపతుల విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి మంత్రి అమర్నాథ్ నివాళులర్పించారు. అనంతరం మంత్రి అమర్‌నాధ్ మాట్లాడుతూ తనను గాజువక నియోజకవర్గం సమన్వయక్తగా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి పెందుర్తి నియోజకవర్గంలో గాజువాక నియోజకవర్గం గాజువాక కూడా ఒక బాగం అని 1978లో తన తాత మొట్టమొదటి ఎమ్మెల్యేగా పనిచేశారని, 1989లో మా తండ్రి గురునాధరావు ఎమ్మెల్యేలగా గెలుపొందారని, గాజువాక గడ్డమద పుట్టిన తాను ప్రజల ఆశీస్సులు తీసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అమర్నాథ్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయనని చెప్పారు. గాజువాక నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నీ తనకు తెల్సునని, వాటిలో కొన్నింటికి ఇప్పటికే తమ ప్రభుత్వం పరిష్కారం చూపించిందని అమర్నాధ్ తెలియచేసారు. గాజువాక నియోజకవర్గంలోని త్రిపల నాగిరెడ్డి, ఉరుకుటి చందు మద్దతు తీసుకుని ఎన్నికల బరిలోకి వెళ్తామని అమర్నాథ్ చెప్పారు. గాజువాక నియోజకవర్గంలో ఉరుకులే, తిప్పల, గుడివాడ కుటుంబాలు రాజకీయంగా ఎదిగాయని ఆయన చెప్పారు. పార్టీలో సీనియర్లను తను గౌరవిస్తానని అమర్నాత్ ఎవరితోను విభేధించాలని స్పష్టం చేసారు.

### స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వైసిపి పూర్తి వ్యతిరేకం...

ఇదిలా ఉండగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ పై విలేకరులు అడిగినప్రశ్నకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెబుతూ సీటల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తు వైసిపి ఆందోళన చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఈ ఎన్నికల్లో రాజకీయ లబ్దిపొందాలన్నా ఉద్దేశ్యంతో ప్రతిపక్షాలు స్టీల్‌ప్లాంట్ అంశానిన వైసిపి మీద నెట్టాలని చూస్తున్నాయని, స్టీల్‌ప్లాంట్‌ని ప్రైవేటీకరించాలని ప్రతిపాదించిన బిజెపితో జగకట్టిన టిడిపి, జనసేన నాయకులు ఇప్పుడ్పుజలకు ఏం సమధానం చెప్తారని అమర్నాథ్‌ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ అంశంలో తెరచాటు దొంగలు ఉన్నారని, ముసలికన్నీరు కారుస్తునన ఇటువంటివారిని ప్రజల గమనించాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తిచేసారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గాజువాక వచ్చినపుపడు నియోజకవ్గంలోఉన్న సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేస్తారని అమర్నాథ్ తెలిపారు. గాజువాక నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు అందరూ తనతో కలిసి వస్తారని అమర్నాథ్ ఆశాభావం వ్యక్తంచేసారు. మంత్రికి ఆహ్వానం పలికేందుకు వచ్చిన వారిలో వైసిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ రపసాద్, మలసాల కిషోర్, మల్లబుల్లిబాబు, రాష్ట్రఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటి ఛైర్మన్ దిలీప్‌కుమార్, అనకాపలి వైసిపి పట్టణ అధ్యక్షుడు జానకీరామరాజు, జాజుల రమేష్, ఎంపిపి లక్ష్మి గున్నయ్య నాయుడు, ఎంపిపి గొర్లె సూరిబబు, ట్రస్టుబోర్డు ఛైర్మన్లు మురళీకృష్ణ కెఎం నాయుడు,పెద్దిశెట్టి గోవిందు,ఎరుబండి సత్యనారాయణ, గొల్లవిల్లిశ్రీని వాసరావు, బోని శివరామకృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలుఅడ్డాల కృపాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణం వంశీకృష్ణకు, పెందుర్తి పంచకర్లకు జనసేన ఎమ్మెల్యే టిక్కెట్లు ఖరారు

విశాఖసిటీ, మార్చి 13 ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలలో గెలుపు గుర్రాలను భరిలో దింపాలనే యోచనలో ఉన్నాయి. ఈమేరకు అధికార పార్టీని గద్దెదింపే యోచనలో టీడీపీ, జనసేన, బీజేపీ ఒకే తాటిపైకి వచ్చాయి. మూడు పార్టీలు పొత్తులో భాగంగా వారివారి పార్టీల అభ్యర్థులను భరిలో దింపే యోచనలో ఉన్నారు. బుధవారం వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల, సుందరపు విజయ్‌కుమార్ తదితరులను విజయవాడ జనసేన పార్టీ కార్యాలయంకు రావాలని ఆహ్వానం అందించారు. విశాఖ దక్షిణంకు ఎమ్మెల్సీ వంశీకృష్ణశ్రీనివాస్‌ను, పెందుర్తి నియోజవర్గానికి పంచకర్ల రమేష్‌బాబుకు ఎమ్మెల్యే అభ్యర్థులగా అవకాశం కల్పిస్తూన్నట్లు పార్టీ వర్గాలు తెలిపారు.

## టీడీపీకి రాజీనామా చేసిన పాశర్లప్రసాద్

విశాఖసిటీ, మార్చి 13 ప్రభాతవార్త

సీనియర్ నాయకుడు పాశర్లప్రసాద్ టీడీపీకి రాజీమాచేశారు. ఆయన మంగళవారం పీసీసీ అధ్యక్షురాలు షర్మిలను విశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు గొంపగోవింద్‌తో పాటు కుటుంబసమేతంగా పాశర్ల కలిసారు. గతంలో ఆయన అడివివరం మాజీ సర్పంచ్‌గా సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా ఆయన పనిచేశారు. తెలుగుదేశం పార్టీ తొలి నుండి ఆయన శక్తి వంచనలేకుండా పార్టీ అభివృద్ధి కోసం పనిచేశారు పార్టీ అధికారంలో లేని సమయంలో ప్రతిపక్ష పార్టీలు తమను ఎంత ఇబ్బందిపాలు చేసినా ఎదురునిలిచి సింహాచలం ఏరియాతోపాటు భీమిలీ నియోజవర్గం, పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికోసం పనిచేశారు. పార్టీ కార్యకర్తలకు తాను ఉన్నానని భరోసా ఇస్తూ వారు మనోధైర్యం నింపుతూ పార్టీని ఎవరూ వీడకుండా కాపాడుకొని వచ్చారు. చంద్రబాబు అరెస్టు సమయంలో కూడా ప్రతీ రోజు ఎన్‌టీఆర్ భవన్ వద్ద అనేక రకాల నిరసనలు చేయటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సింహాచలం పంచగ్రామాలు ప్రజలకు తాను ఉన్నానని మనోధైర్యం ఇవ్వడంతోపాటు ఎవరికీ ఎటువంటి కష్టం వచ్చినా ఆయన ఆక్కకు వెళ్ళి వాళ్ళ కష్టాలలో పాలుపంచుకుంటూ ఉంటారు. దీంతో అక్కడి ప్రజలు పాశర్ల ఏమిచెప్పితే అంత అనే స్థితికి తీసుకొని వచ్చారు. సింహాచలం దేవస్థానంలో కూడా ప్రభుత్వం ఛైర్మన్ మార్పు చేసిన తరువాత పాశర్ల వాటిని వ్యతిరేఖించి ఎదురుతిరిగి నిలబడిన మహా వ్యక్తి తిరిగిఅశోక్‌గజపతి రాజును ఛైర్మన్ చేయటంలో కీలక పాత్ర పోషించారు. అటువంటి వ్యక్తి టీడీపీకి రాజీనామా చేయడంతో పార్టీ పశ్చిమ నియోజకవర్గంలో కొంత బలాన్ని కోల్పోయిందని చెప్పుకోవచ్చు.రానున్న సార్వత్రిక ఎన్నికలు మరెంత కీలకంగా మారాయి నువ్వానీనా అంటూ నవబోతున్నా ఎమ్మెల్యే ఎన్నికలల్లో రాజకీయ పార్టీలు చూసిచూసి అడుగులు వేయవలసిన సమయంలో టీడీపీ పార్టీలో కొంతమంది నాయకుల వలన హైకమాండ్ కొంత తప్పులు చేస్తుందని చెప్పకతప్పదని అక్కడ నియోజవర్గ నాయకులు అనుకుంటున్నారు. ఎన్నో ఎళ్లుగా పార్టీ సూచనలు శిరోధార్యంగా భావించి పనిచేసిన నాయకులను వదులుకోకూడదని అనుకుంటున్నారు.

## విశాఖలో చిరుతపులి చర్మం అక్రమ రవాణా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

చిరుతపులి చర్మాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాకు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డిఆర్ఐ) చెక్ పెట్టింది. నిఘా వేసి నలుగురిని అరెస్ట్ చేసింది. ఈ మేరకు విశాఖపట్నం జిల్లా అటవీ అధికారి అనంత్ శంకర్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. చిరుతపులి చర్మాన్ని అక్రమణగీ రవాణా చేస్తున్నట్టు డిఆర్ఐ అధికారులు సమాచారం అందింది. దీంతో నిఘా వేయగా మంగళవారం ఓ హోటల్ వద్ద నలుగురు అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టుకున్నారు. అనంతరం విచారించి తనిఖీలు చేయగా గోళ్లు, మీసాలు చెక్కుచెదరకుండా చిరుతపులి చర్మాన్ని గుర్తించారు. వారి నుండి చిరుతపులి చర్మంతో పాటుగా రెండు వాహనాలు, మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి, వన్యప్రాణి (రక్షణ) చట్టం, 1972 నిబంధనల ప్రకారం స్థానిక మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. అరెస్టయిన వారిలో ఇద్దరు వ్యక్తులు ఒడిశా నుండి చిరుతపులి చర్మంతో విశాఖపట్నంకు వచ్చి కొనుగోలుదారులను కనుగొని, చివరికి డిఆర్ఎస్ఐ అధికారులకు పట్టుబడ్డారు. ఒడిశాలో మూడు, నాలుగు నెలల క్రితంచిరుతపులిని వేటాడగా, స్వాధీనం చేసుకున్న చర్మం కొలతలను పరిశీలిస్తే, చిరుతపులి పెద్దది అని ఊహించబడిందనీ జిల్లా అటవీ అధికారి అనంత్ శంకర్ పేర్కొన్నారు. దీనిపై అటవీ శాఖ తదుపరి విచారణ పురోగతిలో ఉందని పేర్కొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు లైన్ క్లియర్

### నిధుల కేటాయింపు చేస్తూ ఒకట్రెండు రోజుల్లో జీవో -ఎన్నికల కోడ్‌తో ఇళ్ల స్థలాల ప్రక్రియకు సంబందం లేదు -ఐ అండ్ పీ ఆర్ రాష్ట్ర కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి

విశాఖపట్నం, మార్చి13, ప్రభాతవార్త



జర్నలిస్టులు ఇళ్ల స్థలాల ప్రక్రియకు లైన్ క్లియర్ అయ్యిందనీ.. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం స్థలాలకు నిధులు కేటాయిస్తూ ఆర్థిక శాఖ ఒక రెండు రోజుల్లో జీవో జారీ చేయనుందని ఐ అండ్ పీ ఆర్ రాష్ట్ర కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధి బృందానికి తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బి.రవికాంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పిఏ రావులు బుధవారం ఉదయం ఆయనకు వినతిపత్రం అందజేశారు. జిల్లాల వారీగా ప్రభుత్వ స్థలాలు గుర్తించిన చోట కేటాయింపును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌లకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ఎన్నికల కోడ్‌తో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియకు సంబంధం లేదనీ ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థలాల కేటాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లాల కలెక్టర్లుకు, అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు స్పష్టమైన మార్గ నిర్ధేశాలను సీఎం జగన్ సూచించారని చెప్పారు. ఈ మేరకు నిధుల కేటాయింపు చేస్తూ ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారని తెలిపారు. ఇప్పటికే జిల్లాల వారీగా నియమించిన కమిటీలు స్థలాలను గుర్తించడం జరిగిందని, అందులో ప్రభుత్వ స్థలాలకు నిర్ణీత ధర నిర్ణయించి స్థలాలను అభివృద్ధి చేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఎన్నికల కోడ్ వస్తే ఇళ్ల స్థలాల ప్రక్రియ ఆగిపోతుందని చాలామందిలో అపోహలు ఉన్నాయని ఇప్పటికే క్యాబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఎన్నికల కోడ్‌తో ఈ ప్రక్రియకు సంబంధం లేదని స్పష్టం చేశారు.

## స్టేడియంలో ఆటగాళ్ల సందడి...

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

విశాఖపట్నం పీఎం పాలెంలోని డా.వైఎస్సార్ ఏసీఏ- వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో బుధవారం సాయంత్రం ఆటగాళ్ల సందడి నెలకొంది. ఢిల్లీ క్యాపిటల్ జట్టు సభ్యులు రిషబ్‌పంత్, రిక్కీభుయ్, ఇషాంత్‌శర్మ, ఖలీల్ అహ్మద్ తదతరులు ప్రాక్టీసు చేశారు. ఐపీఎల్ మ్యాచ్‌లో భాగంగా ఈ నెల 31న ఢిల్లీ క్యాపిటల్స్- చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి. అదేవిధంగా ఏప్రిల్ 3వ తేదీ ఢిల్లీ క్యాపిటల్స్-కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్లు ఆడనున్నారు.

## నర్సీపట్నం నియోజకవర్గంలో ఖాళీ దిశగా వైఎస్సార్సీపీ

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

గొలుగొండ ఎస్సీ కాలనీ, గొలుగొండ పంచాయితీలో వైఎస్సార్సీపీ నుంచి 150 మంది, 1 వార్డు మెంబర్ సరమండ శివకుమారి, 10వ వార్డు మెంబర్ రాయపురెడ్డి వాసు (శ్రీరామపురం), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

## నగర సుందరీకరణకు పోర్టు కట్టుబడి ఉంది..

విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టుతో పాటు విశాఖపట్నం నగర అభివృద్ధి, సుందరీకరణకు విశాఖపట్నం పోర్టు కట్టుబడి ఉంది. విశాఖపట్నం పోర్టు అథారిటీ స్థానిక అధికార యంత్రాంగంతో కలిసి నగరాభివద్ధికి ముఖ్యంగా రోడ్లు, ఫుట్‌పాత్‌లు, డివైడర్లు వంటి వాటిని అభివృద్ధికి కృషి చేస్తోంది. పచ్చదనాన్ని అభివృద్ధి చేయడంతో పాటు రాత్రి వేళల్లో వెలుగును ఇచ్చే విధంగా లైటింగ్ స్ట్రిప్ లను ఏర్పాటు చేస్తోంది. ఈ కోవలోనే విశాఖపట్నం పోర్టు సుమారు రూ.30 లక్షలతో ఏర్పాటు చేసిన గేట్ వే ఆఫ్ వైజాగ్ పోర్టును బుధవారం ఛైర్‌పర్సన్ డా.ఎం.అంగముత్తు, ఐఏఎస్ కాన్వెంట్ కూడలి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్టు ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ విశాఖ నగరం అన్ని విభాగాల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని కితాబునిచ్చారు. పోర్టు అభివృద్ధిలో భాగస్వాములైన స్థానిక అధికార యంత్రాంగం, సిటి పోలీస్‌లను ఛైర్‌పర్సన్ ప్రశంసించారు. పోర్టు రోడ్లు నగరంతో అనుసంధానమయ్యే ప్రదేశాలలో పచ్చదనాన్ని అభివృద్ధి చేయడంతో పాటు విద్యుదీకరణ పనులను చేపడుతున్నట్లు ఛైర్‌పర్సన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జివిఎంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ, ఐఏఎస్ మాట్లాడుతూ నగరాభివృద్ధిలో పోర్టు చేస్తున్న కృషిని ప్రశంసించారు. బిటి రోడ్ల నిర్మాణం, పోర్టు ఉత్తర, పశ్చిమ ప్రాంతంలో విద్యుత్ వెలుగులు ప్రసరించే విధంగా ఎల్ఈడీ స్ట్రిప్‌లను ఏర్పాటు చేయడంపై ఆయన పోర్టు యాజమాన్యాన్ని అభినందించారు. పోర్టు చేపడుతున్న పచ్చదనం, సుందరీకరణ పనులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిటి పోలీస్ కమీషనర్ ఏ.రవిశంకర్, ఐపిఎస్, దుర్గేష్‌కుమార్ దూబె, ఐఆర్‌టిఎస్, పిఎస్ఎల్.స్వామి, చీఫ్ విజిలెన్స్ అధికారి, విపిఏ, పోర్టు విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్నికలు, సైబర్ నేరాలపై అవగాహన

ఎస్.రాయవరం, మార్చి 13, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో గ్రామస్తులు తగాదాల జోలికి వెళ్లకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా వ్యవహారించాలని ఎస్.రాయవరం ఎస్ఐ విభూషణ రావు తెలిపారు. బుధవారం సాయంత్రం మండలంలోని కొరుప్రోలు గ్రామంలో గల సచివాలయం వద్ద గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీల నాయకులు కానీ, కార్యకర్తలు కానీ, గ్రామస్తులను, ఓటర్లను మభ్యపెట్టడానికి చుస్తే చర్యలు తీసుకుంటామని, రాజ్యాంగం కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, కాబట్టి ఎన్నికల వేళ గ్రామంలో ఎటువంటి గొడవలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని, ఎన్నికల సమయాల్లో తగవుపడి కేసులు నమోదు చేయించుకుని కోర్టులు చుట్టూ తిరగడంకన్నా, ఎన్నికలు సజావుగా సాగేలా ప్రవర్తించడం మంచిదని, ఎన్నికల సమయాల్లో తగవు పడినవారిపై బైండొవర్ కేసులు నమోదు చేస్తామని అయన హెచ్చరించారు. టెక్నాలజీతో పాటుగా నేరాలు పెరుగుతున్నాయని ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని కొత్త నెంబర్ల నుండి వచ్చే ఫోన్లు, మెసేజులు పట్ల జాగ్రత్త వహించాలని, మన ఫోన్‌కి వచ్చే ఆన్లైన్ లింకులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, నగదు, బ్యాంకు లావాదేవీలు సంబందించిన విషయాలను అపరిచితవ్యక్తులతో పంచుకోరాదని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోరా రామారావు, యరమాటి రమేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజీవ్‌నగర్ కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

నక్కపల్లి, మార్చి13, ప్రభాతవార్త



నక్కపల్లి గ్రామంలో శంఖారావం పేరుతో రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు తెలుగు దేశం, జనసేన, బిజెపి, పార్టీ శాసనసభ ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నక్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు నాయకత్వంలో బుధవారం రెండవ దఫా రాజీవ్ నగర్ కాలనీలో సూపర్ సిక్స్ పథ కాలతో ప్రజల్లోకి తీసుకెళ్లి మహిళలకు వివరించి ప్రసారం నిర్వహించారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మీసాల ఉమామహేశ్వరరావు, పెద్దిరెడ్డి రమేష్, కొప్పిశెట్టి వీరబాబు, అల్లాడ తాతారావు, అల్లాడ రాము, సన్యాసిరావు, నడిగట్ల రమణ, కొల్నాటి నూకరాజు, కోల్నాటి నాగమణి, సక్కుర అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం..

నర్సీపట్నం, మార్చి 13, ప్రభాతవార్త

వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. బుధవారం సాయంత్రం నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామంలో శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో కుంటుపడిందని, కనీసం గుంతలు పూడ్చలేని దుస్థితి ఉందవి. విమర్శించారు. జగన్ ఒక 420 అని, ఇది నేను చెబుతున్న మాట కాదని, గూగుల్‌లో ఎవరు ఏపి 420 అని కొడితే జగన్ పేరు వస్తుందన్నారు. మద్యం దుకాణాలను తాకట్టుపెట్టారన్నారు. రైల్వేజోన్, ప్రత్యేక హోదా తీసుకువస్తానని ఎన్నికల సమయంలలో చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాటలో పయనించాలంటే టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. గత తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు నేను చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం దర్మసాగరం గ్రామంలో నిర్వహించిన శంఖారావం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధికారంలో మీ పిల్లల భవిష్యత్తు బాగుండా లంటే తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటములను రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. 2019వ సంవత్సరంలో నిరుద్యోగులను ఉద్యోగులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని, సిపిఎస్ రద్దు చేస్తానని, నేను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు అమలు చేస్తానని మోసం చేశారని, ప్రతి నెల జనవరి నెలలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చి ఒక సంవత్సరంలో కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. మేము అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని అన్నారు. అలాగే గుమ్మడి కొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొత్స రాంబాబు, మరో 14 మంది కలిసి వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుకల రమణమ్మ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర, మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొప్పలవెలమకు విజయనగరం ఎంపి టికెట్ ఇవ్వాలి

బొబ్బిలి:మార్చి13ప్రభాతవార్త



విజయనగరం , అనకాపల్లిలో ఎక్కవ శాతం కొప్పలి వెలమలు ఉన్న ప్రాంతాలకు రాజకీయ టికెట్లు ఇస్తే మీము గెలుపుకు మావంతు కృషిచేస్తామని అంధ్రప్రదేశ్ కొప్పలవెలమ సంక్షేమ సంఘం అద్యక్షులు బొమ్మినేని తిరుపతి నాయుడు తెలియజేసారు.బుదవారం స్థానిక సూర్యరెసీడెన్సీలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు.ఈసందర్బంగావారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్నికొప్పలవెలమ సంఘెమ సంఘాలు కొప్పలవెలమ కులం నాయకులు గుర్తించి విజయనగరం ,అనకాపల్లికి ఎంపి టికెట్లు ఇచ్చి గెలిపించుకొవాలని అన్నారు. గతంలో రాష్ట్రలో మాకులస్తులు అన్ని ప్రాంతాలకు ప్రాతినిద్యం వహించేవారు. ప్రస్తుం మాకులంను ప్రక్కన పెట్టి అన్నికులాకు ప్రాధాన్యత కల్పించడంపై కొప్పలవెలమ నాయకులు కనెన్నర్ర చేయక తప్పదని అన్నారు. కొప్పలవెలమకు ప్రాధాన్యత ఇవ్వానినాడు ఇక్కడ రాజకీయ పార్టీలకు మేము సహకరించడానికి ససేమిరా అంటున్నారని వారు తెలియజేసారు. మరిశర్లఅన్నంనాయుడు,పెందింటి ముకుందరావు,చుక్క బాస్కరరావు,గౌరవసలహాదారు మరిశర్ల కృష్ణమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు వద్ద బోరుబావులకు శంకుస్థాపన

శృంగవరపుకోట, మార్చి 13 ప్రభాతవార్త



మండలంలోని తిమిడి గ్రామంలో అభయాంజనేయ స్వామి పొల్లమ్మతల్లి దేవాలయాలు వద్ద ఒక్కొక్క బోరుబావి లక్ష రూపాయల అంచనా విలువతో చేపట్టబోయే మంచినీరు బోరుబావుల నిర్మానానికి సంబంధించి ఎస్.కోట వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి బుధవారం శంకుస్థాపనం చేశారు. అలాగే గ్రామ శివారు శ్మశాన వాటికలు వెళ్ళే రెండు లక్షలతో నిర్మాణం చేపట్టబోయే సీసీరోడ్డు నిర్మాణానికి సంబందించి ఎంపిపి సోమేశ్వరరావు వైస్ ఎంపిపి శంకుస్థాపన చేశారు. ఎస్.కోట పంచాయతీ పరిధిలో సీసీ రోడ్లు, సిసి కాలువ నిర్మాణాలకు సంబందించి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒబ్బిన త్రినాధమ్మ, వైస్ సర్పంచ్ నాయుడు నాయకులు కె.వెంకటరావు, వి.గోవింద, వార్డు మెంబర్లు కాటమయ్య, అర్జున, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షా కిట్లు పంపిణీ

గుర్ల, మార్చి 13 ప్రభాతవార్త



మండలంలోని పదోతరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు అందరికీ దీరా సంస్థ సత్యా విద్యాసంస్థ సమకూర్చిన ఎగ్జామినేషన్ స్వాడ్ జామిట్రి బాక్సులు, పెన్‌లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషనర్ చైర్మన్ కేసలి అప్పారావు, సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర మజ్జి శశిభూషణ్‌రావు చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. మండల పరిధిలో గల అన్ని ఉన్నత పాఠశాలలకు, కేజీబీవీ కేంద్రం విద్యార్థులకు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు, శశిభూసనరావు మాట్లాడుతూ దీర సంస్థ స్థాపించిన దగ్గర నుంచి వ్యవస్థాపక అధ్యక్షుడు బొత్స సందీప్‌బాబు ఆధ్వర్యంలో విజయనగరం జిల్లాలోని విద్యార్థులు చదువు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం అనేక సామాజిక కార్యక్రమాలు స్వచ్చందంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్‌లో కూడా వారి చదువుకు, ఆరోగ్య విషయాలు సంబందించి అనేక కార్యక్రమాలను డాక్టర్ సందీప్‌బాబు ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబంలో జన్మించి చదువుకు దూరమవుతున్న విద్యార్థులకు ఎళ్లవేళలా దీర సంస్థ ద్వారా సహాయ సహకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి భాను ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది, సీతం ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది దీర సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాధపురంలో ప్రజల భవిష్యత్‌కు బాబుష్యూరిటీ

పాచిపెంట, మార్చి 13 ప్రభాతవార్త



గ్రామానికి వచ్చిన దేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణికి మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్‌కు మహిళలు,. యువత వచ్చి పూఐలవర్షం కురిపించి హారతలులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశ్వనాథపురం గ్రామంలో దేశంపార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రజల భవిష్య త్‌కు బాబు గ్యారంటీ అని చెబుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే అధికారంలోకి మళ్ళీ తెలుగుదేశం పార్టీ రావాలని చంద్రబాబునాయుడు సీఎం చేయాల్సిన బాద్యత మీపై ఉందని ప్రతి ఒక్కరూ దేశంపార్టీకి ఓటేయాలని ఓటర్ని అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నున్న చంద్రబాబునాయుడు మీ ముందుకు పంపించడం జరిగింది ఒక్క అవకాశం ఇచ్చి, పార్టీల అతీతంగా సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి నాకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు ముఖి సూర్యనారాయణ, పిన్నింటి ఈశ్వరరావు, గొర్లె నాయుడు, గొర్లె కృష్ణంనాయుడు, బ్రాహ్మన్న, కొత్తల పోలినాయుడు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థతో గ్రామాల అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి.

వేపాడ, మార్చి 13 ప్రభాతవార్త



గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతా యన్న ఆశయంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి సచివాలయం కేంద్రంలో సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వల్నెస్ కేంద్రాలను, కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించారని వీటి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన వేపాడలో రైతుభరోసా కేంద్రం భవనం, వల్లంపూడి గ్రామంలో రైతుభరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ భవనాలు, బల్లంకి గ్రామంలో గ్రామ సచివాలయం రైతుభరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ భవనాలు, కుమ్మపల్లి గ్రామంలో సచివాలయం రైతుభరోసా కేంద్రం భవనాలు, సోంపురంలో గ్రామంలో నూతన సచివాలయం భవనాలను ఎమ్మెల్యే కడుబండి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి ప్రభుత్వం వచ్చిన తరువాత అవినీతి రహిత పాలనా ప్రజలకు అందిస్తున్నామని, సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం పల్లె ప్రజలకు అందించాలనే సంకల్పంతో జగనన్న సచివాలయ వ్యవస్థను స్థాపించారన్నారు. పేదలందరికీ ఆరోగ్య భరోసా కల్పించడానిఇ గ్రామాల పట్టణాలలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా విలేజ్ హెల్త్ క్లినిక్ వైద్య శిబిరాలు ప్రవేశ పెట్టారని కొనియాడారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాంగుటుందని జగనన్న నమ్మారు కాబట్టి ప్రతి ఒక్క రైతు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో అన్నదాతలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ రైతు భరోసా కేంద్రాలను ఏరపటు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, ఎఎంసి చైర్మన్ మూకల కస్తూరి, జడ్పీటీసీ శానపతి అప్పలనాయుడు, ఎంపిపి దొగ్గ సంత్యవంతుడు, మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగన్నాథం, మండల జెసిఎస్ ఇన్‌చార్జి బోజంకి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్ రీజనల్ కాన్ఫరెన్స్

గజపతినగరం, మార్చి 13 ప్రభాతవార్త



స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెల్లాన కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి లయన్స్ రీజనల్ కాన్ఫరెన్స్ ఘనంగా చేపట్టారు. లయన్స్ బెల్లాన్ లక్ష్మి నరేంద్ర ఆధ్వర్యంలో అట్టహాస్టంగా రీజియన్ 4 వేడుక జరిగింది. ఈ సందర్భంగా రీజనల్ చైర్‌పర్సన్, పస్ట్‌డిస్ట్రిక్ట్ గవర్నర్ సన్మాన కార్యక్రమాలు, అవార్డుల ప్రదానోత్సవం వేడుకగా నిర్వహించారు. మాజీ పి.డి.జి లయన్ స్వర్గీయ డాక్టర బి.ఎస్.ఆర్‌మూర్తి, స్వర్గీయ బి.ఎస్.నరేంద్రలను స్మరించుకుంటూ ముందుగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా గవర్నర్ అధికార గోపాలరావు మాట్లాడుతూ, గజపతినగరంలో స్వర్గీయ బిఎస్సార్ మూర్తి, ఆయన తనయుడు స్వర్గీయ బి.ఎస్.నరేంద్ర లయన్ సేవలను నలుమూలలకు విస్తరింప జేశారని కొనియాడారు. లైన్స్ ద్వారా ఎంతో మంది పేదలకు ఉచిత వైద్యం, విద్య అందజేశారన్నారు. ఇదే స్పూర్తితో లయన్ లక్ష్మి నరేంద్ర పని చేస్తున్నారని అభినందించారు. ఈ సమావేశంలో సీడీజీ లయన్ పి.టి కుమార్, లయన్ డాక్టర్ అనిల్, సెక్రటరీ డాక్టర్ దుర్గాప్రసాద్, ట్రెజరరల్ లయన్ గేదెల జగదీష్, లయన్ బొంతలకోటి శంకరరావు, లయన్ బంగారం రాజు, లయన్స్ సభ్యులు, వెయిట్ లిఫ్టింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆహ్లాద, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుతాం

విజయనగరం అర్బన్, మార్చి 13 ప్రభాతవార్త



రానున్న రోజుల్లో పెద్ద చెరువును అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాద, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. బుధవారం వెంకటలక్ష్మి జంక్షన్ వద్ద చెరువు గట్టు ప్రాంతంను మహాత్మాగాంధీ వాకింగ్ ట్రాక్‌గా తీర్చిదిద్ది ప్రారంభించారు. అందరితో కలిసి కొద్దిసేపు నడక మార్గం గుండా నడిచారు. చుట్టుపక్కల మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అక్కడున్న వారికి సూచించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పెద్ద చెరువు గట్టు ప్రాంతమంతా ప్రజా వినియోగంలోకి తీసుకురానున్నట్లు చెప్పారు. పూర్తిగా నలువైపులా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ఉపయుక్తంగా ఉండే విధంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. మహాత్మాగాంధీ వాకింగ్ ట్రాక్ పేరిట నడక బాటను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కిలోమీటర్ పైబడి ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌పై పగలు, సాయంత్రం వేళల్లో ప్రజలు వాకింగ్ చేసుకునేందుదకు అవకాశం ఉందన్నారు. ప్రజా సహకారంతోనూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచనలతోను నగరాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆడారి రుక్మిణి, వైసిపి నాయకులు యడ్ల రాజేష్, బలివాడ కాశీపతిరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరికలు కండువాలు కప్పిన అశోక్‌గజపతిరాజు

గజపతినగరం, మార్చి 13 ప్రభాతవార్త



నియోజకవర్గ టీడీపీ పార్టీలోకి వైకాపా పార్టీకి చెందిన పలువురు నాయ కులు బుదవారం కొండ పల్లి శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యు డు పూసపాటి అశోక్ గజపతి రాజు సమక్షం లో చేరా రు. దత్తిరాజేరు మండలం గొభ్యం ఎంపిటిసి వంగపండు కృష్ణమూర్తి నాయు డు, మాజీ సర్పంచ్ మార్పిన సత్యనారా యణలతో పాటు పలువురు కార్యకర్తలు, గంట్యాడ మండలం నుంచి మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు రంది రామునాయుడు, కోర్లం మాజీ సర్పంచ్ చప్ప కాంతమ్మ, మోకాళపాడు సర్పంచ్ బండారు సూర్యారావు, లఖ్కిడాం మాజీ సర్పంచ్ కిలపర్తి మాధవస్వామి బుడతనాపల్లి మాజీ ఎంపిటిసి రంది లక్ష్మి, వసాది ఎంపిటిసి కల్లెంపూడి జగన్నాథంలతో పాటు పలు కుటుంబాలు వైకాపాను వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ అశోక్‌గజపతిరాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గంట్యాడ మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, బెజవాడ బంగారు నాయుడు, బొండపల్లి మాజీ వైస్ ఎంపిపి బొడ్డు రాము తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలి

మక్కువ, మార్చి 13 ప్రభాతవార్త



శంబర గ్రామంలో బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయ తీలో నుంచి 150 మంది యాదవ కుటుంబాలు గుల్ల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో గ్రామ నాయకులు నైదాన గణ, నైదాన సూర్య, అవాల వెంకటేష్, మద్ది రాముల, పి..నారా యణలు గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో ఉంటాయని, లబ్దిదారులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజలకు చంద్రబాబునాయుడు తన అందించబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ ఐదేళ్ళ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలనలో జరిగిన అరాచకాలను, అకృత్యాలను సవివరంగా వివరించడం జరిగిందని గత తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చంద్రబాబునాయుడు ప్రభుత్వం అందించి దాదాపు 86 పథకాలను ఈ జగన్మోహన్‌రెడ్డి రద్దు చేసి ప్రజలకు అన్యాయం చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆమె చెప్పడం జరిగింది. రాబోవు శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను చంద్రబాబునాయుడు మీ ముందుకు పంపించడం జరిగింది. మీ మక్కువ మండలం ఆడపడుచుకుగా నన్ను ఆశీర్వదించమని మిమ్మిలి ప్రాదేయ పడుతున్నానన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి, పార్టీ అతీతంగా సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి, నాకు అత్యధిక మెజారిటీ అధించాల్సిందిగా శంబర గ్రామ ప్రజలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో 21 పంచాయతీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమ్మర్ క్రాస్ పొగ్రాం ప్రారంభించిన ఎంపిపి

మెంటాడ, మార్చి 13 ప్రభాతవార్త



మండల కేంద్రంలో సమ్మర్ క్రాస్ పొగ్రాన్ని బుధవారం ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు ప్రారంభించారు. సమ్మర్ క్రాస్ పొగ్రాం వాహనాఇన్న ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపిపి సారికి ఈశ్వరరావు, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ క్రాస్ పొగ్రాం సద్వినియోగం చేసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మీబాయి, పంచాయతీ విస్తరణ అధికారి విమలకుమారి, ఆర్.డబ్ల్యుఎస్ జెఈ శివబాబు, మండలపరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంత రాష్ట్రీయ కూరగాయాల మార్కెట్ ప్రాంగణ అభివృద్ధి,



రామభద్రపురం, మార్చి 13 ప్రభాతవార్త

గ్రామ మేజర్ పంచాయతీలో గల అంత రాష్ట్రీయ కూరగాయాల మార్కెట్ ప్రాంగణ అభివృద్ధి, ఫ్లోరింగ్, తాగునీరు, వాడుకనీరు, మలమూత్ర విసర్జన శాలలు తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రామభద్రపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, శ్రీకాకుళం నియోజకవర్గ పరిశీలకులు చేలు మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వసంతుల తిరుపతిరావు, గ్రామ వార్డు మెంబర్లు తూముల గోపాలకృష్ణ, మజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎం.పి

దత్తిరాజేరు, మార్చి 13 ప్రభాతవార్త



మండలంలోని టి.బూర్జువలస మధుర గ్రామమైన తిమిటేరు గ్రామం నుంచి గొట్టిపల్లి జంక్షన్ వరకు ఉపాధిహామీ నిధులతో కోటి 8 లక్షల రూపాయలతో బీటి రోడ్డుకు ఎంపి బెల్లాన చంద్రశేఖర్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య సహకారంతోమాకు ఈ రోడ్డు మంజూరైనట్లు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు అన్నారు. ఎంపి ఎమ్మెల్యే మా గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందిస్తామని నాయకులు గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రాంతి కుమార్, ఎంఎంసి చైర్మన్ మండల శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ మహాదేవ్ ఫణీంద్ర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బైకుని ఢీ కొని మహిళ మృతి

లక్కవరపుకోట, మార్చి 13 ప్రభాతవార్త

మండలంలోని మల్లివీడు గ్రామం జంక్షన్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళను బైకు డీ కొనడటంతో తలకు తీవ్ర గాయమై మృతి చెందినట్లు ఎస్.కోట ఎస్.ఐ గోపాలరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం మేడిశెట్టి గుణసుందరి (38) అనే మహిళ రోజులాగనే విశాఖ టౌన్‌లో కూలిపనికి వెళ్ళి రాత్రి 7 గంటల ప్రాంతంలో జంక్షన్‌లో దిగి రోడ్డు దాటుతుండగా ఎస్.కోట నుంచి వేగంగా వస్తున్న బైకును ఢీకొట్టడంతో ఆమెకి తలపై బలమైన గాయమై రక్తస్రావం జరగడంతో ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే ఆమో మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు ఎల్.కోట ఎస్.ఐ కేసు నమోదు చేసి ఎస్.కోట పిహెచ్‌సికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## మంచిచేసిన జగన్‌ను ప్రజలు ఆశీర్వదించాలి

గరుగుబిల్లి, మార్చి 13 ప్రభాతవార్త



మంచి చేసిన జగనన్నను మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని అదేవిధంగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సాధించిన విజయాలను నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు ఇంటింటికి ప్రచారం చేయాలని గత ప్రభుత్వానికి ప్రస్తుత వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తేడాను స్పష్టంగా చెప్పాలని ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం నియోజకవర్గం శాసనసభ్యురాలు పాముల పుష్పశ్రీవాణి నాయకులు, కార్యకర్తలకు దిశ, నిర్దేశం చేశారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, గ్రామ సచివాలయాల కన్వీనర్లు, అప్రమత్తంగా ఉండాలని, గెలిపే లక్ష్యంగా పని చేయాలని ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు నేరుగా కలిసి ప్రభుత్వం తరపున అందిస్తున్న లబ్ధిపై చెప్పామన్నారు. మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడుల మాట్లాఉడతూ వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల వద్దకే పరిపాలన తీసుకెళ్ళిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బొంతాడ మహేశ్వరరావు, కలిశెట్టి ఇందుమతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుళ్ల అన్నపూర్ణ, బోను వాగ్దేవి, గొట్టాపు తేజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 350 మందికి వైద్య పరీక్షలు

కురుపాం, మార్చి 13 ప్రభాతవార్త



నీలకంఠంపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో 350 మంఇకి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. బుధవారం కురుపాం మండలలో నీలకంఠా పురం పోలీస్టేషన్ పరిధిలోగల వలస బొల్లేరు గ్రామంలో వైద్య శిబిరాన్ని నీలకంఠపురం సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ.నీలకంఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్య శిబిరాన్ని పాలకొండ డిఎస్పీ కృష్ణారావు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎల్విన్పపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ హాజరయ్యారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 350 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్మమంలో సిహెచ్‌సి కురుపాం నుంచి నలుగురు వైద్యులు, పిహెచ్‌సి మొండెంకల్, పిహెచ్ఇ నీలకంఠపురం నుంచి డాక్టర్ ప్రజు, సాయి ప్రసాద , సుకృత, సంధ్య, అబివన్‌కుమార్ పాల్గొన్నారు.

## బిజెపితో టీడీపీ జనసేన పొత్తు సిగ్గు సిగ్గు : గొంప



సాలూరు, మార్చి 13 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలిస్తే రాజ్యాంగన్నే మార్చేస్తానన్న ఆర్.ఎస్.ఎస్.బిజెపి ఎంపి అనంత్ వార్గే వ్యాఖ్యలను పబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప ప్రకాశరావు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో స్థాపించిన వందలాది బారీ పరిశ్రమలను నడపడం చేతగాని మాజీ ప్రభుత్వం అంబానీ/ఆదానీ వంటి ప్రైవేటు పరం చేస్తూ 50 వేల కోట్లు బాండ్ల రూపంలో సేకరించి ఐఎంఐ ఓటింగ్ ద్వారా అధికారాన్ని పొంది ఎస్.సి, ఎస్.టి, బీసీ, మైనాటిల రిజర్వేషన్లు లేకుండా చేసిన బీజెపిలోగల ఎస్.సి, ఎస్.టి, ముస్లి, బీసీ ఎంపిలు కనీసం ఖండించక పోవడాన్ని విమర్శించారు. అంతేకాకుండా ఆర్.ఎస్.ఎస్ బావాజాలంతో నడుస్తున్న బిజెపి ్రభుత్వం మళ్ళీ అదకిఆరంలోకి వస్తే దళితులకు, బీసీలకు గిరిజనులు మనుశాస్త్రం ప్రకారం మెడలో ముంత, మేలుకో చీపురుతో బానిస బతుకులు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి కుల, మతతత్వ పార్టీతో టీడీపీ జనసేన జతకట్టడం వారి స్వలాభకోసంమని స్పష్టం చేశారు.

## కాలుష్యానికి వ్యతిరేకం



కొత్తవలస, మార్చి 13 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపాలెం గ్రామాల్లో సుమారు 73 ఎకరాల్లో 685 కోట్లతో నిర్మించబోతున్న అల్ట్రాటెక్ సిమ్మెంట్ కర్మాగారానికి ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభించింది. బుధవారం దన్నినపేట వద్ద డిఆర్‌ఒ ఎస్.డి అనిత ఆధ్వర్యంలో జరిపిన ప్రజాభిప్రాయ సేకరణ కంపెనీకి అనుకూలంగా కుందూరు, వ్యతిరేకంగా కుందూరు గలం వినిపించాయి. శారద, స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా, మహామాయ వంటి కంపెనీలు వదులుతున్న కాలుష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పశువులు, పక్షులు, కోళ్ళు, మేకలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పొల్యూషన్ లోబడి కంపెనీని ఏర్పాటు చేస్తామని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ ఇంజనీరు బి.బి.సరిత, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపి స్థానాన్ని తూర్పు కాపులకు కేటాయించాలి

విజయనగరం, అర్బన్ మార్చి 13 ప్రభాతవార్త



తూర్పు కాపులు అధికంగా ఉన్న విజయ నగరం జిల్లాలో ఎంపి స్థానాన్ని తూర్పు కాపులకు కేటాయిం చాలని తూర్పు కాపుల సామాజిక వేదిక అధ్య క్షుడు రొంగలి రామా రావు, ఉపాధ్య క్షుడు అంబళ్ల అప్పలనాయుడు, మజ్జి అప్పారావు డిమాండ్ చేశారు. తూర్పు కాపులు సామాజిక వేదిక భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు తూర్పు కాపులు అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన జాతికి చెందిన తూర్పు కాపులను ఎల్లపుపడూ బడుగు జాతులగానే చూస్తున్నారే తప్ప పాలనాధికాలాన్ని ఇచ్చేందుకు రాజీకయ పార్టీలు ముందుకు రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పలనాధికారాన్ని అగ్రజాతుల చేతుల్లో ఉంచుకుని బీసీ వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. విజయనగరం ఎంపి సాథనాన్ని తూ ర్పు కాపులలో ఆర్థిక బలం, అంగబలం ఉన్నవారికి కేటాయించాలని, అలా జరగడని పక్షంలో తదుపరి చర్యలకు తామంతా సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో తూర్పు కాపు సామా జిక వేదిక వైస్ ప్రెసిడెంట్ పిన్నింటి చంద్రమౌళి, కోశాధికారి తట్టికాల వెంకటరమణ, న్యాయసల హదా రులు చందక చిన్ని ప్రభాకర్, మంత్రి రమణమూర్తి, సంఘం రెడ్డి సాయి, గంటి రెడ్డి మోహన్ పాల్గొన్నారు.

## కొప్పలవెలమకు విజయనగరం ఎంపి టికెట్ ఇవ్వాలి

బొబ్బిలి:మార్చి13ప్రభాతవార్త

విజయనగం , అనకాపల్లిలో ఎక్కవ శాతం కొప్పలి వెలమలు ఉన్న ప్రాంతాలకు రాజకీయ టికెట్లు ఇస్తే మీము గెలుపుకు మావంతు కృషిచేస్తామని అంధ్రప్రదేశ్ కొప్పలవెలమ సంక్షేమ సంఘం అద్యక్షులు బొమ్మినేని తిరుపతినాయుడు తెలియజేసారు.బుదవారం స్థానిక సూర్యరెసీడెన్సీలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు.ఈసందర్బంగావారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్నికొప్పలవెలమ సంఘెమ సంఘాలు కొప్పలవెలమ కులం నాయకులు గుర్తించి విజయనగరం ,అనకాపల్లికి ఎంపి టికెట్లు ఇచ్చి గెలిపించుకొవాలని అన్నారు. గతంలో రాష్ట్రలో మాకులస్తులు అన్ని ప్రాంతాలకు ప్రాతినిద్యం వహించేవారు. ప్రస్తుం మాకులంను ప్రక్కన పెట్టి అన్నికులాకు ప్రాధాన్యత కల్పించడంపై కొప్పలవెలమ నాయకులు కనెన్నర్ర చేయక తప్పదని అన్నారు. కొప్పలవెలమకు ప్రాధాన్యత ఇవ్వానినాడు ఇక్కడ రాజకీయ పార్టీలకు మేము సహకరించడానికి ససేమిరా అంటున్నారని వారు తెలియజేసారు. మరిశర్లఅన్నంనాయుడు,పెందింటి ముకుందరావు ,చుక్క బాస్కరరావు,గౌరవసలహాదారు మరిశర్ల కృష్ణమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 6:01 AM Page 1



# ట్విట్టర్‌లో టాప్ హ్యాష్‌టాగ్స్ ఆఫ్ ఇండియా జాబితాలో ఏకైక హీరోగా ప్రభాస్

స్టార్ హీరోలు ఎందరున్నా.. తాను ప్రత్యేకమని ఎన్నోరికార్డులు, ఘనతల ద్వారా నిరూపించుకున్నారు రెబెల్‌స్టార్ ప్రభాస్.. రేర్‌కాంబినేషన్స్, రికార్డుస్థాయి బాక్సాఫీసు నెంబర్స్, భారీ పాన్ వరల్డ్‌మూవీ లైనప్స్.. ఇలా ఏ అంశంలో చూసినా రేసులో అయనెపుడూ మిగతాస్టార్ట్ అందు కోలేనంత దూరంలో ఉంటారు..



అయితే ప్రభాస్ క్రేజ్ టాలీవుడనను దాటి పాన్‌ఇండియా స్థాయికి చేరుకుని చాలా కాలమవుతోంది.. ఈ క్రేజ్ తాజాగా ఎక్స్ (ట్విట్టర్) టాప్ హ్యాష్ టాగ్స్ ఆఫ్‌ఇండియా జాబితాలో కన్పించింది.. ఎక్స్ (ట్విట్టర్) టాప్ హ్యాషప్ ట్యాగ్స్ ఆఫ్ ఇండియా జాబితాలో ఏకైక హీరోగా నిలిచారు ప్రభాస్... ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో టాప్ 10 మోస్ట్ యూజ్డ్ హ్యాష్ ట్యాగ్స్‌లో ప్రభాస్‌మాత్రమే చోటు దక్కించుకున్నారు. ట్విట్టర్ ఇండియా ఈజాబితాను రిలీజ్ చేసిందఇ.. ఇది ప్రభాస్ స్టార్‌డమ్‌కు సోషల్‌మీడియాలో కన్పించిన రిఫ్లెక్షన్‌గా అనుకోవచ్చు. ప్రభాస్ సాధించిన ఈ క్రెడిట్‌తో రెబెల్‌స్టార్ ఫ్యాన్స్ హ్యాపీ ఫీలవుతున్నారు. అభిమానుల సంతోషాన్ని రెట్టింపు చేసేందుకు కల్కి 2898 ఎడి, రాజాసాబ్ వంటి బిగ్ టికెట్ మూవీస్‌తో త్వరలో ప్రభాస్ వెండితెరపైకి రాబోతున్నారు.

# ధనుష్, 'కింగ్' నాగార్జున 'కుబేర' బ్యాంకాక్‌లో కొత్త షెడ్యూల్

నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని,నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్‌శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం కుబేర.. ఫస్ట్‌లుక్ మహాశివరాత్రికి విడుదలై అద్భుతమైన స్పందన సొంతంచేసుకుంది..ధనుష్ డిఫరెంట్ అవతార్‌లో అందరినీ ఆశ్చర్య పరిచారు.. శ్రీనారాయణ్ దాస్ కె.నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, అమిగోస్ క్రియే షన్స్ ప్రై.లిపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. సోనాలి నారంగ్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. తాజాగా టీం బ్యాంక్‌లో కొత్త షూటింగ్ షెడ్యూల్‌ను ప్రారంభించింది.. నాగార్జునతోపాటు మరికొందరు నటీనటులు పాల్గొంటున్న ఈ షెడ్యూల్‌లోకొన్ని టాకీ, యాక్షన్ పార్ట్‌లు చిత్రీకరించనున్నారు. భారీస్థాయి లో రూపొందుతున్న ఈసినిమా ఇంతకుముందు ఎవరూచూడని కొన్ని అద్భుతమైన లోకేషన్లలో షూటింగ్ జరుపుకుంటోంది.. ఈసందర్భంగా విడుదల చేసిన వర్కింగ్ స్టిల్‌లో నాగార్జున, శేఖర్ కమ్ముల సంభాషిస్తూ కన్పించారు.. బ్యాగ్రౌండ్‌లో వండర్‌ఫుల్ వ్యూని గమనించవచ్చు.. ఈసినిమాలో రష్మిక మందన్న హీరోయిన్. భారీ అంచనాలున్న ఈచిత్రం లావిష్ ప్రొడక్షన్స్, సాంకేతిక ప్రమాణాలతో రూపొందుతోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



# 'హను-మాన్'కు అమిత్‌షా ప్రశంస

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ, ఒరిజినల్ ఇండియన్ సూపర్‌హీరో చిత్రం హను-మాన్.. తేజ సజ్జా హీరోగా నటించారు. ఈచిత్రం సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది..తాజాగా 50 రోజులు పూర్తిచేసుకుంది.. ఈసినిమా ఈవేడుకను ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాత కె.నిరంజన్ రెడ్డికి, అన్ని ఏరియాల్లో బయ్యర్లకు భారీ లాభాలను తెచ్చిపెట్టింది.. కమర్షియల్ హిట్‌గా నిలిచింది.. అసినిమా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది.. దేశం మొక్క ఆధ్యాత్మిక సంప్రదాయాలను, వాటి నుంచి ఉద్భవించిన సూపర్‌హీరోలను అద్భుతంగా చూపించటంలో విజయం సాధిం చిన హను-మాన్ టీంపై తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశసంలు కురిపించారు..మేకర్స్ భవిష్యత్ ప్రాజెక్టుల కోసం యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.. తాజాగా హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర మంత్రి అమిత్‌షాను దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరో తేజ సజ్జా, నిర్మాత కె.నిరంజన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.. అమిత్‌షాకు హనుమంతుడి విగ్రహాన్ని అందజేశారు.. కాగా అమిత్‌షా ఈసమావేశానికి సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయాలను, వాటి నుంచి ఉద్భవించిన సూపర్ హీరోలను ఈచిత్రం ద్వారా అద్భుతంగా చూపించారని ప్రశంసించారు.. ఈఫొటోలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కూడ చూడ వచ్చు.. కాగా అమిత్‌షా ప్రశంసలకు టీం థ్రిల్ అయ్యింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ ఆనందం వ్యక్తంచేస్తూ మిమ్మల్ని కలవటం ఒక గొప్ప అదృష్టం సార్.. మీ మంచి మాటలు, ప్రోత్సాహం మాకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి..అని పేర్కొన్నారు. హీరో తేజ సజ్జాఆనందం వ్యక్తం చేస్తూ అమిత్‌షా గారిని కలవటం మాకు గర్వకారణం అని పేర్కొన్నారు. కాగా ఈచిత్రం త్వరలో ఓటిటి లో విడుదల కానుంది. ఇదిలా ఉండగా మరోవైపు, ప్రశాంత్‌వర్మ హను-మాన్ సీక్వెల్ 'జై హనుమాన్' ప్రీప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమై ఉన్నారు.



# 'ఫైటర్ రాజా' ప్రారంభం, ఫస్ట్‌లుక్ రిలీజ్

రామ్, మాయా కృష్ణన్ ప్రధాన పాత్రల్లో కృష్ణప్రసాద్ దర్శకత్వంలో రన్‌వే ఫిలింస్ ప్రొడక్షన్ నెం2 పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది.. దినేష్ యాదవ్, పుష్పక్ జైన్ నిర్మిస్తున్న ఈచిత్రానికి ఫైటర్ రాజా అనే క్యాచీ టైటిల్ ఖరారుచేశారు. రామ్, మాయా కృష్ణన్, తనికెళ్ల భరణి ఇలా ప్రధానమైన తారాగణంపై గన్స్‌తో డిజైన్ చేసిన ఫైటర్ రాజా ఫస్ట్‌లుక్ చాలా క్రేజీగా ఉంది... టైటిల్ ఫస్ట్‌లుక్ లాంచ్ ఈవెంట్‌కు ప్రముఖ హీరో శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ హాజరయ్యారు.. ఫస్ట్‌లుక్ లాంచింగ్ ఈవెంట్‌లో హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ, రామ్ అండ్ టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. ఈసినిమా అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు. తనికెళ్ల భరణి మాట్లాడుతూ, ఇందులో చాలా రోజుల తర్వాత చాలా భిన్నమైన పాత్ర చేస్తున్నానని తెలిపారు. ఈకథ చెప్పినపుడు చాలా నచ్చిందని, సినిమా తీస్తున్నపుడు దర్శకుడిలో చాలాప్రతిభ ఉందని తెలుసుకున్నానని అన్నారు. సినిమా చాలా రియలిస్టిక్‌గా ఉంటుందని చెప్పారు.. యూత్‌ను ఆకట్టుకునే సినిమా అని అన్నారు. కార్యక్రమంలో ప్రియదర్శి, రాహుల్‌రామకృష్ణ,దర్శకుడు కృష్ణ ప్రసాద్, మిర్యాల రవీందర్‌రెడ్డి, హీరో రామ్, మాయా తదితరులు మాట్లాడారు.





## ఇంతటి డైరెక్టర్‌ను నా కెరీర్‌లో చూడలేదు:

మిల్కీ బ్యూటీ తమన్నా...తాజాగా వరుస ప్రాజెక్టుల్లో నటిస్తూ తనసత్తా చాటుకుంటోంది. ఇండ్రస్టీలో 19ఏళ్ల కెరీర్‌ను పూర్తిచేసుకుంది.. ఇపుడు ఫుల్ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. బాలీవుడ్, టాలీవుడ్‌ల్లో సినిమాలతోపాటు వెబ్‌సిరీస్‌ల్లో నటించి ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. ఇపుడు తెలుగులో ఓ చిత్రం చేస్తోంది. 2022లో ఓటిటిలో విడుదలై సూపర్‌హిట్ అందుకున్న ఓదెల రైల్వేస్టేషన్ మూవీకి సీక్వెల్‌గా ఓదెల 2 తెరకెక్కుతోంది.. ఇందులో తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది.. మహాశివరాత్రి సందర్భంగా మేకర్స్ ఈచిత్రం నుంచి విడుదలచేసిన ఆమెలుక్‌కు అనూహ్య స్పందన వచ్చిన విషయం విదతమే. ఈసీక్వెన్స్‌కు సంపత్ నంది క్రియేటర్‌గా పనిచేస్తు న్నారు.. అంతేకాకుండా సహనిర్మాతగా కూడ ఉన్నారు. ఇదిలా ఉంటే తమన్నా లుక్ కోసం కాస్ట్యూమ్స్ డిజైనర్ నుంచి పోస్టర్ డిజైనింగ్ వరకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ చెబుతూ, సోషల్‌మీడియాలో పోస్ట్‌పెట్టారు. ఈ పోస్ట్‌కు తమన్నా రిప్లై ఇస్తూ, సంపత్ నందిపైప్రశంసలు కురిపించారు. సినిమా తీయటం అనేది అందరూ సమన్వయంతో పనిచేయటం అని నేను గట్టిగా నమ్ముతానని, ఒక్క విజన్‌తో మూవీ మొదలైనా టీమ్‌అంతా కలిసి పనిచేస్తే మంచి అవుట్‌పుట్ వస్తుందని తెలిపారు. సంపత్ నంది దీన్ని బాగా అర్థం చేసుకున్నారని, నా 19 ఏళ్ల కెరీర్‌లో సంపత్ నంది లాంటి డైరెక్టర్‌ను, ఇలా ప్రతి ఒక్కరి సహకారాన్ని ప్రశంసించటం ఎపుడూ చూడ లేదన్నారు. అందరూ సమష్టిగా కలిసి పనిచేస్తే పోస్టర్ ఫైనల్ లుక్ వచ్చిందని, అది అందరికీ నచ్చింది .అంటూ తమన్నా పెట్టిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది.

# గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్‌మూవీ టైటిల్ 'శివం భజే' ఫిక్స్

యువనటుడు అశ్విన్‌బాబు హీరోగా మహేశ్వర్‌రెడ్డి మూలి నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రానికి 'శివం భజే' అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు.. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1గా అప్సర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రానికి శివం భజే అనే టైటిల్ ఇపుడు అందరినీ ఆకట్టుకుంటోంది.. బాలీవుడ్ నటుడు అర్బాజ్ ఖాన్ ముఖ్య పాత్రలోనటిస్తున్నారు. ఈచిత్రంలో దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సందర్భంగా నిర్మాత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.. అశ్విన్‌బాబు హీరోగా ఒక వైవిధ్యమైన కథతో మా సంస్థ గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్





మొదటినిర్మాణంగా శివం భజే తెరకెక్కుతోందని తెలిపారు. కొత్త కథ, కథనాలతో రూపొందుతోందని తెలిపారు. న్యూఏజ్ సినిమా అన్నారు. కామెడీ, డ్రామా, యాక్షన్‌థ్రిల్స్‌తో ఆద్యంతం ఉత్కంఠ భరితంగా ఉంటుందన్నారు.. బాలీవుడ్ నటుడు అర్బాజ్ ఖాన్ , తమిళ విలన్ సాయి దీనా, హైపర్ ఆది ఈచిత్రంలో ప్రధానపాత్రల్లో నటిస్తున్నారని తెలిపారు.. ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయిందని, భారీ రిలీజ్‌కు సిద్ధమవుతున్నామని అన్నారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. దర్శకుడు అప్సర్‌మాట్లాడుతూ, మా కథకు సరిగ్గా సరిపోయే టైటిల్ శివం భజే దొరకటం చాలా సంతోషంగా ఉందన్నారు. 80శాతం షూటింగ్ పూర్తిచేసుకుని రిలీజ్ వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు.. మా హీరో అశ్విన్‌బాబు, బాలీవుడ్ నటుడు అర్బాజ్‌ఖాన్, సాయిధీనా,నిర్మాత అందరూ చాలా సహకరించినట్టు తెలిపారు.. అన్నివర్గాల ప్రేక్షకులకు ఈచిత్రం తప్పకుండా నచ్చుతుందని తెలిపారు.

# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో మార్కెట్ మహాలక్ష్మి

మార్కెట్ మహాలక్ష్మి చిత్రం ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఒక తండ్రి తన కొడుక్కి పెళ్లి, కట్నం కోసమే చేయాలనుకోవటంతో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది.. ఎంతో విభిన్నంగా అందరినీ ఆకట్టుకునే ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్నాయి.. తండ్రి కొడుక్కి ప్రపోజల్స్ తీసుకురావటం, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన పార్వతీశం వాటిని తిరస్కరించటం, ఇలా ఉండగా




ఒకరోజు మార్కెట్‌లోమహాలక్ష్మిని చూసి హీరో ప్రేమలో పడతాడు.. ఆ తర్వాత తనని ఇంప్రెస్ చేయటానికి జరిగిన సిచ్యువేషన్స్, కష్టాఉ, చివరికి వీరెలా కలిశారన్నదే మిగతా కథ. ట్రైలర్‌లో ఆసక్తికరమైన వర్క్‌ఫ్రమ్ మార్కెట్ కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు.. బ్యాగ్రౌండ్ స్కోర్ , విజువల్స్ డీసెంట్‌గా ఉన్నాయి.. ఈ సింపుల్ ట్రైలర్ ఒక మంచి ఫన్ ఫిల్మ్‌ను సూచిస్తోంది.. ఎమోషన్, ఫన్, సింపుల్ మూమెంట్స్‌తోకూడిన ఈ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది.. పార్వతీశం , ప్రతిణాన్విక, మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంది.. ఈచిత్రాన్ని త్వరలో విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# శివకార్తికేయన్-ఏఆర్ మురుగదాస్ పాన్‌ఇండియా మూవీ కీలక షెడ్యూల్

శివ కార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మీ మూవీస్ పాన్‌ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది... ఉత్తమ తారాగణం, టెక్నీషియన్లతో గ్రాండ్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం ఇప్పటికే తొలి షెడ్యూల్ పూర్తిచేసుకుంది.. తాజాగా యూనిట్ రెండో షెడ్యూలన షూటింగ్‌ను మొదలుపెట్టారు. ఈ కీలక షెడ్యూల్‌లోప్రధాన



తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. దర్శకుడు ఏఆర్ మురుగదాస్, తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్‌లో , యూనిక్ సెట్టింగ్‌తో చిత్రాన్ని రూపొందిస్తున్నారుఈచిత్రం హైయాక్షన్ ప్యాక్డ్ అనుభూతిని అందిస్తుంది... వరుసగా బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందజేస్తు న్న హీరోగా శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ గ్రాండియస్ట్ చిత్రం కానుంది.. శివకార్తికేయన్ ఇంతకు ముందు చూసినట్టుగా కాకుండా పూర్తిగా ప్రత్యేకమైన స్టైలిష్ అవతార్‌లో కన్పిస్తారు. టాలెం టెడ్ కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలక్ష్మీ మూవీస్ సంస్థ పాన్‌ఇండియా స్థాయిలో భారీఎత్తున ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు..

# మంచి సినిమాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు...

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్థాయి... కుమారస్వామి దర్శకత్వం వహించారు. ఈచిత్రానిన స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. ఈచిత్రం ఈనెల 15న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహిం చారు.. దర్శకుడు కుమారస్వామి మాట్లాడుతూ, కామన్ మ్యాన్ కథ తో సినిమా చేస్తే కామన్‌గా వచ్చేప్రా బ్లమ్స్ చాలా ఉంటాయన్నారు.. అసంతృప్తి పడేవాళ్లు, అడ్డుపడే వాళ్లు, వీపుమీద కడుపుమీద కొట్టే వాళ్లు ఉంటారన్నారు.. అలాంటి వాళ్లం దరూ బాగుండాలని కోరుకుం టున్నానని, కరీంనగర్ నేపథ్యంగా సినిమా చేసేందుకు అప్పటి ఉమ్మడి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు, ప్రెస్‌క్లబ్‌కు పాదాభివందనాలు అన్నారు.. వారి సపోర్ట్ లేకుంటే నేను కరీంనగర్‌లో సినిమా చేయ టం సాధ్యమయ్యేది కాదన్నారు..



సినిమా అంటే పెద్ద మాధ్యమం అని, కళాత్మకమైం దన్నారు.. వ్యాపారంతోకూడుకున్నది అని అన్నారు. బాధ్యతతో చేయాల్సిందని అన్నారు. నన్ను నమ్మే ఓ వ్యక్తి..వీళ్ల నలుగురుచెప్పిన మాటలను పాటిస్తూ షరతులు వర్తిస్తాయి సినిమాను రూపొందించాననిఅన్నారు. మంచి సినిమాలను ప్రేక్షకులు ఎపుడూ ఆశీర్వదిస్తారని అన్నారు. మాకు ఈసినిమా విషయంలో అదే నమ్మకం ఉంద న్నారు. ఈనెల 15న థియేటర్లలో విడుదలకానుందని అన్నారు. కార్యక్రమంలో హీరో చైతన్యరావు మాట్లాడుతూ, ఈసినిమా మొదలైనప్పటి నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ వచ్చామని, ఆక్రమంలో మాకు మామిడి హరికృష్ణగారు,. మధుర శ్రీధర్‌రెడ్డిగారు చాలా సపోర్ట్‌చేసి అండగా నిలబడ్డారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు వేణు ఊడుగుల, యాక్టర్ ప్రియదర్శి, హీరోయిన్ భూమిశెట్టి, నిర్మాత డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు, దర్శక,నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి, సినిమాటో గ్రాఫర్ శేఖర్ పోచంపల్లి, సంగీత దర్శకుడు అరుణ్ చిలువేరు తదితరులు మాట్లాడారు.

# సాయిరామ్ శంకర్‌కు మాస్ హిట్ కావాలని కోరుకుంటున్నా: ఆర్.నారాయణమూర్తి

సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుగా లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నవీన్‌రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరి నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్.. మార్చి 15న ఈచిత్రం విడుదలకానుంది.. ఈసందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది.. కార్యక్రమంలో బిగ్ టికెట్‌ను పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి, దర్శకుడు త్రినాధరావునక్కిన లాంచ్ చేశారు. ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ, ఈసినిమాలో సాయిరామ్ శంకర్‌ఆరు ఫికర్ మత్ కరో అనే డైలాగ్ చెబుతుంటారని, పుష్ప సినిమాతో అల్లు అర్జున్‌గారు తగ్గేదే లే.. అని ఎలా అందరితో అన్పించారో.. ఈ వెయ్ దరువెయ్..సినిమాలో సాయిరామ్ అందింనోట పికర్‌మత్ కరో అన్పిస్తారన్నారు. సినిమా పెద్ద హిట్



అయ్యి సాయిరామ్‌కు పెద్ద మాస్ హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు నవీన్ చాలా మంచి టైటిల్ పెట్టారన్నారు.. సినిమాకు దర్శకుడు తండ్రిలాంటి వ్యక్తి అని , నవీన్ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. సినిమాను 35 రోజుల్లో పూర్తి చేయటం గొప్ప విషయం అని అన్నారు.. నిర్మాత దేవరాజ్ బాగుండాలనే ఉద్దేశ్యంతో ప్రీప్రొడక్షన్‌వర్క్ బాగా చేసి తక్కువ ర్జోఉల్లో సినిమాను పూర్తిచేసిన నవీన్‌గారికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ ఉద్ధవ్, సత్యం రాజేష్, రైటర్ బివిఎస్ రవి, ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్, సంగీత దర్శకుడు భీమ్స్‌సిసిరోలియో, నిర్మాత దేవరాజ్ పోతూరు, చిత్ర దర్శకుడు నవీన్‌రెడ్డి, హీరోయిన్ యషా శివకుమార్, త్రినాధరావు నక్కిన, ఆకాష్ పూరి, హీరోసాయిరామ్ శంకర్ ప్రసంగించారు.

# సందీప్ కిషన్ 30వ చిత్ర్రం అనౌన్స్‌మెంట్

హీరో సందీప్‌కిషన్ ఆసక్తికరమైన ప్రాజెక్టులు చేస్తున్నారు.. తాజాగా తన ల్యాండ్‌మార్క్ 30వ సినిమాను అనౌన్స్‌చేశారు.. ధమాకా వంటి బ్లాక్ బస్టర్‌విజయం అందించిన త్రినాధరావు నక్కిన ఎస్‌కె 30కు దర్శకత్వం వహిస్తునాననరు. ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మించనున్నాయి.. సామజ వరగమన, ఊరుపేరు భైరవకోన వంటి వరుస హిట్స్ తర్వాత వారి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్‌లను పూర్తిచేయటానికి ప్రొడక్షన్ హౌస్‌లు ఈసినిమా కోసం మళ్లీ జతకట్టాయి.. త్రినాధరావునక్కిన ,ప్రసన్నకుమార్ బెజవాడ కాంబినేషపన్ విజయవంతమైంది.. వారు కలిసి ధమాకాతో సహా అనేక బ్లాక్‌బస్టర్లను అందించారు.. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ కొత్త చిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. రాజేష్ దండా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. బాలాజీ గుత్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. విభిన్నమైన స్క్రిప్టులతో అలరించే సందీప్ కిషన్ ఎస్‌కె30లో డిఫరెంట్ క్యారెక్టర్‌లో కన్పించనున్నార. ఇది గ్రాండ్ ప్రొడక్షన్, సాంకేతిక నిపుణులతో భారీస్థాయిలో రూపొందనుంది.. ఈచిత్రంలో త్రినాధరావు నక్కిన, ప్రసన్నల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందని తెలిపారు.. ఈచిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.





# మున్సిపల్ ఆశీళ్ల వేలం పాటలు మరోమారు రద్దు

ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త



మున్సిపల్ వీధిగుత్త, బజారుగత్తు ఆశీళ్ల వేలంపాటలు కౌన్సిల్ మరోమారు రద్దుచేసింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి అధ్యక్ష తన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. గతంలో రద్దు చేసిన వేలంపాటల స్థానంలో 2వ సారి వేలంపాటలు నిర్వహించగా తిరిగి అదేపాటదారు కేవలం 15వేల రూపాయలు పెంచుతూ ఆశీళ్లు దక్కించుకోవడంపై కౌన్సిలర్లు చిడిపోతు జగన్, బచ్చు జగన్, సుగ్గు ప్రేమ్‌కుమార్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆరు లక్షల రూపాయల ఆదాయం గండి కాగా 15వేల రూపాయలు పెరిగితే ఎలా ఆమోదించాలని నిలదీశారు. రెండుసార్లు వేలంపాటలు రద్దు చేసినట్లయితే మూడవ సారి షీల్డు టెండరు ప్రకారం వేలం పాట నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ఆదాయానికి గండి పడితే రెండో ఆలోచన లేదని రద్దుచేయాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో చైర్‌పర్సన్ రద్దు చేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్ పాల్గొన్నారు.

# బెల్లుపడలో ఇళ్ల పట్టాలు పంపిణీ



ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త

బెల్లుపడ 12, 13 వార్డుల పరిధిలో 140మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ రమేష్‌లు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, కౌన్సిలర్ ప్రతినిధి బుడ్డెపు త్రినాథ్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వలంటీర్లుకు సన్మానం



ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి తురకవీధి సచివాల యంలో వలంటీర్లుకు సన్మానం చేశారు. 5, 6 మరియు 11 వార్డుల్లో వాలంటీర్లను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పరపటి మంజులత, వార్డు ఇన్‌చార్జ్‌లు కిరణ్‌బె హరా, షఫీ, పట్టణయూత్ అధ్యక్షులు పరపటి కోటిరెడ్డి, సచివాల యం అడ్మిన్ షేక్ జీనత్, పాల్గొన్నారు.

# 21వ వార్డులో సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన

ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 21వార్డులో తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్‌పథకాలపై అవగాహన కల్పించారు. 40వ బూత్ పరిధిలో తెలుగు దేశం, జనసేన, బిజెపి సంయుక్త ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టబోయే సంక్షేమ పథకాలు గురించి వివరించారు. నియోజకవర్గ తెలుగుయు వత అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్ ఇంటింటా ప్రచారం చేశారు.

# ఘనంగా ఈదుపురం పాఠశాల వార్షికోత్సవం



ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త

ఈదుపురం జిల్లా పరిషత్ కంద్రవార్డు పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హెచ్ఎం బి.రామారావు అధ్యక్షతన పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు, ఎరైజర్లు, షార్పనర్లు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమా లు అలరించాయి. ఈ కార్యక్రమంలో రామచంద్రబెహరా, మురా బెహరా, గౌరహరి బెహరా, చేతన బెహరా, భాస్కర్‌పాడి, సురేష్ పాడి, సబితాకుమారి, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో వీధిలైట్లు మరమ్మతు

ఇచ్ఛాపురం, మార్చి 13 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 7 మరియు 8 వార్డులలో వీధిలైట్లుకు మరమ్మతులు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్‌చార్జ్ రంగాల శ్రీనివాస్‌రెడ్డి లైట్లు బాగు చేయించారు. కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. వార్డు పరిశుభ్రతకు కౌన్సిల్ చర్యలు తీసుకోకపోవడంతో తాను దగ్గరుండి పనులు చేయిస్తున్నట్లు చెప్పారు.

# పొత్తు ధర్మాన్ని పాటిస్తూ అందరం కలిసి పని చేయాలని...

## జనసేన పార్టీ నియోజకవర్గస్థాయి బూత్ లెవల్ కమిటీ సమావేశం

నరసన్నపేట, మార్చి 13 ప్రభాతవార్త

జనసేన, తెలుగుదేశం మరియు బిజెపి పార్టీల పొత్తులో భాగంగా రానున్న సార్వత్రిక ఎన్నికల కార్యాచరణలో భాగంగా జనసేన గ్రామస్థాయి నాయకులు మరియు వీరమహిళలతో నియోజకవర్గంలో ఉన్న 290 బూత్ లెవల్‌లో పని చేయడానికి నాయకులకు పార్టీ తరపున పని చేయడానికి దిశా నిర్దేశాలు ఇవ్వడం జరిగింది. పొత్తు ధర్మాన్ని పాటిస్తూ అందరం కలిసి పని చేయాలని, యువతీ యువకులు రాజకీయాల్లోకి వచ్చి నిస్వార్థమైన నాయకులను ఎన్నుకునే విధంగా కార్యాచరణ రూపు దాల్చాలని, స్థానికంగా ఉన్న సమస్యలను పార్టీలో ఉన్న మండల స్థాయి నాయకులకు మరియు నియోజకవర్గ సమన్వయకర్తకు తెలియజేయాలని చెప ్పడం జరిగింది. ప్రతి ఒక్కరూ గ్రామస్థాయిలో నాయకులు ఎదగాలంటే ప్రజల్లో ఏర్పడిన అభద్రతా భావాన్ని సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నించాలని కోరుకోవడం జరిగింది. ఎన్నికల సమరానికి మిత్ర పక్షాలతో కలిసి పని చేయడానికి ముందుకు వెళదాం, ప్రజా సమస్యల్ని పరిష్కరించే దిశగా అడుగులు వేద్దాం అని నియోజకవర్గ సమన్వయకర్త మరియు నాలుగు మండలాల ముఖ్య నాయకులు తెలియజేయడమైనంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బలగ ప్రవీణ్‌కుమార్, మండల అధ్యక్షులు నందుపిల్లి దండాసి, సమన్వయకర్తలు, రోణంకి ఉమామహేశ్వరరావు, చంద్రశేఖర్, రుక్కు శ్రీరామ్మూర్తి, బచ్చల పృద్వి, సురవరపు రామకృష్ణ, సమీరా (క్రాంతి), నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ వరప్రసాద్, వీర మహిళలు, వారది వరలక్ష్మి, లావేటి బుజ్జమ్మ, తంగి చలపతిరావు, గొట్ట హరి మరియు ముఖ్య నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాకు ఆదర్శంగా వీరఘట్టం మండలం నిలవాలి

## ఉపాధి ఏపీఓ సత్యమనాయుడు

వీరఘట్టం, మార్చి 13 ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం అమలులో వీరఘట్టం మండలం జిల్లాకే ఆదర్శంగా నిలవాలని ఏపీఓ జి.సత్యమునాయుడు అన్నారు. బుధవారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు, మిగతా సిబ్బంది కలిసికట్టుగా పని చేసి మండలానికి మంచి గుర్తింపును తీసుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఉపాధి పథకంలో అర్హులైన వారందరికీ తప్పనిసరిగా పని కల్పించి తీరాల్సిందేనని అన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పని ఉండాలని ఆయన అన్నారు. అలాగే పనులు జరిపే చోట తాగునీటి సదుపాయం, టెంట్లు వంటి సదుపాయాలను కల్పించాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులనే గుర్తించాలని, అటువంటి వాటికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ ఏడాది ఎన్ని పనులు గుర్తించారు, వీటి వల్ల గ్రామాలకు ఉపయోగంగా ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనకు చరమగీతం పాడాలి

## టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ఆముదాలవలస, మార్చి 13 ప్రభాతవార్త



వైకాపా పాలనను చరమగీతం పాడడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక లక్ష్మీనగర్ వీధి నుంచి చంద్రయ్యపేట వరకు శంఖారావం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అబద్ధాలు, మోసపూరిత మాటలతో గద్దెనెక్కిన జగన్ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జగన్ దురహంకార పాలనకు చరమగీతం పాడి వైకాపా కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందడానికి, శాంతియుత పరిపాలన సాగించేందుకు టీడీపీ–బీజేపీ–జనసేన కూటమికి మద్ధతు ఇవ్వా లని కోరారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులకు మద్ధతు అందించాలన్నారు. కార్యక్రమంలో జనసే న ప్రతినిధి పేడాడ రామ్మోహన్‌రావు, పైడి మురళీమోహన్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మి నేని గీత, వైస్‌చైర్మన్ కె.వి.రాజ్యలక్ష్మి, బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, తమ్మినేని విద్యాసాగర్, జీడి ప్రసాద్, కూన రాము,పొట్నూరు రమేష్, శివ, బోర గోవిందరావు, నాగళ్ల మురళి, రవి పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో ఆంధ్ర రాష్ట్ర మహిళలకు అగ్రస్థానం కల్పించడమే జగనన్న లక్ష్యం

## చేయూత సభలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, మార్చి 13 ప్రభాతవార్త

దేశ చరిత్రలోనే ఆంధ్ర రాష్ట్ర మహిళా మణులకు అగ్రస్థానం కల్పించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని పాతపట్నం శాసనస భ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. స్థానిక వ్యవ సాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో జరిగిన చేయూత సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. కుటుంబ పోషణలో మహిళే ముఖ్య పాత్ర పోషిస్తున్నారనే విషయం జగనన్న గ్రహించి మహిళా సోదరికి చేతినిండా డబ్బులు కల్పించి కుటుంబ పోషణలో ప్రధాన పాత్ర పోషించే ప్రదాతగా కల్పించారని అన్నారు. మన ప్రభుత్వం మన జగనన్న మనకి ఇస్తున్న జన పథకాలు అందరు వినియోగించుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో మీ అందరి ఆదరణ మన ప్రభుత్వానికి మన జగనన్నకి కావాలని కోరారు. ఎన్నికలు వస్తున్న తరుణంలో మీ వాడలకు, మీ ఇళ్లకు ఎంతో మంది అబద్దకోరు నాయకులు వస్తారని వారి మాటలు నమ్మకుండా వారి విధానాలను త్రిప్పి కొట్టడమే ధ్యేయంగా మీ అందరూ పూనుకోవాలని కోరారు. మళ్లీ జగనన్న ప్రభుత్వం వస్తుందని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉంటారని ఆమె మహిళలందరికి భరోసా ఇచ్చారు. అనంతరం జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి గృహనిర్మాణ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. వెలుగు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపీపి దొర సావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్ కొండల అర్జునరావు, జెఎసి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, వైసీపీ నాయకులు ఎం.తాతయ్య, గోకవలస రాము, డోల సంజీవరావు, డకర చిన్నారావు, సవిరిగాన శ్రీనివాసరావు, పద్ద నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, మోహనరావు, టంకాల సుధాకర్ బెజ్జిపల్లి శ్రీధర్, మన్మధరావు, శిష్ట షణ్ముఖరావు, అందవరపు రాజు, ఎంపిడిఓ వెలుగు ఎపిఎం మరియు మహిళలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

శ్రీకాకుళం, మార్చి 13 ప్రభాతవార్త



జిల్లాలో గల శ్రీకాకుళం, తోటపాలెం, అలికాం, శ్రీకూర్మం, చెల్లయ్యవలస, అంపోలు సొసైటీల అధ్యక్షులు, సభ్యులతో కలిసి స్థానిక గురిటి పోలమ్మ ఆవరణలో గల ఫంక్షన్‌హాల్‌లో కల్లుగీత కార్మికుల సమావేశం జరిగింది. జిల్లా శ్రీశయన సంఘం అధ్యక్షులు మెండ శాస్త్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర శ్రీశయన కార్పోరేషన్ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా డిసిసిబి ఎజిఎం దశరథరామయ్య కూడా హాజరయ్యారు. కల్లుగీత కార్మికుల సమస్యలపై వక్తలు మాట్లాడుతూ గీత కార్మికులు అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్నారని బ్యాంకు ద్వారా లోన్లు, ప్రభుత్వం ద్వారా ఏదో ఒక చేయూత పథకం మంజూరు చేయవల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. కల్లు లభ్యం కాని పరిస్థితులు వలన గీత కార్మికులు జీవితాలు అట్టడుగు స్థాయిలో ఉన్నందున పలు డిమాండ్లను పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సారాయి దుకాణాలలో 50శాతం కల్లుగీత సోదరులను వెంటనే నియమించాలి. ప్రభుత్వం నిర్వహిస్తున్న సారాయి దుకాణాలలో జరగబోయే సారాయి దుకాణం పాటలలో 50శాతం షాపులకు కల్లుగీత సోదరులకు మాత్రమే రిజర్వ్ చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలి. కల్లుగీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మరణించిన లేదా అంగవైకల్యం సంభవించినా నష్టపరిహారం వెంటనే చెల్లించాలి. మరోరెండు రోజుల్లో అన్ని సొసైటీల వద్ద వారి గ్రామంలోనే జాతి చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో డి.పి.దేవ్, మెండ శాస్త్రి, గూరు జగదీష్ (అబ్బు), గొండు నీలాద్రి, అలిగి గోదావరి, దుబ్బ కోటేశ్వరరావు, గుజ్జల హిమగిరి, కోట అప్పారావు, నాగశివ, కర్రి రంగాజిదేవ్, చింతనిప్పుల రాజేంద్ర, మెండ రాంబాబు, ఇర్రి అచ్చెన్న, దండాసి జ్యోతి భాస్కర్, గీత కార్మికులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

## టీడీపీ మండల పార్టీ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్

ఆముదాలవలస, మార్చి 13 ప్రభాతవార్త



వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆ పార్టీ నాయకులు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని టీడీపీ మండల పార్టీ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలో పెద్ద జొన్నవలస, చిన్నజొన్నవలస గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రానున్న నెల రోజుల్లో వైకాపా ప్రభుత్వం ఇంటికి వెళ్లటం ఖాయమని అన్నారు. రానున్న భవిష్యత్తు తరానికి టీడీపీకి ఓటర్లందరూ పట్టం కట్టాలని ప్రజలకు వివరించారు. కొత్తగా ఓటు వేయవల్సిన యువత ఆలోచించి టీడీపీ ప్రభుత్వానికి అధికారం కట్టబెడితే రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో మంచి ఉద్యోగ అవకాశాలు కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంచి భవిష్యత్తు కల్పిస్తారని వివరించారు. ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించి రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వానికి మద్ధతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, కోరుకొండ రమణ, టీడీపీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రతి ఓటు కీలకమే : ధర్మాన కృష్ణదాస్

జలుమూరు/సారవకోట, మార్చి 13 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమేనని ప్రతి రోజు ఓటర్లను కలుస్తూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో వారికి జరిగిన మేలును తెలియజేయాలని మళ్లీ జగనన్న పార్టీ గుర్తు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేలా ప్రతి బూత్ కమిటీ సభ్యుడు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. సారవకోట మండలం బుడితి గ్రామం సి.ఆర్.కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం మేము సిద్ధం– మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా జలుమూరు, సారవకోట మండలాల బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, యువ నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య ముఖ్యఅతిథు లుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్క కీలకంగా భావించి ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జలుమూరు ఎంపీపీ వానగోపి, మండల



పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకటరావు, మొజ్జాడ శ్యామలరావు, పాగోటి రాజప్పల నాయుడు, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, వైస్ ఎంపీపీ తంగి మురళీమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, వైస్ చైర్మన్ బొంగు కొండయ్యతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బూత్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# నూతన సచివాలయంలో సర్పంచ్ బాధ్యతలు

## సర్పంచ్‌ని ఆహ్వానిస్తున్న సచివాలయం సిబ్బంది సర్పంచ్ ఆనేపు వరలక్ష్మికి సన్మానం



బూర్జ, మార్చి 13 ప్రభాతవార్త

మండలంలోని పెద్దపేటలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనంలోకి అధికారులు, సిబ్బంది పెద్దపేట సర్పంచ్ అనేపు వరలక్ష్మికి బుధవారం ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆమెకు పూలమాలలు వేసి సాలువతో సన్మానం చేశారు. నూతన సచివాలయ భవనంలో విధులు నిర్వహిస్తున్న సర్పంచ్ మాట్లాడుతూ ముందుగా పెద్దపేట సచివాలయానికి కొత్తగా భవనాన్ని అందించిన ఉన్నతాధికారులకు అభినందించారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల వారికి సమాన భావంతో విధులు నిర్వహించాలని ఆమె సిబ్బందిని కోరారు. అందరం ఐక్యంతో కలిసి పని చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుని వారికి అందుబాటులో ఉంటూ నిరంతరం వారికి సేవలందిద్దామన్నారు. అనేక మంది సర్పంచ్‌లు, అధికారులు, రాజకీయ నాయకులు, సర్పంచ్ అందించిన సేవలను ప్రశంసించారు.

# అత్యధిక మార్కులు సాధించి అత్యున్నత స్థాయికి చేరుకోవాలి

## ఘనంగా పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు

సంతబొమ్మాళి, మార్చి 13 ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించి తద్వారా జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోరుభద్ర ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ ఆకాంక్షించారు. సంతబొమ్మాళి మండలం బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. మొదట ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు విజయ సంకల్ప దీక్ష బూని తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కంకణబద్దులం అవుతామని ప్రమాణం చేశారు. తద్వారా పరీక్షలకు అవసరమైన సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి నైతిక విలువలు అలవర్చుకోవాలని సూచించారు. సీనియర్ ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత ఉన్నత విద్యావకాశాలను, వాటిని అందిపుచ్చుకునే మార్గాలను వివరించారు. సాంఘిక శాస్త్ర ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని కసి, కృషి అనే ఆయుధాలతో పోరాడితే విజయం తప్పక వరిస్తుందని అన్నారు. పాఠశాల స్థాపన నుంచి నేటి వరకు సాధించిన విజయాలను, ప్రగతి నివేదిక రూపంలో రాజు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సందేశాత్మక నాటికలు, నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకర్, ఎ.వెంకటరెడ్డి, కె.త్రినాథరావు, బాడాన రాజు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, జి.జగదాంబ, బి.రజిని, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, ఎ.శంకరరావు, బి.కమలకుమారి, గోపాలరెడ్డి, సుశీలదేవి, కృష్ణసాయి, శివాని, త్రివేణి పాల్గొన్నారు.

# డీజీపురంలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సభ

సంతబొమ్మాళి, మార్చి 13 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోబుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం పి.జానకి రామయ్య మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి మార్కుల విధానం పెట్టారని అందువలన ప్రతి మార్కు విలువైందన్నారు. ఏ మాత్రం అలసత్వం వుండకూడదని, 11 పేపర్లుకు బదులు 6 పేపర్లు విధానం ఈ సంవత్సరం అమలులో ఉందని తెలిపారు. సబ్జెక్టు వారీగా ప్రతి ఉపాధ్యాయులు పరీక్ష ఏ విధంగా రాయాలో, ఎక్కడ ఎక్కువగా పొరపాట్లు చేస్తారో తెలియజేస్తూ వాటిని ఏ విధంగా సరిదిద్దుకోవచ్చో వివరించారు. 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు శుభాకాంక్షలు తెలుపుతూ పరీక్షకు కావల్సిన సామాగ్రిని కిట్ రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థుల దేశభక్తి గీతాలు, జానపద గీతాలు, జాగృతి గేయాలకు చేసిన నృత్యాలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, గ్రామస్తులకు బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, నాగేశ్వరరావు, లక్ష్మీ, తిరుపతిరావు, పార్వతి, ఉమ, చిన్నారావు, రాము, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, రోజా, కృష్ణవేణి, సిఆర్‌పి గిరి, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు



బూర్జ, మార్చి 13 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్ర సాదరావు, టీడీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు అన్నెపు రామకృష్ణనాయుడు, సీనియర్ నాయకుడు మొదలవలస రమేష్ అన్నారు. మండలంలోని పెద్దపేట, ఉప్పునివలస, ఓపిపేట గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా కావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండలంలోని ప్రధానంగా అనేక సమస్యలు ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. బొమ్మిక రిజర్వాయర్, ఒనుగడ్డ కాలువ పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. భూసర్వేలో పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్మోహన్‌రెడ్డి చిత్రపటం ప్రచురించడం ఎంతవరకు సమంజసమని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైడి సత్యప్రసాద్, లంక జగన్నాథంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు వావిలపల్లి రాంజీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనకు విసిగిపోయి అనేక మంది వైఎస్సార్ సీపీ శ్రేణులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హనుమంతు గోపి, కడగల కృష్ణ, శ్రీరామ్మూర్తి, గణపతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి నాయకులు హాజరయ్యారు.

# వైఎస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత

కోటబొమ్మాళి, మార్చి 13 ప్రభాతవార్త



మండలం దంత గ్రామానికి చెందిన నక్క లక్ష్మణ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద ఆయన కుటుంబానికి అదే పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి గొండు చాందిని మురళి బుధవారం పది వేల రూపాయలు సంబంధిత పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైసీపీ ముఖ్య కార్యకర్తలు ఉన్నారు.

14-3pg10exHMNWJQE.qxdo/p:14-3pg10exHMNWJQE.qxd 1/1/02 8:27 AM Page 1





# ప్రపంచ నం.1 టెస్ట్ బౌలర్‌గా అశ్విన్

## ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్ర స్థానంలో జడేజా

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ప్రపంచ నెంబర్‌వన్ టెస్ట్ బౌలర్‌గా భారత్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. అలాగే ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా అగ్రస్థానంలో సంపాదించాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో ధర్మశాల వేదికగా జరిగిన టెస్ట్‌లో అశ్విన్ తొమ్మిది వికెట్లు కూల్చి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బుధవారం టెస్ట్ ర్యాంకిం గ్స్‌ను విడుదల చేసింది. టీమిండియా మరో బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా మూడో స్థానానికి పడిపోగా, కుల్దీప్ యాదవ్, రోహిత్ శర్మ, యశస్వీజైస్వాల్ సైతంతమ ర్యాంక్‌లను మెరుగుపరుచుకు న్నారు. ఇక ధర్మశాలతో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో అశ్విన్ తొలి ఇన్నింగ్‌స్‌లో 4వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు నేలకూల్చాడు. రెండు ఇన్నిం గ్స్‌లతో కలిపి అశ్విన్ 128 పరుగులు ఇచ్చి 9 వికెట్లు తీశాడు. దీంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నెంబర్‌వన్ బౌలర్‌గా నిలిచాడు. ఇందుకు ముందు ఈ స్థానంలో టీమిండియా బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కొనసాగాడు. ఇక ధర్మశాలతో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో అశ్విన్ తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు చొప్పున 128 పరుగులు ఇచ్చి 9 వికెట్లు తీశాడు. దీంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. ఇందకు ముందు ఈ స్థానంలో టీమిండియా బౌలర్ జస్‌ప్రీత్ బూమ్రా కొనసాగాడు. అశ్విన్‌కు 870 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ 847తో రెండో స్థానంలో, జస్‌ప్రీత్ బూమ్రా మూడో స్థానంలో కొనసాగుతున్నారు. కగిసో రబడ నాలుగు, పాట్ కమిన్స్ ఐదవ స్థానంలో నిలిచారు. టాప్ 10 బౌలర్లలో రవీంద్ర జడేజా ఏడో స్థానంలో నిలిచాడు. టాప్ 20లో భారత్ బౌలర్లు నలుగురు ఉన్నారు. కాగా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో రోహిత్, యశస్వీ జైస్వాల్, ధర్మశాలలో సెంచరీలు చేసిన రోహిత్ శర్మ, శుభమన్ గిల్ సెట్ట బ్యాట్స్‌మెన్ ర్యాకింగ్స్‌ను మెరుగుపరుచుకున్నారు. రోహిత్ శర్మ ఆరవ స్థానానికి, జైస్వాల్ ఎనిమిదో స్థానానికి ఎగబాకగా, విరాట్ కోహ్లీ ర్యాంకు మాత్రం తొమ్మిదవ స్థానానికి, రిషిత్ పంత్ ర్యాంకు 15వ స్థానానికి దిగజారారు. శుభ్‌మన్‌గిల్ 21వ ర్యాంకుకు చేరుకున్నాడు. కాగా టెస్ట్‌నెంబర్‌వన్ బ్యాట్స్‌మెన్‌గా న్యూజిలాండ్ ఆటగాడుకేన్ విలియ మ్స్‌న్ కొనసాగుతుండగా, ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ రెండో స్థానం, పాకిస్థాన్ ప్లేయర్ బాబర్ అజం మూడో స్థానంలో, న్యూజిలాండ్ క్రికెటర్ డారిల్ మిచెల్ నాలుగో స్థానంలో ఉన్నాడు. మరోపక్క టెస్టు ఆల్ రౌండర్ల ర్యాకింగ్స్‌లో రవీంద్ర జడేజా అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, అశ్విన్ రెండో స్థానంలో, బంగ్లాదేశ్ ఆటగాడు అల్ హసన్ మూడో స్థానంలో, ఇంగ్లండ్‌కు చెందిన రూట్ నాలుగో స్థానంలో, వెస్టిండీస్ జాసన్ హోల్డర్ ఐదో స్థానంలో ఉండగా, అక్షర్ పటేల్ ఒక ఐదు నుండి ఆరవ స్థానానికి దిగజారాడు.

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** మరో పది రోజుల్లో ప్రారంభం కానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్‌కు ముందే అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్ తగిలింది. కొద్ది రోజుల క్రితమే ముగిసిన ఐపీఎల్ వేలంలో 4 కోట్ల రూపాయల ధరతో ఢిల్లీ దక్కించు కున్న ఇంగ్లండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్ ఈ సీజన్ నుండి తప్పుకు న్నాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్

## టోర్నీ నుండి హ్యారీ బ్రూక్ ఔట్

వ్యక్తిగత కారణాలతో అతడు ఐపీఎల్ సీజన్ 17 నుండి వైదొలగినట్లు తెలియవచ్చింది. ఈ నెల 22 నుండి మొదలు కాబోయే ఈ లీగ్‌కు దూరమైన రెండో ఇంగ్లస్ క్రికెటర్ బ్రూక్ కావడం విశేషం. ఇప్పటికే రెండు రోజుల క్రితం కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ఓపెనర్ అయిన జేసన్ రాయ్ కూడా వ్యక్తిగత కారణాలతో టోర్నీ నుండి నిష్క్రమించాడు. ఇప్పుడు మరో క్రికెటర్ బ్రూక్ కూడా ఢిల్లీ క్యాపిటల్స్ నుండి తప్పుకోవడం ఐపీఎల్ సీజన్‌లో చర్చనీయాంశమైంది. గడచిన రెండేళ్లుగా ఇంగ్లండ్ టెస్టులలో ఆడుతున్న బజ్‌బాల్ విధానానికి కరెక్ట్‌గా సూటైన బ్రూక్ మిఇలార్డర్‌లో కీలక బ్యాటర్. కొద్ది రోజుల క్రితమే ఇంగ్లండ్ జట్టుకు కూడా భారత్ పర్యటనకు రాగా ఈ టూర్ బ్రూక్ మిస్ అయ్యాడు. సరిగ్గా ఇంగ్లండ్ జట్టు భారత్ రావడానికి కొద్ది రోజుల ముందే అతడు కుటుంబ కారణాలతో ఈ సిరీజ్‌కు దూరమైనట్లు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ముగిసినా బ్రూక్ మాత్రం ఐపీఎల్‌కు దూరం కావడం గమనార్హం. కాగా గత సీజన్‌లో సన్ రైజర్స్ హౌదరాబాద్ 13.25 కోట్ల రూపాయల భారీ ధరతో కొనుగోలు చేసినా బ్రూక్ దారుణంగా విఫలమయ్యాడు. 2023లో ఎస్ఆర్‌హెచ్‌కు ఆడుతూ 190 పరుగులు మాత్రమే చేసిన బ్రూక్‌ను ఆ ఫ్రాంచైజీ వేలానికి వదిలేసింది. దీంతో అతడిని వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ 4 కోట్ల రూపాయలకు దక్కించుకుంది.







E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Dzire Petrol (AGS variant). *As per SIAM. #As certified by test agency under Rule 115 of CMVR, 1989. ^Auto Gear Shift. Above mentioned mileage is for AMT variant. Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. **Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Offers valid for limited models and in select states only. Offers may vary subject to the model and variant purchased. Car models and accessories shown may vary from the actual product. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black Glass on the vehicle is due to lighting effect. Colours shown may vary from actual body colours due to printing on paper. Images used are for illustration purposes only. Creative visualization. Offers valid till 31st March 2024 or till stocks last, whichever is earlier.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.